హాయిలే నవలాంజలి వెలుగులు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
21-10-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 262 పేజీలు : 8+16 వెల : 6.50

నిఠారీ హత్య కేసు: మొనీందర్ పంథేర్ విడుదల
హామాస్ అధికార ప్రతినిధి అరెస్టు
5లో


శుక్రవారం ఆర్మూర్ రోడ్డుషోలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

## దేశంకోసం సైనికుడిలా కాపలా ఉంటా
### - జగిత్యాలలో రాహుల్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ధనిక తెలంగాణ రాష్ట్రం బిఆర్ఎస్ పాలనలో అప్పుల పాలు అయిందని ప్రజా స్వామ్య తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ సైనికులుగా పోరాడాలని ఏఐసిసి అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ పేర్కొన్నారు.దేశ సంపదను అదానీకి ప్రధానీ మోడీ దోచిపెడుతున్నారని, దేశాన్ని రక్షించేందుకు సైనికుడిలా పనిచేస్తానని పేర్కొన్నారు.ఈసారి తెలంగాణలో జరిగే అసెంబ్లీ ఎన్నికలు దొరలు, ప్రజల మధ్య జరుగుతున్న ≫2

# 'కారు' టైరులో గాలి ఖాళీ

బిఆర్ఎస్, బిజెపిల నుంచి కాంగ్రెస్‌కు క్యూ కడుతున్నారు
పసుపు మద్దతుధర 12-15 వేలు ఇస్తాం
గృహావసరాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు

**ఆర్మూర్ రోడ్డుషోలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్**

**ఆర్మూర్/హైదరాబాద్, అక్టోబరు 20,ప్రభాతవార్త:** పార్లమెంటులో బిజెపి ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రతి బిల్లుకు బిఆర్ఎస్ మద్దతు తెలపడంతో కారు టైరులో గాలి వారికి తెలియకుండానే పోయిందని సామాజిక తెలంగాణ సాధన కోసం ఇపుడు ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు సన్నద్ధమైనారని కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ ఆశాభావం వ్యక్తం చేశారు. నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ కార్నర్ మీటింగ్ ఆర్మూర్ సభల్లో శుక్రవారం రాహుల్‌గాంధీ ప్రజనుద్దేశించి ≫2



శుక్రవారం గజ్వేల్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న సిఎం కెసిఆర్

# ఎంతో చేశా.. ఇంకా చేస్తా

గజ్వేల్ అభివృద్ధి నా బాధ్యత.. నన్ను గెలిపించడం మీ బాధ్యత
ఈసారి బిఆర్ఎస్‌కు 96-105 సీట్లు ఖాయం
రెండు ప్రాజెక్టుల్లో 65 టిఎంసిల నీటి నిల్వకు శ్రీకారం
కార్యకర్తల సమావేశంలో సిఎం కెసిఆర్

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి),అక్టోబరు 20, ప్రభాతవార్త:** గజ్వేల్ నియోజకవర్గంలో ఊహించిన దాని కన్నా ఎక్కువే అభివృద్ధి చేశానని, గజ్వేల్ అభివృద్ధి నా బాధ్యత అని, మరీ ఈ ఎన్నికల్లో ఎంత మెజార్టీతో గెలిపిస్తారో మీదయఅని గజ్వేల్ ఎమ్మెల్యే, రాష్ట్ర ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధ్యక్షుడు కె.చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. ఈసారి తెలంగాణలో బిఆర్ఎస్‌కు 95నుంచి 105 స్థానాలు వస్తాయన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో నిర్మించిన మల్లాన్న సాగర్‌లో 50టిఎంసిలు, కొండపోచమ్మసాగర్‌లో 15 టిఎంసిల నీరు ఉండేలా ప్రాజెక్టుల నిర్మించామని, నీటి నిల్వలు దశల వారీగ నీటి మట్టం నిబంధనల ప్రకారం పెంచటం జరుగుతుందని సిఎం కెసిఆర్ తెలిపారు. త్రాగు,సాగు నీటికి కొదవ లేకుండ చేశామని ఆయన స్పష్ట చేశారు. తెలంగాణలో ఇప్పటి వరకు రైతాంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు సిఎం కెసిఆర్ తెలిపారు.

శుక్రవారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని అంతాయిపల్లిలో గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఒంటేరు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ సమావేశం జరిగింది. దీనిలో సిఎంతో పాటు మంత్రి టి.హరీశ్‌రావు, ఎమ్మెల్సీలు డాక్టర్ యాదవరెడ్డి,రఘోత్తంరెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనాచారి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగ సమావేశంలో ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ అధ్యక్షులు కె.చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో గణనీయమైన అభివృద్ధిచేశామని, మరింత చేయాల్సి ≫2

**పోల్ పోరు**


శుక్రవారం దుబ్బాకలో కేంద్రమంత్రి స్మృతి ఇరానీ

## బిజెపి అధికారానికి మహిళలు ఏకం కావాలి
### - కేంద్రమంత్రి స్మృతి ఇరానీ

**దుబ్బాక, అక్టోబరు 20, ప్రభాతవార్త :** బిజెపి అధికారంలోకి రావడానికి మహిళలు అంత ఏకం కావాలని కేంద్ర మైనార్టీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి స్మృతి ఇరానీ అన్నారు. దుబ్బాకలో శుక్రవారం నిర్వహించిన మహిళా యుద్ధ భేరీ కార్యక్రమంలో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ పాల్గొని మాట్లాడారు. బిజెపిలో మహిళలకు సముచిత స్థానం ఉంటుందన్నారు. మహిళలకు 33 శాతం మహిళా బిల్లు ≫2


శుక్రవారం రాహుల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన రేఖానాయక్

## కాంగ్రెస్‌లో చేరిన రేఖా నాయక్

**హైదరాబాద్, అక్టోబరు 20,ప్రభాతవార్త :** భారత రాష్ట్ర సమితికి ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖా నాయక్ రాజీనామాచేసి షాక్ ఇచ్చారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ అసెంబ్లీ నియోజకవర్గం హెడ్‌క్వార్టర్‌లో జరిగిన బహిరంగసభలో రాహుల్ సమక్షంలో ఆమె కాంగ్రెస్ చేరినారు. రేఖానాయక్ ఆమెభర్త శ్యామ్‌నాయక్‌కు రాహుల్‌గాంధీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రేఖానాయక్‌ను, శ్యామ్ నాయక్‌ను రేవంత్‌రెడ్డి కలిసి పార్టీలో కలిసి పనిచేయడానికి ఆహ్వానం పంపారు. బిఆర్ఎస్ పాలనకు చరమ గీతంపలికేందుకు రేవంత్ పిలుపును అందుకొని వారు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు.

# తెలంగాణకు మేం 'ఎ' టీమ్

## కొందరు విమర్శిస్తున్నట్లుగా ఎవరికి బిటీమ్ కాదు

రేవంత్ తీరు హంతకుడే సంతాపం తెలిపినట్లుంది
ఎన్నో పోరాటాలతో రాష్ట్రాన్ని సాధించాం: మంత్రి కెటిఆర్
జిట్టా బాలకృష్ణారెడ్డి, మామిళ్ల రాజేందర్ బిఆర్ఎస్‌లో చేరిక



శుక్రవారం తెలంగాణభవన్‌లో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 20:** కాంగ్రెస్ నేత జిట్టా బాలకృష్ణారెడ్డి, టీఎన్జీవో మాజీ అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్ బిఆర్ఎస్‌లో చేరారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం చేరికల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిట్టా బాలకృష్ణారెడ్డి తిరిగి స్వగృహానికి చేరుకున్నారని కెటిఆర్ అన్నారు.

బాలకృష్ణారెడ్డి తొందరపడి 2009లో పార్టీ నుంచి వెళ్లిపోయారని... ఆయన రాకతో తప్పిపోయిన కుమారుడు మళ్లీ తిరిగి ఇంటికి వచ్చినట్లు ఉందని హర్షంవ్యక్తంచేశారు. ప్రత్యేకరాష్ట్రంకోసం యుద్ధాలు చేయాల్సి వచ్చినప్పుడు బాలకృష్ణారెడ్డి తమకు తోడుగా ఉన్నారని... ఉద్యమ నేతలు అందరూ తిరిగి తమ పార్టీలో చేరుతున్నారని కెటిఆర్ తెలిపారు. ఈ క్రమంలోనే కొందరు నేతలు మాయ మాటలు చెప్పి మోసిగించాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. నోట్ల కట్టలతో దొరికిన రేవంత్ డబ్బులు పంచను అని ప్రమాణం చేయాలంటూ సవాల్ విసురుతున్నారని... రేవంత్ తీరు హంతకుడే సంతాపం తెలిపినట్లుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఎన్నో బాధలు పెట్టి తెలంగాణ ఇచ్చిందని కెటిఆర్ ఆరోపించారు. ఎన్నో పోరాటాలు చేసిన తర్వాతే తెలంగాణ ఇచ్చారన్నారు.

రాష్ట్రం ఇవ్వాల్సిన అనివార్య పరిస్థితి కల్పించింది బిఆర్ఎస్ పార్టీనే అని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని నినాదాలతో ముందుకెళ్తున్నామని ఆయన.. తెలంగాణ కంటే ఎక్కువ తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం ఏదైనా ఉందా అని ప్రశ్నించారు.

తాము ఎవరికీ బి టీమ్ కాదని... తెలంగాణ ప్రజలకు ఎ టీమ్ అని స్పష్టం చేశారు. బిసి జనగణన చేయాలని గతంలోనే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపామని కెటిఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో బిసి జనగణనను రాహుల్ ఎందుకు చేయలేదని నిలదీశారు. ఈ 9 ఏళ్లలో తెలంగాణలో ఏం తక్కువైందో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇంది ≫2


శుక్రవారం ఘజియాబాద్‌లో 'నమోభారత్'రైలుకు జెండా ఊపుతున్న ప్రధాని మోడీ

## పట్టాలపైకి 'నమో భారత్'
### జెండాఊపి ప్రారంభించిన ప్రధాని మోడీ

**ఘజియాబాద్, అక్టోబరు 20:** దేశీయ తొలి ప్రాంతీయ సెమీ హైస్పీడ్ రైలు 'నమో భారత్' పట్టాలపై పరుగులు పెట్టింది. ఉత్తరప్రదేశ్‌లోని సాహిబాబాద్ స్టేషన్‌లో ఢిల్లీ-గాజియాబాద్-మేరఠ్ రీజినల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ కారిడార్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం తొలి ర్యాపిడ్ఎక్స్ రైలుకు ప్రధాని జెండా ఊపారు. ఈ కార్యక్రమంలో యుపి గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, కేంద్రమంత్రి హర్‌దీప్ సింగ్ పురి తదితరులు పాల్గొన్నారు. రైలును ప్రారంభించిన ≫2

## బిజెపి మొదటి లిస్టు రెండు రోజుల్లో..
### - పార్టీ ఎంపి డాక్టర్ లక్ష్మణ్
2లో





## 107 మంది అభ్యర్థులపై ఇసి అనర్హత వేటు
### ఒక్క నిజామాబాద్ సెగ్మెంట్‌లోనే 68 మందిపై చర్య
### గత అసెంబ్లీ లోక్‌సభ ఎన్నికల్లో ఖర్చుల వివరాలు ఇవ్వని నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు 20:** తెలంగాణ రాష్ట్రానికి చెందిన 107 మంది రానున్న అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశాన్ని కోల్పోయారు. వారిపై కేంద్ర ఎన్నికల సంఘం అనర్హత వేటువేయడమే ఇందుకు కారణం. అసెంబ్లీ ఎన్నికలవేళ రాష్ట్రం నుంచి పోటీ చేయకుండా అనర్హతా వేటు పడిన వారి జాబితాను కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం సాయంత్రం ప్రకటించింది. గత అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి అనర్హులుగా వేటు పడ్డవారి పేర్లు జాబితాల ఉన్నాయి.

రాష్ట్రంనుంచి 107 మంది ఈజాబితాలో ఉన్నారు. ప్రజాప్రాతినిధ్య చట్టం సెక్షన్ 10ఏ కింద వారిపై అనర్హతా వేటు పడింది. ఎన్నికల్లో పోటీ చేసి ఆ తర్వాత అందుకు సంబంధించిన ఖర్చు వివరాలను ఇసికి సమర్పించకపోతే ఈ సెక్షన్ కింద అనర్హతా వేటు వేస్తారు. గత శాసనసభ,లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి ఖర్చు వివరాలను ఇవ్వని 107 మందిని కేంద్ర ఎన్నికల సంఘం అనర్హులుగా ప్రకటించింది. ఇందులో లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన అనర్హతా వేటు పడ్డవారే అధికంగా ఉన్నారు.

రాష్ట్రంలోని ఐదు లోక్‌సభ నియోజకవర్గాలకు చెందిన 72 మంది అభ్యర్థులపై ఈ తరహా అనర్హతా వేటు పడింది. ఒక్క నిజామాబాద్ నుంచి అనర్హత వేటు పడ్డ అభ్యర్థుల సంఖ్య అధికంగా ఉంది. ఇక్కడ గత లోక్‌సభ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో నామినేషన్లు దాఖలు చేశారు. అందులో 68 మంది ఎన్నికల ఖర్చు వివరాలు ఇవ్వకపోవడంతో వారిపై ఇసి అనర్హతా వేటు వేసింది. వీరితో పాటు మెదక్, మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల నుంచి ఒకరు చొప్పున నల్లగొండ నుంచి ఇద్దరిపైన వేటు పడింది. 2021 జూన్ నుంచి వీరిపై అనర్హతా వేటు పడగా... 2024 జూన్‌వరకు వీరికి ఎన్నికల్లో పోటీ చేసేం ≫2

## హెచ్‌సిఎ అధ్యక్షుడిగా జగన్మోహనరావు ఎన్నిక



**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ) నూతన కార్యవర్గం కొలువుదీరింది. హెచ్‌సిఏ నూతన అధ్యక్షుడిగా యునైటెడ్ మెంబర్స్ ఆఫ్ హెచ్‌సిఏ ప్యానెల్ అభ్యర్థి అర్శనపల్లి జగన్మోహన్‌రావు ఎన్నికయ్యారు. శుక్రవారం ఉప్పల్‌స్టేడియం వేదికగా ఉత్కంఠ భరితంగా జరిగిన ఎన్నికల్లో సమీప ప్రత్యర్థి అమర్నాథ్‌పై ఒక్కఓటు తేడాతో జగన్‌మోహన్‌రావు విజయం సాధించారు. అమర్నాథ్‌కు 62ఓట్లు రాగా, జగన్‌మోహన్‌కు 63ఓట్లు పడ్డాయి.

కాగా హెచ్‌సిఏ కౌన్సిలర్‌గా క్రికెట్ ఫస్ట్ ప్యానల్‌కు చెందిన సునీల్ అగర్వాల్ విజయం సాధించారు. ఈఫ్యానల్‌కు అర్షద్ ఆయూబ్, శివలాల్‌యాదవ్ తమ మద్దతు తెలిపారు. ప్యానల్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్యానెల్‌కు చెందిన అన్సార్‌అలీకి 47ఓట్లుపడగా ..సునీల్ అగర్వాల్‌కు 59ఓట్లు పడ్డాయి. దీంతో 12ఓట్లతో సునీల్ అగర్వాల్ గెలుపొందారు. ఇక హెచ్‌సిఏ ట్రెజరర్‌గా .. జగన్మోహన్‌రావు ప్యానెల్‌కు చెందిన సీజె శ్రీనివాస్‌రావు విజయం ≫2

## రంగంలోకి 20 వేల కేంద్ర బలగాలు
### సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్, కామారెడ్డి నియోజకవర్గాలపై తీవ్ర నిఘా



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు 20:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర హోం శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణకు కేంద్ర బలగాలను పంపించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. రెండు రోజుల్లో రాష్ట్రానికి కేంద్ర బలగాలు రానున్నాయి. వివరాల ప్రకారం... రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో 100 కంపెనీల నుంచి 20వేల కేంద్ర బలగాలు తెలంగాణకు రానున్నాయి. రెండు రోజుల్లో బలగాలు రాష్ట్రానికి చేరుకోనున్నాయి. ప్రధానంగా సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్,కామారెడ్డి నియోజకవర్గాలపై ప్రధాన దృష్టి పెట్టే అవకాశం ఉందని విశ్వసనీయంగా తెలుస్తోంది. ముఖ్యమంత్రి కెసిఆర్ గజ్వేల్,కామారెడ్డి నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తుండగా, సిద్దిపేట నుంచి హరీశ్‌రావు,సిరిసిల్ల నుంచి కెటిఆర్ పోటీ చేస్తున్నారు. అయితే,కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు కేంద్ర హోం శాఖ బలగాలను రాష్ట్రానికి పంపించనుంది. ఒక్కో కంపెనీలో... అస్సాం రైఫిల్స్,బిఎస్ఎఫ్,సిఐఎస్ఎఫ్,సిఆర్పిఎఫ్, ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్, నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్,సశస్త్ర సీమాబల్ వంటి బలగాలకు చెందిన 60-80 మంది వరకు సిబ్బంది ఉంటారు. ఈ క్రమంలో మొత్తం 20వేల మందికి పైగా కేంద్ర బలగాల సిబ్బంది ఎన్నికల విధుల్లో నిమగ్నం కానున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకొని ఈ బలగాలు బందోబస్తు నిర్వహించనున్నాయి. కీలక ప్రాంతాల్లో తనిఖీ కేంద్రాల ≫2



శుక్రవారం ఘజియాబాద్లో 'నమో భారత్' ఎక్స్ప్రెస్ను ప్రారంభించిన అనంతరం రైలులో ప్రయాణించి విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రధాని మోడీ

# ఎంతో చేశా.. ఇంకా చేస్తా

≫ ఉందని, ఎన్నికల తరువాత వాటిని కూడా చేపడుతామని అన్నారు. అయితే గజ్వేల్కు తాను పేరుకే ఎమ్మెల్యేగా ఉన్నానని ఎప్పుడు కనిపించరని అనుకుంటారని, అయితే నాయాపతులు,పోచా వల్ల కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో లేకపో వచ్చిని, అభివృద్ధి, సంక్షేమపథకాల అమలు చేసు కుంటున్నామన్నారు. ఇక ముందు ఎన్నికల తరు వాత ప్రతి నెలకు ఒ సారి గజ్వేల్ నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశమై సమస్యలు ఉంటే పరిష్కరించుదామని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు. గజ్వేల్ నియోజకవర్గంలో రెండు ప్రాజెక్టులు మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్లను నిర్మించా మని, కాళేశ్వరం ప్రాజెక్టుద్వారా గోదావరి జలాలతో ఆ రెండు ప్రాజెక్టులను నింపటం జరుగుతుంద న్నారు. నాడు నీళ్ల కోసం బిందెలతో గ్రామాల్లో ధర్నాలు, ఆందోళనలు చేసేవారని, మిషన్ భగీ రథను కూడ గజ్వేల్ నుంచే ప్రారంభించి నల్లా ద్వారా ఇంటింటికి త్రాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. 34వేల ట్యాంకుల ద్వారా ఇంటింటికి నల్లాల ద్వారా త్రాగునీరు అందించటానికి కృషి జరిగిందన్నారు. ఇక సాగునీరు ప్రాజెక్టుల ద్వారా కాలువల ద్వారా అందిస్తున్నట్లు బీడు భూములు కూడ శస్యశామలంగ మారుతున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణలో భూగర్భజలాలు పెరిగి దేశంలోనే తెలంగాణ భూగర్భ జలాలు పెరగటంలో ముందు జలో ఉన్నామన్నారు. తెలంగాణలో పుష్కలంగ నీరు నిల్వలు ఉన్నట్లు ఆయన తెలిపారు. తెలం గాణలో రైతాంగం పేదరికం, వలసలు రూపుమా పటానికి రైతులను ఆదుకోవటానికి రైతాంగానకు సంక్షేమం కోసం పలుపథకాలు అమలు చేయటం జరుగుతుందన్నారు. టిడిపి, కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో విద్యుత్ కష్టాలు ఎదుర్కొన్నామన్నారు. రైతులను గట్టెక్కించటానికి సాగునీటి నిల్వల కోసం మిషన్కాకతీయ పథకం ద్వారా అభివృద్ధి చేశామ న్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో మరెన్ని అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉందన్నారు. గజ్వేల్ నుంచి రెండు సార్లు గెలిపించారని హార్టికల్చర్, అటవీ యూనివర్సిటీలు, రైళ్ల సౌకర్యం, రోడ్లు, గజ్వేల్ లోనే మిషన్భగీరథ, పలు పథకాలను ప్రారం భించటం జరిగిందని సిఎం కెసిఆర్ అన్నారు.

ఇక తెలంగాణలో పేదరికం, వలసలు తగ్గి రైతాంగం మహాశక్తిగ మారుతుందని ఆయన అన్నారు. కరోనా వల్ల రెండు సంవత్సరాలు ఇబ్బం దులు పడ్డామని, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిపారు. పదవులు శాశ్వతం కాదని తాను తెలంగాణ కోసం పోరాటాలు చేసి లక్ష్యాన్ని సాధించే దిశలో అభివృద్ధి, సంక్షేమ అమలుతో ముందుకు సాగుతున్నామన్నారు. గజ్వేల్లో ఒక ఫేజ్లో కొన్నిఅభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నా మని, ఇక రెండవ ఫేజ్లో మరెన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయాల్సి ఉందని చేస్తామని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు. ప్రతి గ్రామానికి నీరు అందించటమే తన లక్ష్యమని, అదే విధంగ ప్రతి ఒక్కరికి ఇళ్లు రావాలని, బిఆర్ఎస్ అంతట గెలవాలని అన్నారు. గజ్వేల్ నుంచి కామారెడ్డి వెళ్లవద్దని అంటున్నారని, అయితే గజ్వేల్ను వదలను అని ఎంత మెజార్టీ ఇస్తారో అని అన్నారు. గజ్వేల్ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేది తన బాధ్యత అని సిఎం స్పష్టం చేశారు. అదే విధంగ గజ్వేల్ నాయకులు నర్సాపూర్, మెదక్ స్థానాల్లో కూడ ప్రచారానికి వెళ్లాల్సిన అవసరం ఉందని సిఎం కెసిఆర్ పార్టీ శ్రేణులకు సూచించారు. రాష్ట్ర ఆర్థిక,ఆరోగ్య, వైద్యశాఖల మంత్రి టి.హరీశ్రావు మాట్లాడుతూ గజ్వేల్ దేశంలోనే చరిత్రలో నిలిచిందని, తెలంగాణ వచ్చాక తొలి ఎమ్మెల్యేగా, తొలి సిఎంగా గజ్వేల్ నుంచి కెసిఆర్ను పంపారని, రెండు సార్లు ఎమ్మెల్యేగా, సిఎంగా గెలిపించి ఆదరించారని, మరో సారి ఎమ్మెల్యేగా,సిఎంగా హ్యాట్రిక్ సాధించటానికి రానున్న 35రోజుల కీలకమైనవని, భారీ మెజార్టీతో సిఎం కెసిఆర్ను గెలిపించాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై అందరిపై కష్టపడి పనిచేద్దామని ఆయన అన్నారు.



విజయభేరి యాత్రలో భాగంగా శుక్రవారం ఆర్మూర్ ప్రాంతంలోని ఓ మొబైల్ టిఫిన్ సెంటర్ వద్ద నిర్వాహకులతో ముచ్చటిస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

# 'కారు' టైరులో గాలి ఖాళీ

≫ ప్రసంగించారు. పసుపు రైతుకు క్వింటాల్కు 12నుంచి 15వేల మద్దతు ధర చెల్లిస్తామని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ప్రభుత్వమే అని ఆయన జోస్యం చెప్పారు. కెసిఆర్ లూటీ చేసిందంతా తిరిగి ఇస్తా అని ఆయన హామీ ఇచ్చారు. దొరల తెలంగాణకు ప్రజలతెలంగాణకు మధ్య ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రత్యేక తెలంగాణలో ప్రజల గొంతు వినిపిస్తుందనుకున్నాం కాని దొరల గడ్డంపులు వినిపిస్తున్నాయి. తెలంగాణలో ప్రజల రాజ్యం నడవాలని తెలంగాణను సోనియాగాంధీ ఇచ్చారు. సోనియమ్మ ఆకాంక్ష దొరల తెలంగాణ కాదు. తెలంగాణలోని ఒక కుటుంబం చేతిలో ప్రజలు బందీలయినారు. కెసిఆర్ కుటుంబం అవినీతిలో కూరుకుపోయింది. కెసిఆర్ పదేళ్లుగా ప్రజలను దోచుకున్నారు. కెసిఆర్ దోచుకున్న సొమ్ము మీకు చెల్లించేలా చేస్తాం. కరెంటు బిల్లు బాగాపెరిగిందని టికెట్టు వృద్ధుడు ఆవేదన చెందారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 200 యూనిట్లు ఉచితంగా విద్యుత్ అందిస్తాం. నాలుగువేలు పెన్షన్ వృద్ధులకు ఇస్తాం. మహిళల కోసం మహాలక్ష్మిపథకం కింద నెలకు 2500ఇస్తాం, రూ.500 గ్యాస్ సిలెండ్ ఇస్తాం,ఆర్టీసిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిస్తాం. నేను ఆబద్ధం వాగ్దానాలు ఇవ్వదలచలేదు అని రాహుల్ తెలిపారు. అధికారంలోకి రాగానే ఆరుగ్యారెంటీలు అమలు చేస్తాం. బిజెపి ఖాళీ అవుతున్నది ఆపార్టీ నుంచి కాంగ్రెస్లోకి రావడానికి క్యూ కడుతున్నారు. బిజెపితో పోరాటం చేసినందుకు నాపై24 కేసులు పెట్టారు. కెసిఆర్పై ఎన్నికేసులు ఉన్నా యి. విపక్షాలపై కేసులు పెట్టే ప్రధాని మోడీ కెసిఆర్పై ఎందుకు కేసులు పెట్టటంలేదు. దేశవ్యాప్తంగా బిజె పికి మద్దతుగా కాంగ్రెస్ను ఓడించేందుకు ఎంఐఎం పోటీ చేస్తున్నది. ఎంఐఎం ఎక్కడ పోటీ చేయాలో బిజెపి లిస్టు తయారిస్తుంది. తెలంగాణలో బిజెపిని రాజస్తాన్ మధ్యప్రదేశ్, ఛత్తీస్ఘడ్ బిజెపి ఓడించి తీరుతాం, బిఆర్ఎస్ను ఓటువేస్తే బిజెపికి ఓటువేసినట్లే తెలంగాణలో రాబోయేది ప్రజాప్రభుత్వం అని అన్నారు.

# సైనికుడిలా కాపలా ఉంటా

≫ ప్రతి ఒక్కరూ పులుల్లా గర్జించి ప్రజాస్వామ్య తెలంగాణను సాధించుకోవాలని పేర్కొన్నారు. విజయభేరి యాత్రలో భాగంగా శుక్రవారం కరీంనగర్ నుండి బయలుదేరి గంగాధర పూడూర్ కొండగట్టు మీదుగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్లో రాహుల్గాంధీ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్రెడ్డి, జగిత్యాల కాంగ్రెస్ అభ్యర్థి జీవన్రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ అగ్ర శ్రేణులతో కలిసి రాహుల్ గాంధీ పాల్గొని ప్రసంగించారు. రోడ్షోకు పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు హాజరై రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలికారు. అంతకుముందు జెఎన్టీయు కళాశాల,నూకపల్లి చౌరస్తా వద్ద అభిమానుల కోరిక మేరకు హోటల్లో దోసెలు అక్కడున్న వారికి తినిపించారు. అలాగే అక్కడే ఉన్న కొంతమంది మహిళలతో మాట్లాడి వారి విన్నపాలు అడిగి తెలుసుకున్నారు. స్వయం పాలన,సామాజిక తెలంగాణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఉద్యమిస్తే పది సంవత్సరాలుగా కేవలం కెసిఆర్ కుటుంబమే తెలంగాణను పాలిస్తోందని విమర్శించారు. ఎన్నో ఏళ్ల పోరాడి సాధించుకుంటే భూకబ్జాలు,మైనింగ్, లిక్కర్,ఇసుక మాఫియాలతో తెలంగాణ కెసిఆర్ కుటుంబం కబంధ హస్తాల్లో మగ్గుతోందని రాహుల్గాంధీ ధ్వజమెత్తారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజాస్వామిక తెలంగాణ తీసుకువస్తామని చెప్పారు.తెలంగాణ రావడం సంతోషంగా ఉందని చెబుతూ,నాకు తెలంగాణతో ఉన్న బంధం రాజకీయ బంధం కాదని,ప్రేమ, అభిమానం, ఆప్యాయత,కుటుంబ సంబంధమని రాహుల్ పేర్కొన్నారు. ఈబంధం నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్గాంధీ, సోనియాగాంధీలతో వచ్చిందని రాహుల్ అన్నారు.తెలంగాణ ఇస్తే రాజకీయంగా పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినా సబ్బండ వర్గాల ప్రజలకోసం సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తు చేశారు.మూత పడిన చక్కెర ఫ్యాక్టరీలను కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పునఃప్రారంభం చేస్తామని వెల్లడించారు. పసుపుకు రూ.12 వేల నుండి 15 వేలు మద్దతు ధర,వరికి క్వింటాకుకు 500 మద్దతు ధర, కల్పించి రైతులను అన్ని విధాల ఆదుకుంటామని రాహుల్గాంధీ భరోసాఇచ్చారు. బిజెపి, బిఆర్ఎస్, ఎంఐఎం చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారని మండిపడుతూనే ఈ మూడు పార్టీలు ఒక్కటై ఉంటే కాంగ్రెస్ ప్రజల వైపు ఉందన్నారు. పార్లమెంట్లో ప్రతి బిల్లుకు బిఆర్ఎస్ మద్దతు ఇచ్చిందన్నారు.కాంగ్రెస్పార్టీని అడ్డుకునేందుకు, బిజెపికి ఎన్నికల్లో లబ్ది చేకూర్చేందుకే ఇతర రాష్ట్రాల్లో ఎంఐఎం పోటీ చేస్తుందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు పులుల్లా గాండ్రించి కెసిఆర్ను తరిమి కొడతారని మాట్లాడి కార్యకర్తల్లో జోష్ను నింపారు.అనుకున్న సమయానికి రాహుల్గాంధీ రావడం,అరగంట ప్రసంగంలో మోడీ,కెసిఆర్, ఎంఐఎంలపై విరుచుకుపడ్డారు. జగిత్యాల రాహుల్ రోడ్షో సక్సెస్ అయ్యింది.కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలు కెసి వేణుగోపాల్,మణిక్యరావు థాక్రే, విష్ణునాథ్,టిపిసిసి అధ్యక్షులు రేవంత్రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్రెడ్డి, మధు యాష్కిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బలగాలు

≫ ఏర్పాటుతో పాటు సరిహద్దులోనూ తాత్కాలిక కేంద్రాలను ఏర్పాటు చేసుకోనున్నాయి. ప్రధానంగా సమస్మాత్మక ప్రాంతాల్లో ఈ బృందాలు పలు విడతల్లో కవాతు జరపనున్నాయి. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించడమే లక్ష్యంగా ఈ ప్రక్రియను చేపట్టనున్నాయి. ఓటర్లలో భయాందోళనలకు తావు లేకుండా చేయడంలో భాగంగా ఫ్లాగ్మార్చ్ల ద్వారా భరోసా కల్పించనున్నాయి. ఈ సిబ్బంది సమసాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఎంపిక చేసిన కొన్నింటి వద్ద సొంతంగానే విధులు నిర్వర్తించనున్నారు. మరికొన్ని కేంద్రాల వద్ద స్థానిక పోలీసులతో కలిసి బందోబస్తులో పాల్గొంటారు. మరోవైపు పోలింగ్ సమయంలో ఆయా కేంద్రాల వద్ద ఈ బలగాలు బందోబస్తు కీలకం కానుంది,. పోలింగ్ ముందురోజే ఆ కేంద్రాలను తమ ఆధీనంలోకి తీసుకొని బందోబస్తులో నిమగ్నం కానున్నారు. అలాగే ఈవీఎంలను భద్రపరిచే కేంద్రాలు వీరి ఆధీనంలోనే ఉండనున్నాయి. ముందు వాటిని భద్రపరిచిన కేంద్రాల నుంచి పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లడం. పోలింగ్ అనంతరం తిరిగి స్ట్రాంగ్ రూం కేంద్రాలకు తరలించడం వంటి ప్రక్రియ కేంద్ర బలగాల నియంత్రణలోనే జరగనుంది.

# పట్టాలపైకి 'నమో భారత్'

≫ అనంతరం ప్రధాని మోడీ అందులో ప్రయాణించారు. స్కూల్ విద్యార్థులు, ర్యాపిడ్ఎక్స్ రైలు సిబ్బందితో ముచ్చటించారు. గంటకు 180 కి.మీ గరిష్ట వేగంతో దూసుకెళ్లేలా తీర్చిదిద్దిన ఈ రైలులో అధునాతన సదుపాయాలు ఉంటాయి. ఢిల్లీ-గాజియాబాద్-మేరట్ మధ్య రూ.30వేల కోట్లతో చేపట్టిన 'ప్రాంతీయ శ్రీఘ్ర రవాణా వ్యవస్థ' (రీజనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్) కారిడార్లో సాహిబాబాద్-దుహై డిపో మధ్య ముందుగా 17 కి.మీ. దూరానికి ఈ రైలు రాకపోకలు సాగిస్తుంది. నమోభారత్ రైళ్లలో అన్నీ ఏసీ పెట్టెలే ఉంటాయి. ప్రతి రైలులో 2ప్లస్2 తరహాలో సీట్లు ఉంటాయి. నిలబడేందుకు విశాలమైన ప్రదేశం, సామాన్లు ఉంచేందుకు అరలు, సిసిటివి కెమెరాలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, లాప్టాప్/మొబైల్ ఛార్జింగ్ పాయింట్లు, రూట్మ్యాప్లు, దానంతట అదే నియంత్రించుకునే లైటింగ్ వ్యవస్థ ఉంటాయి. ఈ రైళ్లు ఉదయం 6 నుంచి రాత్రి 11 గంటల వరకు సేవలందిస్తాయి. పావుగంటకు ఒకటి చొప్పున నడుస్తాయి. తర్వాత అవసరాన్ని బట్టి అయిదు నిమిషాలకొకటి నడుపుతారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:20/10/23

DAY - SINGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 229968
2nd Prize Rs.7000/- 10262
3rd Prize Rs.3500/-
27541 27737 31480 49254 76586
81943 87111 90926 91905 95764
4th Prize Rs.200/-
1587 3351 3749 5723 6230 7876 7893
8953 8983 9645
5th Prize Rs.100/-
1633 2211 2266 2615 3693 5088 5362
7156 7649 7955
6th Prize Rs.50/-
0015 1313 3063 4171 5567 7019 9434
0063 1341 3094 4244 5604 7069 9461
0186 1387 3120 4473 5743 7354 9503
0276 1401 3153 4498 5827 7503 9562
0378 1467 3218 4789 5843 7572 9675
0441 1805 3223 4798 6050 7578 9680
0584 1934 3333 4854 6139 7622 9691
0729 2127 3458 4935 6254 7902 9706
0743 2128 3945 4969 6281 8236 9892
0755 2153 3980 5086 6391 8313 9950
0757 2420 4061 5192 6473 8469
0809 2566 4099 5414 6629 8555
0999 2697 4102 5456 6654 8670
1045 2741 4115 5475 6916 9167
1242 2896 4142 5517 6998 9251

DAY - KUIL SERIES Dr No:209
1st Prize Rs.100000/- 475130
2nd Prize Rs.7000/- 73032
3rd Prize Rs.3500/-
11088 36870 43598 46728 48533
56001 59088 65355 70606 90206
4th Prize Rs.200/-
0184 2993 3157 3637 4006 4401 6909
8677 9335 9429
5th Prize Rs.100/-
0685 2625 3371 3714 4772 6123 6830
7578 9511 9582
6th Prize Rs.50/-
0048 1685 3965 5197 6765 7933 9104
0084 2176 3970 5246 7083 7981 9164
0168 2385 3998 5303 7124 8036 9205
0534 2619 4095 5607 7137 8066 9323
0547 2922 4157 5636 7170 8090 9408
0725 2953 4247 5736 7186 8246 9450
0799 2979 4268 5776 7209 8351 9495
0854 3219 4537 5803 7214 8364 9797
0888 3239 4550 5863 7264 8438 9808
0982 3305 4630 6166 7479 8528 9960
1025 3317 4728 6263 7548 8562
1134 3388 4848 6319 7574 8748
1182 3459 4850 6349 7639 8930
1376 3468 4902 6539 7841 8931
1473 3776 4963 6624 7920 8957

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:20/10/23

DAY - ROSA SERIES Dr No:209
1st Prize Rs.100000/- 741295
2nd Prize Rs.7000/- 70716
3rd Prize Rs.3500/-
08679 09388 13311 25901 32725
33253 47954 68496 78526 80417
4th Prize Rs.200/-
1729 3771 4188 4363 5103 5577 5787
7665 7916 9842
5th Prize Rs.100/-
0734 1058 1581 2634 5019 5584 6243
7576 8563 9840
6th Prize Rs.50/-
0021 1792 3966 4840 6218 7482 9409
0068 1839 4056 5038 6291 7555 9464
0163 1917 4163 5185 6541 7629 9601
0164 2435 4174 5239 6543 7766 9614
0217 2471 4331 5288 6598 7915 9716
0254 2569 4334 5424 6612 7923 9826
0349 2570 4374 5538 6617 7934 9860
0689 2602 4403 5561 6736 8272 9930
0846 2872 4504 5564 6757 8273 9938
1064 3018 4534 5703 6765 8419 9974
1219 3315 4604 5805 6823 8581
1226 3404 4610 5875 6924 8900
1371 3431 4685 5979 6951 8926
1402 3736 4814 6133 7289 9247
1447 3896 4818 6189 7318 9343

DAY - DEAR SERIES Dr No:209
1st Prize Rs.100000/- 118342
2nd Prize Rs.7000/- 72458
3rd Prize Rs.3500/-
03899 23299 32314 41831 56416
63577 72052 72077 83202 84244
4th Prize Rs.200/-
1983 3012 3469 3556 4929 6324 6595
8145 9069 9545
5th Prize Rs.100/-
0515 0907 3258 4526 5373 6363 7689
8240 9055 9197
6th Prize Rs.50/-
0034 1510 3333 4940 6120 7987 9220
0037 1712 3752 4959 6198 8077 9226
0068 1841 3965 4979 6234 8197 9245
0144 2069 3968 5069 6275 8245 9409
0158 2622 4010 5108 6737 8293 9450
0184 2636 4038 5109 6763 8670 9520
0537 2738 4040 5173 7180 8683 9524
0568 2765 4069 5382 7221 8741 9744
0598 2804 4128 5432 7226 8860 9752
0730 2905 4159 5556 7286 8957 9965
0757 3074 4243 5885 7338 8972
0876 3112 4449 5958 7654 8994
1177 3143 4574 5975 7696 9022
1289 3160 4649 5976 7729 9103
1381 3267 4739 6045 7862 9143

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:20/10/23

DAY - THANGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 191823
2nd Prize Rs.7000/- 15877
3rd Prize Rs.3500/-
14807 36452 43725 54483 55992
57386 69938 84715 92085 95375
4th Prize Rs.200/-
0007 0071 1868 1887 2207 4393 5356
6897 8412 9940
5th Prize Rs.100/-
3133 5284 5495 5801 5811 6150 6988
7901 8228 9268
6th Prize Rs.50/-
0134 2090 3051 4553 6245 7678 9190
0419 2226 3073 4556 6268 7773 9193
0507 2266 3327 4664 6405 7830 9303
0535 2550 3343 4732 6667 7940 9319
0708 2580 3478 4754 6868 8014 9348
0733 2609 3879 4939 7071 8070 9368
0769 2690 3902 4953 7109 8206 9411
0883 2718 4007 5120 7158 8446 9422
0959 2721 4053 5160 7162 8505 9474
1251 2776 4252 5172 7217 8601 9872
1264 2928 4266 5377 7225 8713
1313 3007 4340 5421 7280 8737
1620 3008 4385 5921 7367 8792
2042 3036 4427 5936 7452 8838
2044 3050 4531 6023 7562 9186

DAY - VAIRAM SERIES Dr No:68
1st Prize Rs.50000/- 719417
2nd Prize Rs.7000/- 88664
3rd Prize Rs.3500/-
18131 27843 32019 58357 67050
74214 82983 89037 92300 94735
4th Prize Rs.200/-
0532 1561 4556 5508 5949 6385 6528
6637 7364 7629
5th Prize Rs.100/-
2647 3448 4594 5248 5524 6009 6500
8076 9041 9521
6th Prize Rs.50/-
0114 1259 3001 4367 6183 7991 9358
0125 1277 3123 4462 6218 8216 9378
0149 1292 3142 4549 6544 8262 9387
0162 1363 3204 4705 6670 8268 9408
0250 1403 3279 4729 6693 8275 9508
0398 1448 3288 4818 6805 8377 9723
0539 1463 3447 4853 6811 8451 9784
0563 1467 3550 4954 6846 8683 9830
0652 1478 3653 5029 6887 8685 9832
0690 1489 3923 5115 6895 8699 9875
0737 1712 4038 5253 7178 9068
0866 2319 4091 5436 7275 9126
1158 2422 4124 5594 7304 9183
1189 2623 4126 6026 7493 9225
1202 2980 4170 6164 7842 9244

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:20/10/23

DAY - NALLANERAM SERIES Dr No:209
1st Prize Rs.50000/- 712323
2nd Prize Rs.7000/- 85561
3rd Prize Rs.3500/-
04409 07220 13378 18133 19222
49490 54616 65332 87496 97957
4th Prize Rs.200/-
0425 0560 1582 1977 4083 4334 4590
7411 7874 9482
5th Prize Rs.100/-
1261 2199 4494 5662 6333 7131 7669
8165 8293 9760
6th Prize Rs.50/-
0064 1667 2976 4631 5996 7688 9055
0076 1749 3005 4884 6021 7738 9102
0144 1773 3073 4942 6451 7916 9117
0386 1819 3117 5014 6483 8213 9119
0419 1928 3195 5037 6491 8215 9156
0692 2008 3281 5074 6598 8218 9319
0753 2032 3456 5084 6797 8245 9511
0822 2234 3572 5098 6802 8297 9572
0877 2259 3660 5111 6905 8328 9732
0996 2326 3730 5464 6913 8464 9820
1108 2569 3852 5587 7075 8718
1171 2607 3855 5657 7413 8801
1262 2739 4142 5795 7487 8822
1264 2865 4351 5891 7638 8904
1365 2922 4423 5982 7658 9004

DAY - MANI SERIES Dr No:68
1st Prize Rs.50000/- 281315
2nd Prize Rs.7000/- 28232
3rd Prize Rs.3500/-
00757 00909 14744 21151 22815
45915 58881 60343 75641 78406
4th Prize Rs.200/-
3238 4068 5688 6352 6521 7098 8068
8499 9390 9986
5th Prize Rs.100/-
2565 2693 2710 3007 3163 4911 6143
8036 9045 9852
6th Prize Rs.50/-
0199 1466 3753 4928 6633 8556 9056
0229 1536 3859 4955 6689 8586 9062
0290 1549 3908 5060 6919 8604 9073
0294 1570 3991 5560 6945 8688 9146
0666 1614 4133 5565 7086 8726 9273
0789 1879 4180 5622 7376 8739 9300
0871 2062 4416 5869 7434 8784 9359
0991 2598 4425 5885 7499 8794 9453
1154 2677 4578 5906 7649 8816 9490
1185 2747 4638 6145 7713 8838 9832
1244 2887 4670 6154 7870 8859
1245 2970 4677 6158 7874 8888
1349 3279 4772 6220 7943 8894
1402 3476 4895 6312 8479 8920
1455 3559 4920 6401 8537 8989

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:20/10/23

DAY - KUMARAN SERIES Dr No:209
1st Prize Rs.50000/- 423924
2nd Prize Rs.7000/- 72326
3rd Prize Rs.3500/-
02371 17584 58064 68449 77077
83077 83728 85238 88893 99004
4th Prize Rs.200/-
2333 2626 4279 4628 4858 5740 8120
8285 8476 9723
5th Prize Rs.100/-
1576 1778 4080 4836 6829 7052 7749
8955 9423 9676
6th Prize Rs.50/-
0021 1540 3033 5038 6961 7952 9167
0022 1633 3067 5046 6962 7989 9305
0159 1704 3145 5094 7282 8061 9381
0234 1740 3203 5477 7319 8355 9514
0285 2050 3353 5854 7398 8420 9530
0313 2134 3363 5954 7433 8687 9688
0522 2236 3453 6155 7527 8709 9689
0674 2403 3555 6400 7541 8725 9810
0956 2425 3983 6540 7557 8839 9885
0968 2443 4166 6607 7610 8845 9991
1071 2600 4407 6656 7735 8983
1168 2648 4419 6679 7747 9074
1432 2761 4501 6761 7771 9078
1451 2830 4701 6772 7817 9153
1529 2919 4834 6807 7878 9162

DAY - VISHNU SERIES Dr No:209
1st Prize Rs.50000/- 734194
2nd Prize Rs.7000/- 46507
3rd Prize Rs.3500/-
06955 49774 71030 73246 77740
79378 85867 89836 96709 96717
4th Prize Rs.200/-
1238 2031 2921 3962 4574 5520 7307
7573 9559 9751
5th Prize Rs.100/-
1817 2127 2172 2838 4187 4276 4990
6443 7365 8576
6th Prize Rs.50/-
0011 1844 3097 4667 6594 7610 9096
0013 1937 3234 4870 6636 7676 9107
0254 2318 3370 4877 6705 7689 9119
0499 2344 3380 4952 6845 7767 9234
0583 2457 3488 4991 6866 7799 9503
0731 2514 3763 5020 6898 7849 9568
0800 2718 3833 5346 7041 7971 9584
0863 2720 3939 5362 7131 8118 9667
1052 2776 3983 5564 7137 8119 9912
1305 2853 4086 5707 7353 8141 9990
1486 2917 4148 6145 7383 8208
1572 2973 4168 6267 7464 8289
1595 3001 4198 6296 7483 8600
1615 3075 4398 6378 7516 8896
1658 3096 4614 6592 7606 8924

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:20/10/23

SWARNALAXMI SERIES Dr No:209
1st Prize Rs.50000/- 546330
2nd Prize Rs.7000/- 79278
3rd Prize Rs.3500/-
13712 24342 35657 35782 46804
57906 68635 79600 81487 92236
4th Prize Rs.200/-
0923 1607 2015 2386 5381 5726 7210
8171 9514 9576
5th Prize Rs.100/-
0176 0209 1843 1859 2427 2573 3433
3533 5935 7955
6th Prize Rs.50/-
0088 1637 3132 4586 6836 8897 9428
0181 1644 3156 4779 7434 8951 9463
0208 1692 3517 4875 7463 8956 9494
0231 1921 3569 5045 7578 8988 9587
0310 2098 3604 5101 7585 8999 9595
0363 2149 3605 5441 7680 9001 9597
0502 2400 3637 5525 7689 9053 9615
0547 2444 3836 5549 7874 9087 9689
0562 2454 3930 5640 7896 9100 9855
0610 2540 4000 5689 7903 9134 9945
0671 2595 4029 5738 8238 9146
0683 2825 4068 5774 8306 9233
0853 2938 4237 6387 8323 9239
1083 2947 4377 6400 8769 9372
1390 3119 4585 6630 8812 9393

DAY - LION SERIES Dr No:68
1st Prize Rs.50000/- 745971
2nd Prize Rs.7000/- 67571
3rd Prize Rs.3500/-
12354 23101 34570 45234 56696
67227 78273 89343 89715 91767
4th Prize Rs.200/-
0153 1889 2452 3037 3263 4370 4782
6881 8500 8979
5th Prize Rs.100/-
0884 1145 1892 2687 3261 3427 5470
8156 8370 9476
6th Prize Rs.50/-
0138 1481 2537 3749 5722 7728 9346
0260 1508 2580 3825 6022 7746 9368
0273 1574 2662 3999 6417 7799 9374
0285 1732 2737 4060 6538 7887 9378
0316 1752 2756 4074 6773 7928 9598
0570 1783 2803 4232 6837 8062 9631
0755 1819 3022 4422 6871 8093 9759
0782 1879 3320 4671 6963 8441 9795
0831 1945 3330 4766 7003 8480 9898
0886 1991 3376 4836 7050 8571 9983
1045 2144 3539 4997 7141 8773
1133 2189 3682 5284 7408 8919
1204 2389 3702 5290 7442 9095
1265 2416 3730 5574 7504 9147
1277 2536 3735 5686 7646 9297

# మణిపూర్లో ఆయుధాలు, మందుగుండు సామగ్రి స్వాధీనం

**ఇంఫాల్, అక్టోబరు 20:** మణిపూర్లో ఈ యేడాది ప్రథమార్థంలో కుకీ, మైతేయి తెగల మధ్య జరిగిన హింస దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం విదితమే. అయితే ఈ ఘర్షణల్లో దుండగులుహింసకు పాల్పడటానికి వివిధ మార్గాల్లో ఆయుధాలు మందుగుండు సామగ్రిని సమకూర్చుకున్నారు. ఇప్పుడిప్పుడే ఆ ప్రాంతంలో హింస చల్లారుతున్న క్రమంలో భద్రతా బలగాలు 3 సర్చ్ ఆపరేషన్లు నిర్వహించి వెపన్స్, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయి. స్వాధీనం చేసుకున్న వాటిలో 1085 బాంబులు, చాలారకాల ఆయుధాలు ఉన్నాయి. వీటిని పోలీస్స్టేషన్ల నుంచి లూటీ చేసినట్లు రక్షణ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు తెలిపారు. 14 ఇంప్రూవైజ్డ్ మోర్టార్లు, రాకెట్ లాంచర్లు, ఆరు రైఫిళ్లు, పిస్టళ్లు, 530 రకాల మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. వీటిని శుక్రవారం మణిపూర్ పోలీసులకు అప్పగించారు. ఆర్మీ, మణిపూర్ పోలీసులు, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్, ఇండియా రిజర్వ్ బెటాలియన్ కూంబింగ్ ఈ ఆపరేషన్లో పాల్గొన్నాయి.

# తెలంగాణకు మేం 'ఎ' టీమ్

≫ రమ్మ రాజ్యం తెస్తామంటున్నారన్న ఆయన... మళ్లీ రూ.20 పింఛను ఇస్తారా అని అడిగారు. కాంగ్రెస్కు ఐదారుగురు సిఎం అభ్యర్థులు దొరికారు కానీ.. ఓటర్లే లేరని ఎద్దేవా చేశారు. మళ్లీ కెసిఆరే ముఖ్యమంత్రి అయితాడని కెటిఆర్ స్పష్టం చేశారు. తెలంగాణకు ఎవరి వల్ల మేలు జరిగిందో ప్రజలు చర్చించాలని సూచించారు. కష్టపడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని ఎవరి చేతిలోనో పెట్టొద్దని ప్రజలను మంత్రి కోరారు. కాంగ్రెస్, బిజెపి జాతీయ నేతలు అజ్ఞానంతో మాట్లాడుతున్నారని కెటిఆర్ మండిపడ్డారు. రాహుల్గాంధీని ముద్దపప్పు అన్నది రేవంత్రెడ్డే. రేవంత్ అవసరానికి కండువా మార్చుకుంటే తామంతా మారాలా? తెలంగాణ ఆకాంక్షలను మొదటి నుంచి అణిచివేసింది కాంగ్రెస్సేనని ఆరోపించారు.

# బిజెపి మొదటి లిస్టు రెండు రోజుల్లో..

**హైదరాబాద్, అక్టోబరు 20 ప్రభాతవార్త:** బిజెపి బిసి ఎజెండాతో ఎన్నికల బరిలోకి దిగుతుందని బిజెపి ఎంపి, ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు డా.లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్పార్టీలు బిసిలను మోసం చేశాయన్నారు. ఈ రెండు పార్టీల కంటే ఎక్కువ సీట్లను బిసిలకు కేటాయిస్తామన్నారు. మరో రెండు రోజుల్లో మొదటి జాబితాను విడుదల చేస్తామన్నారు. సెంట్రల్ ఎలక్షన్ కమిటీ భేటీలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గెలుపు గుర్రాలనే బరిలోకి దిపుతామన్నారు. తెలంగాణలో అధికారం రావడమే లక్ష్యంగా బిజెపి పోటీలో నిలుస్తుందన్నారు. బిఆర్ఎస్, మజ్లీస్, కాంగ్రెస్ మోడిని ఎదుర్కొనేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.

# జగన్మోహనరావు ఎన్నిక

≫ సాధించారు. సిజే శ్రీనివాస్రావుకు 66ఓట్లుపడగా ..ప్రత్యర్థులు సంజీవ్కి 33, మహేందర్కు 24, గెర్రాడ్కి 8 చొప్పున ఓట్లుపడ్డాయి. అలాగే జాయింట్ సెక్రటరీగా గుడ్ గవర్నెన్స్ ప్యానెల్నుంచి బసవరాజు గెలుపొందారు. అయితే బసవరాజు కేవలం 2ఓటుల తేడాతో విజయం సాధించారు. సెక్రటరీగా క్రికెట్ ఫస్ట్ ప్యానల్కు చెందిదిన దేవరాజు విజయం సాధించారు. ఈపోటీల్లో మొత్తం 6పదవుల కోసం బరిలో 24మంది పోటీపడ్డారు. మాజీ క్రికెటర్లు ,వివిఎస్ లక్ష్మణ్, వెంకటపతిరాజు, మిథాలిరాజ్, స్రవంతి,ఆర్టీసి ఎండీ సజ్జనార్, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్రోస్తోపాటు పలువురు ప్రముఖులు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఈఎన్నికలకు రిటర్నింగ్ అధికారిగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి విఎస్ సంపత్ వ్యవహరించారు.

# మహిళలు ఏకం కావాలి

≫ పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఘనత బిజెపి ప్రభుత్వానికి, ప్రధాని మోడీకే దక్కుతుందన్నారు. మహిళలు అర్థికంగా ఎదిగేందుకు మహిళా బిల్లు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. బిజెపితో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణలో అవినీతి కుటుంబపాలనను అంతమొందిచే సమయం అసన్నమైందన్నారు. తెలంగాణ కోసం బలిదానాలు చేసుకున్న అమరుల కుటుంబాలను కెసిఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. తెలంగాణలో అడుగడుగునా అవినీతి కురుకుపోయిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల అవినీతి చేశారని అరోపించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు ఒకటేనని తెలిపారు. ఎమ్మెల్యే రఘునందన్రావు తదితరులు మాట్లాడారు.

# ఇసి అనర్హత వేటు

≫ దుకు అవకాశం లేకుండా పోయింది. శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసిన 35 మందిపైనా ఇదే తరహాలో అనర్హత వేటు పడింది. వారు కూడా ఎన్నికల ఖర్చు వివరాలు సమర్పించకపోవడంతో ప్రజాప్రతినిధ్య చట్టం సెక్షన్ 10ఏ కింద అనర్హులుగా ప్రకటించారు. పాలకుర్తి నియోజకవర్గం నుంచి ఆరుగురు,దేవరకొండ నుంచి ఐదుగురు, నల్లగొండ, ములుగు నుంచి నలుగురు చొప్పున ఈ జాబితాలో ఉన్నారు. మిర్యాలగూడ నుంచి ముగ్గురు,నకిరేకల్ నుంచి ఇద్దరు, జుక్కల్, రామగుండం, కరీంనగర్, గజ్వేల్, మల్కాజ్గిరి, నాగార్జునసాగర్, ఆలేరు, జనగాం, మహబూబాబాద్, మల్కాజ్గిరి, డోర్నకల్ నియోజకవర్గాల నుంచి ఒకరు చప్పున వారిపై అనర్హత వేటు వేసింది. 2021 జూలై,ఆగస్టు,సెప్టెంబర్ నెలల్లో వీరిని అనర్హులుగా ప్రకటించారు. మూడేళ్ల పాటు అంటే 2024 జూలై,ఆగస్టు,సెప్టెంబర్ వరకు వీరు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని కోల్పోయారు.

## వారం - వర్జ్యం

తేది : 21-10-2023, శనివారం
శ్రీశోభకృత్నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్ల పక్షం
సప్తమి రా.9.53, పూర్వాషాఢ రా.7.54,
వ.శే.ఉ.7.31, వ.రా.3.30-5.02,
దు.ఉ.6.02-6.46
శుభసమయం ఉ.7.50-8.20, చిత్త కార్తె
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఆకస్మిక ధనలాభం పొందుతారు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**వృషభం :** ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు. టెండర్లలో పాల్గొంటారు.

**మిథునం :** కొత్త పనులకు శ్రీకారం చుట్టి సకాలంలో పూర్తి చేస్తారు. రెన్యువల్స్ లాభిస్తాయి.

**కర్కాటకం :** గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు. కాంట్రాక్టులు లభిస్తాయి.

**సింహం :** సూర్యనమస్కారాలు చేయండి. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**కన్య :** అనుకోని అతిథులను కలిసి కీలక సమాచారం అందుకొంటారు.

**తుల :** ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురైన సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు.

**వృశ్చికం :** ఆర్థిక లావాదేవీలు నిరుత్సాహపరుస్తాయి. శ్రమకు తగిన ఫలితం కష్టమే.

**ధనుస్సు :** పనులు నెమ్మదిగా సాగుతాయి. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**మకరం :** నూతన మిత్రులు పరిచయమై కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**కుంభం :** పాత బాకీలు వసూలవుతాయి. జీవిత భాగస్వామి నుండి ఆస్తి లాభం.

**మీనం :** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. సోదరుల నుండి ధన, వస్తులాభం పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఉత్తర తెలంగాణకు రాహుల్ పర్యటన ఉత్ప్రేరకం

**కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ నింపిన విజయభేరియాత్ర**

**మూడు రోజుల్లో పదకొండు నియోజకవర్గాల్లో ప్రచారం**

**సింగరేణి కార్మికులతో సమాలోచనలు**

**దోశ రుచి చూసి.. టి కొట్టు బామ్మ జీవనశైలి పరిశీలించిన గాంధీ.. నిరుద్యోగులతో బైక్ ర్యాలీ**

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త :** ఉత్తర తెలంగాణకు రాహుల్ ఉత్ప్రేరకం అయిందు. విజయభేరి బస్సుయాత్ర రాహుల్‌గాంధీని తెలంగాణ సమాజంలో ప్రజలమనిషిగా నిలబెట్టింది. ములుగు జిల్లా పాలంపేట రామప్ప గుడి నుంచి గత మూడు రోజుల క్రితం విజయభేరి బస్సుయాత్రతో బయలు దేరిన రాహుల్ దారిపొడుగునా సామాన్యులతో కలిసి వారి సాదక బాదకాలను తెలుసుకున్నారు. దొరల తెలంగాణకు ప్రజల తెలంగాణకు మధ్య జరిగే యుద్ధం అంటూ తెలంగాణలో జరిగే శాసనసభ ఎన్నికలను అభివర్ణిస్తూ రాహుల్ చేసిన ప్రసంగాలు తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం వూహించిన దానికంటే అత్యధికంగా ప్రజల్లో చెరగని ముద్ర వేసింది. రామప్ప దేవాలయంలో బుధవారం సాయంత్రం రాహుల్, ప్రియాంక ఆరు గ్యారెంటీలకు పూజలు చేసి బయలుదేరిన సమయం నుంచి ఆర్మూర్ వరకు ఆయన వివిధ వర్గాల ప్రజలను కలిశారు.
దారిలో చిరు హోటల్‌లో దోశను ఆరగిం చారు. ఆర్మూర్ సమీపంలోని పడ్గల్‌లో బామ్మ నడిపే ఓ టికొట్టులో టి తాగారు. చాకిలెట్లు ఆమెకు పంచారు. ఇందిరమ్మ మనువడు వచ్చాడని తెలంగాణ సమాజం ఆప్యాయత పంచింది. స్కూటీలపై వెళుతున్న యువతి యువకులను ఆపి ముచ్చటించారు. సెక్యూరిటీ జంజాటాలు లేకుండా ఒక సామాన్య వ్యక్తిగా అందరితో కలివిడిగా తిరగాడారు. రాహుల్ వివిధ వర్గాల ప్రజలతో కలిసిపోవడంతో విశాల ప్రజారాశులు స్వచ్ఛందగా ఆయన బస్సు యాత్రలో భాగస్వామ్యులయ్యేలా చేసింది. ప్రజలు స్వచ్ఛందంగా ఆయన యాత్రలో పాల్గొనడంతో కాంగ్రెస్ శ్రేణులలో జోష్ నింపింది. ములుగు, భూపాలపల్లి, మంథని, పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల, చొప్పదండి, వేములవాడ, కోరుట్ల, బాల్కొండ, ఆర్మూర్ నియోజకవర్గాల్లో ఆయన యాత్ర కొనసాగింది. నిరుద్యోగులతో బైక్ ర్యాలీ సింగరేణి కార్మికులతో సమావేశాలు నిర్వహిస్తూ ఆయన కేంద్ర, రాష్ట్రప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. నల్లబంగారం గనులు సింగరేణికి కట్టబెట్టకుండా ప్రైవేటు పరంచేస్తున్న పాలకుల దాష్టికాన్ని కార్మికులు రాహుల్‌కు వివరించారు. గనులు, బ్యాంకులు జాతీయం చేసిన ఇందిరమ్మ వారసత్వం నిలుపు కుంటానని రాహుల్ వాగ్దానం చేయడం ఉత్తర తెలంగాణలోని 15 జిల్లాలపై ప్రభావం పడుతుంది.
నీళ్లు, నిధులు, నియామకాలు పేరుతో వచ్చి అవినీతికి పాల్పడుతున్న ప్రభుత్వంను ఇంటిదారి పట్టించాలని ఆయన ప్రజలను కోరారు. రాహుల్ చేసిన ప్రసంగాలకు ప్రజలనుంచి చప్పట్లు ఈలలు రూపంలో స్పందన రావడంతో తెలంగాణ కాంగ్రెస్ నాయకులు కూడా ఉప్పొంగి పోయారు. ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్, రేవూరి ప్రకాశ్ రెడ్డి వంటి హేమాహేమి నాయకులు రాహుల్ బస్సుయాత్ర సందర్భంగా చేరినారు. కొత్త చేరికలు ప్రజల స్పందన వెరశి ఉత్తర తెలంగాణలోని భారత రాష్ట్రసమితి కోటలో పాగా వేసేందుకు రాహుల్ తొలివిడుత విజయభేరి యాత్ర కాంగ్రెస్ శ్రేణులకు నైతికస్థైర్యం నింపింది. రాహుల్ నిర్వహించిన బస్సుయాత్రలోని పదకొండు నియోజకవర్గాల్లో కేవలం రెండు మాత్రమే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాలు వున్నాయి. 403 కిలోమీటర్లు తొలివిడుత బస్సుయాత్ర కొనసాగింది. నిజామాబాద్ సభ అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినప్పటికి ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో రాహుల్ పర్యటన ప్రభావం పడుతుందనడంలో అతిశయోక్తిలేదు.



విజయభేరి బస్సుయాత్రలో భాగంగా ఓ మొబైల్ వాహనంలో నడిపే టిఫిన్ సెంటర్‌లో దోశ తయారుచేస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ



శుక్రవారం కరీంనగర్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో భేటీ అయిన టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ. కోదండరామ్ తదితరులు

## ప్రజాస్వామ్య తెలంగాణ కోసం కలిసి పనిచేద్దాం

### కరీంనగర్‌లో రాహుల్‌గాంధీతో కోదండరాం భేటీ

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీకి త్వరలో జరుగనున్న ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్‌తో పొత్తులు, సీట్ల సర్దుబాటుపై చర్చ జరగలేదని టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం అన్నారు. కాంగ్రెస్ బస్సు యాత్ర సందర్భంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చిన ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో శుక్రవారం కోదండరాం కరీంనగర్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని రాహుల్ కోరారనీ, కలసి పనిచేసేందుకు ముందుకు రావాలని కోరినట్లు చెప్పారు. తెలంగాణలో నిరంకుశ పాలన పోవాలనే అభిప్రాయాన్ని రాహుల్ వ్యక్తం చేశారనీ, ఈ అంశంలో తన అభిప్రాయంతో ఆయన ఏకీభవించారని తెలిపారు. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితులు బీఆర్ఎస్ పాలనపైనా చర్చించామనీ, మరోసారి రాహుల్ టీం తమతో చర్చలు జరుపుతుందని పేర్కొన్నారు. ప్రజాస్వామిక తెలంగాణ కోసం కలిసి పని చేద్దామని రాహుల్‌ను కోరగా ఆయన అందుకు సమ్మతించారన్నారు. తెలంగాణలో నిరంకుశ పాలన సాగుతోందనీ, ప్రజా వ్యతిరేక పాలనను వచ్చే ఎన్నికల్లో గద్దె దింపాల్సిన అవసరం ఉందన్న ఏకాభిప్రాయం వ్యక్తమైందని చెప్పారు. కాగా, కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉన్న నాలుగు స్థానాలను తమకు కేటాయించాలని కోదండరాం రాహుల్‌ను కోరారని తెలిసింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ బలహీనంగా ఉన్న ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని ముధోల్, ఎల్లారెడ్డి, కోరుట్ల, జహీరాబాద్ స్థానాల నుంచి తమ పార్టీ అభ్యర్థులను ఎన్నికల బరిలో నిలుపుతామనీ, ఇందుకు సహకరించాలని కోదండరాం రాహుల్ విజ్ఞప్తి చేయగా అందుకాయన సానుకూలంగా స్పందించినట్లు టీజేఎస్ వర్గాలు పేర్కొన్నాయి.




జివిఎస్ పురస్కార గ్రహీతలతో రమణాచారి, శ్రీసౌమ్య, వెంకట్, చెన్నయ్య తదితరులు

## సాహితీసేవా విమర్శ వికాసంలో స్వేచ్ఛగా ఎగిరిన ఖగరాజు ఆచార్య జి.వి.ఎస్

### రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి

**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 20, ప్రభాతవార్త :** సాహితీసేవా విమర్శ వికాసంలో స్వేచ్ఛగా ఎగిరిన ఖగరాజు, గొప్ప సంప్రదాయ ఋషితుల్యుడు, సాహితీమూర్తి ఆచార్య జి.వి.సుబ్రహ్మణ్యం అని, ఆయన కుటుంబం సంస్కృతికి, సంప్రదాయాలకు నెలవని, ఆయన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షుడుగా తెచ్చిన ఖ్యాతి, చేసిన సేవలు ఎనలేనివని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి ఆ కుటుంబంలో శ్రీసౌమ్య వారణాసి మరువ రాలిగా అమ్మమ్మ తాతల పేర్లమీద 2019లో ధృవ ఫౌడేషన్‌ను ప్రారంభించి చేస్తున్న సాహిత్య, సామాజిక సేవాకార్యక్రమాలతోపాటు సెప్టెంబరు 10 తాత జివిఎస్ జయంతిని పురస్కరించుకొని సాహితీసేవలో కలికితురాయి వంటివారికి స్మారక పురస్కారాలు ప్రతీ సంవత్సరం అందజేయడం స్ఫూర్తిదాయకం అన్నారు. ధృవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొట్టి తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో సంస్థ వ్యవస్థాపకురాలు శ్రీసౌమ్య వారణాసి నేతృత్వం, లక్ష్మి నిర్వహణలో వెంకట్ చంగవల్లి సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి ఆత్మీయ అతిథులుగా డా. ముక్తేవి భారతి, డా. వాణీ భండారం, డా. జె.చెన్నయ్య, డా. జి.లక్ష్మీనారాయణ తదితరులతో కలిసి 2023 సంవత్సరానికిగాను జివిఎస్ సాహితీ పురస్కారం ఆచార్య బేతవోలు రామబ్రహ్మంకు; సుశీల సుబ్రహ్మణ్యం సారస్వత పురస్కారం ఆచార్య కాత్యాయనీ విద్మహేకు, పురస్కారంతోపాటు ఒక్కొక్కరికి 10వేల రూపాయల నగదు బహుమతిని అందించి అభినందనలు, అభివాదాలు తెలిపారు. చెన్నయ్య ప్రారంభోపన్యాసం, వెంకట్ అధ్యక్షోపన్యాసాల్లో జివికె సాహితీ సేవలు, పురస్కార స్వీకర్తల గురించి సవివరంగా విశదీకరించారు. సభకుముందు వారణాసి శ్రీసౌమ్య, బృందం సమర్పించిన గాత్రకచేరి ఆహుతులకు వీనులవిందు చేసింది.

# సిట్టింగ్ ఎమ్మెల్యేలకు బి-ఫారమ్ టెన్షన్

**అభ్యర్థిత్వం ఖరారుపై సందిగ్ధత, మరో 11మందికి పెండింగ్, అబ్రహాం ఆందోళన**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 20:** బిఆర్ఎస్ అభ్యర్థులకు దశలవారీగా బీఫారాలు ఇస్తున్నారు. ఈనెల 15 నుంచి శుక్రవారం వరకు 108 మంది అభ్యర్థులకు కెసిఆర్ బీ ఫారాలు పంపిణీ చేశారు. మరో 11 మందికి నేడో, రేపో ఇవ్వనున్నారు. సెంటిమెంట్ కారణంగా బీఫారం తీసుకోని సనత్‌నగర్ అభ్యర్థి మంత్రి శ్రీనివాస్ యాదవ్... శుక్రవారం బీఫారం తీసుకున్నారు. అయితే అలంపూర్ బీఫారం ఎవరికి దక్కనుందనే అంశంపై పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అభ్యర్థులందరికీ బీఫారాలు ఇచ్చిన బిఆర్ఎస్ అధిష్ఠానం... అలంపూర్ అభ్యర్థికి ఇవ్వకపోవడం చర్చకు దారి తీసింది. ఆగస్టు 21న ఒకేసారి 115 మంది అభ్యర్థులను ప్రకటించిన కెసిఆర్... అలంపూర్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహం పేరు ప్రకటించగా... ఆయన్ను మార్చాలని నియోజకవర్గంలో అసమ్మతి గుప్పుమంది. పలువురు నాయకులు కెటిఆర్, హారీశ్‌రావును కలిసి అబ్రహంను మార్చకపోతే... పార్టీ అభ్యర్థిని గెలిపించబోమని అల్టిమేటం జారీ చేశారు. నియోజకవర్గంలోని పరిస్థితిని.... కెసిఆర్ దృష్టికి తీసుకెళ్తానని వారికి మంత్రి కెటిఆర్ హామీ ఇచ్చారు. ఈ తరుణంలో... అలంపూర్ బీఫారం పెండింగ్‌లో పెట్టడంపై చర్చోపచర్చలు సాగుతున్నాయి. ఒకటి, రెండు రోజులు ఆలస్యమైనా బీఫారం తనకేనని అబ్రహం... ధీమాతో ఉన్నారు. తనకు లేదా తన కుమారుడికి అవకాశం ఇవ్వాలని మాజీ ఎంపీ జగన్నాథం కోరుతున్నారు. అనుచరుడికే టికెట్ ఇవ్వాలని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి పట్టుబట్టుతున్నారు. గురువారంనాడు తెలంగాణ భవన్‌లో దివ్యాంగుల సభకు హాజరైన కెటిఆర్‌ను కలిసేందుకు అబ్రహం, మంద జగన్నాథం యత్నించారు. ప్రకటించిన అబ్రహంకే బీఫారం దక్కుతుందా... లేదా అధిష్ఠానం నిర్ణయం మార్చుకుంటుందా అనే విషయంపై ఒకటి, రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. పెండింగ్ స్థానాలపై ఉత్కంఠ కొనసాగుతోంది. జనగామలో పల్లా రాజేశ్వర్‌రెడ్డికి, మల్కాజగిరికి మర్రి రాజశేఖర్‌రెడ్డికి నేరుగా బీఫారాలు ఇచ్చేశారు. నర్సాపూర్‌లో మహిళ కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డికి ఇవ్వాలని బిఆర్ఎస్ భావిస్తుండగా... తనకే ఇవ్వాలని సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పట్టుబట్టుతున్నారు. కెటిఆర్, హారీశ్‌రావు మాట్లాడినా... మదన్‌రెడ్డి ససేమిరా అంటున్నారు. స్వయంగా కెసిఆర్ చర్చించిన తర్వాత తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# మరోసారి పోలీసు అధికారుల బదలీ



టాస్క్‌ఫోర్స్ డిసిపిగా బాధ్యతలు స్వీకరిస్తున్న నితికాపంత్

- టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్‌రావు బదలీ
- కొత్త బాస్‌గా నితికాపంత్

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త :** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్ర సర్కారు శుక్రవారం నాడు మరి కొందరు పోలీసు అధికారులను బదిలీ చేసింది. నగర టాస్క్‌ఫోర్స్ డిసిపిగా వున్న రాధాకిషన్ రావుతో పాటు మరికొందరు మరికొందరు అధికారులు బదిలీ అయిన వారిలో వున్నారు. టాస్క్‌ఫోర్స్ కొత్త బాస్‌గా తొలిసారిగా ఒక మహిళా ఐపిఎస్‌ను సర్కారు నియమించింది. 2017 బ్యాచ్ ఐపిఎస్ అధికారి అయిన నితికాపంత్ టాస్క్‌ఫోర్స్ డిసిపిగా నియమితులయ్యారు. నగర టా స్క్‌ఫోర్స్‌కు పదేళ్ల తరువాత ఒక ఐపిఎస్ అధికారి బాస్‌గా నియమితులు కావడం గమనార్హం. ఇంతకు ముందు కొల్లి రఘురామ రెడ్డి అనే ఐపిఎస్ అధికారి అదనపు డి సిపి హోదాలో టాస్క్‌ఫోర్స్‌కు బాస్‌గా కొన్ని నెలల పాటు పనిచేశారు. రఘురామ రెడ్డి ప్రస్తుతం ఎపిలో డిఐజిగా వున్నారు. ఆయన తరువాత ఇన్నాళ్లకు మరోసారి ఐ పిఎస్ అధికారి అది కూడా మహిళను నియమించడం గమనార్హం. కాగా తన నియామకం జరిగిన వెంటనే నితికా పంత్ శుక్రవారం రాత్రి సికింద్రాబాద్‌లోని టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. దీంతో పాటు రాచకొండ జాయింట్ పరిపాలనా విభాగం జాయింట్ సిపిగా పోలీసు శిక్షణా విభాగం ఐజిగా వున్న డాక్టర్ తరుణ్ జోషిని సర్కారు నియమించింది. ఇంతకు ముందు ఇక్కడ వున్న అంబర్ కిషోర్ ఝూ వరంగల్ పోలీసు కమిషనర్‌గా బదిలీ కావడం తెలిసిందే. దీంతో పాటు ఇటీవల ఉన్నఫళంగా బదిలీ అయిన ఐపిఎస్ అధికారుల్లో పలువురికి కొత్తచోట్ల పోస్టింగులు ఇస్తూ సర్కారు ఆదేశాలు జారీ చేసింది. వరంగల్ కమిషనర్‌గా పనిచే సిన రంగనాథ్‌ను తెలంగాణ పోలీసు అకాడమిలో జాయింట్ డైరక్టర్‌గా నియమించగా సూర్యాపేట్ ఎస్‌పిగా పనిచేసిన రాజేంద్రప్రసాద్‌కు అక్కడే డిప్యూటీ డైరక్టర్‌గా నియ మించారు. కామారెడ్డి ఎస్‌పిగా పనిచేసిన శ్రీనివాస్ రెడ్డిని సిఐడిలో నియమించగా నాగర్‌కర్నూలు ఎస్‌పిగా పనిచేసిన వెంకటేశ్వర్లును గ్రే హౌండ్స్‌లో నియమించారు. కాగా నగర పోలీసు విభాగంలోని సౌత్ వెస్ట్ జోన్ డిసిపిగా రోహిత్ రాజ్, సౌత్, ఈస్ట్ జోన్ డిసిపిగా బాలస్వామిని, ట్రాఫిక్ డిసిపిగా ఆర్.వెంకటేశ్వర్లును, పెద్దపల్లి డిసి పిగా సునీతా మోహన్‌ను నియమించారు. కాగా నగర పోలీసు కమిషనర్‌గా పనిచేసిన సి.వి ఆనంద్‌కు సర్కారు ఇంకా ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు.

## స్కాంగ్రెస్ వారసుడు రాహుల్‌గాంధీ

### మంత్రి కెటిఆర్ ట్వీట్

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** అవినీతిపై స్కాంగ్రెస్ పార్టీ వారసుడు రాహుల్‌గాంధీ మాట్లాడుతూ విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మంత్రి కెటిఆర్ అన్నారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. టికెట్‌లు అమ్ముకున్నారని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై కాంగ్రెస్ నేతలే ఈడికి ఫిర్యాదు చేశారన్నారు. ఓటుకు నోటు కేసులో ఆయన ఇప్పటికే పట్టుబడ్డారని అన్నారు. పిసిసి పోస్టులను రూ.50కోట్లకు అప్పటి ఇంచార్జ్ అమ్మితే రేవంత్ కొన్నాడని ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సైతం ఆరోపించారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన కాంగ్రెస్ అవసరం లేదని గాంధీజీ అన్నారు. ఇలాంటివారు కాంగ్రెస్‌లో ఉంటారని ఆయన ఆనాడే ఊహించారేమో? ఇంత అవినీతి పార్టీలో ఉన్న రాహుల్ అక్రమాలపై మాట్లాడట హాస్యాస్పదం అంటూ కెటిఆర్ ఎద్దేవా చేశారు.

## వారంలో మూడింతలు పెరిగిన ఉల్లి

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** పండుగ రోజుల్లో సామాన్యులకు ఉల్లి షాక్ ఇచ్చింది. తెలంగాణలో ఇప్పటికే ఉప్పు, పప్పు తదితరనిత్యావసర ధరల పెరుగుదలతో సతమతమవుతున్న సమాన్యులకు ఇప్పుడు ఉల్లి ఉల్లి కూడా పెరగడంతో ఆందోళన చెందుతున్నారు. మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ నుండి హైదరాబాద్ మార్కెట్లకు ఉల్లిపాయలు వస్తుంటాయి. వారం రోజులుగా ఉల్లి ధరలు క్రమేపీ పెరుగుతున్నాయి. నాలుగైదు రోజుల్లోనే కిలోకు 10 రూపాయల మేర పెరిగింది. రైతు బజార్లలో కిలో 30 రూపాయల వరకూ పలుకుతుండగా, మాల్స్, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని దుకాణాల్లో 35 రూపాయల నుండి 40 రూపాయల వరకూ విక్రయిస్తున్నారు. ఈ ఏడాది మార్చితో పోలిస్తే కిలోకు సగటున 150 శాతం పైగా ధరలు పెరిగాయి. నిన్న మొన్నటితో పోలిస్తే మూడు రెట్లు ఉల్లి ధర పెరిగింది. పదిహేను రోజుల క్రితం కిలో ఉల్లి ధర 15 రూపాయల నుండి 20 రూపాయల వరకూ ఉండగా, ఇప్పుడు ఏకంగా 35 రూపాయల నుండి 40 రూపాయలకు పెరిగింది.

### ఎన్నికల నేపథ్యంలో కొనసాగుతున్న తనిఖీలు

## రూ.286.74 కోట్ల విలువైన సొత్తు స్వాధీనం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 20:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జరుగుతున్న తనిఖీల్లో పెద్ద మొత్తంలో నగదు, బంగారం, మద్యం, కానుకలు పట్టుబడుతున్నాయి. అక్టోబర్ 9 నుంచి శుక్రవారం వరకు జరిగిన తనిఖీల్లో పట్టుబడిన వాటి మొత్తం విలువ రూ.286.74 కోట్లు దాటింది. గడిచిన 24 గంటల్లో రూ.8కోట్లకు పైగా నగదు, 38 కిలోల బంగారం, 189 కిలోల వెండి, 186 క్యారెట్ల వజ్రాలు, ఐదు గ్రాముల ప్లాటినం, ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. గురువారం నుంచి స్వాధీనం చేసుకున్న ఆభరణాల విలువ రూ.28.73 కోట్లకు పైగా ఉంది. మొత్తంగా గడిచిన 24 గంటల్లో స్వాధీనం అయిన నగదు, అభరణాలు, ఇతరాల విలువ రూ.42.93 కోట్లు, అక్టోబర్ 9 నుంచి రూ.96 కోట్ల నగదు పట్టుబడగా, స్వాధీనం చేసుకున్న బంగారం, ఆభరణాల విలువ రూ.149.14 కోట్లు, దీంతో పాటు రూ.12 కోట్ల విలువైన మద్యం, రూ.9 కోట్లు విలువైన డ్రగ్స్, రూ.19 కోట్లకు పైగా విలువైన ఇతర కానుకలను పట్టుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

## తగ్గుతున్న పత్తి ధరలు

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పత్తి ధరలు రోజురోజుకూ తగ్గు తున్నాయి. సీజన్ ప్రారంభంలోనే ధరలు తగ్గు తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం పత్తి క్వింటాలుకు గరిష్ఠంగా రూ. 7 వేల వరకూ పలుకుతోంది. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి ధరలు చూస్తే ఇక్కడకు 2,200 పత్తి బస్తాలు రాగా, క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ. 7,020 , కనిష్ఠంగా రూ.4,600 ధర పలికింది. సీజను ప్రారంభంలోనే పత్తి ధరలు ఈ విధంగా ఉంటే పూర్తి స్థాయిలో మార్కెట్‌లోక వచ్చి నట్లయితే ధరలు ఎలా ఉంటాయనేదానిపై రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.



ఉప్పల్ శాంతినగర్‌లో పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు

## ఉప్పల్ శాంతినగర్‌లో రూ.71లక్షల నగదు పట్టివేత

**హైదరాబాద్ (ఉప్పల్), అక్టోబరు 20, ప్రభాతవార్త:** సరైన పత్రాలు లేకుండా నగదు తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను రాచకొండ ఎస్ఒటి పోలీసులు పట్టుకుని వారి వద్ద నుంచి 71లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం రాత్రి ఉప్పల్ శాంతినగర్‌లో ఇద్దరు వ్యక్తులు కారులో వెళుతుండగా పోలీసులు శాంతినగర్ బస్టాప్ వద్ద కారు ఆపి తనిఖీ చేయగా, వారి వద్ద రూ.71లక్షల 35వేల నగదు పట్టుబడినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.71లక్షల 35వేల 241 నగదుతోపాటు, ఒక టాటా హుందాయ్ వెహికిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సరైన పత్రాలు లేకుండా నగదు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఉప్పల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### తనిఖీల్లో రూ. 15లక్షల 50 వేలు పట్టివేత

**ధారూర్ :** ఎన్నికల నేపథ్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీం వాహనాలు తనిఖీలు చేస్తుండగా రూ.15లక్షల 50 వేలు లభించింది. వివరాలు ఇలా ఉన్నాయి. మం డల పరిధిలోని పెట్రోల్‌బంక్ వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా ఎలాంటి పత్రాలు లేని రూ.15లక్షల 50వేలు స్వాధీనం చేసుకున్నారు. ఆ డబ్బుకు సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోవడంతో డబ్బును సీజ్ చేసినట్లు ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.

## బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

- హైదరాబాద్ నుంచి మహారాష్ట్రకు స్మగ్లింగ్




టాస్క్‌ఫోర్స్ పోలీసులకు పట్టుబడిన రేషన్ బియ్యం, ఇద్దరు స్మగ్లర్లు

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త :** హైదరాబాద్ నుంచి ఇతర ప్రాంతాలకు రేషన్ బియ్యం స్మగ్లింగ్ ఆగడం లేదు. నగరంలోని పలు ప్రాంతాల నుంచి తక్కువ ధ రకు సేకరించిన రేషన్ బియ్యాన్ని జహీరాబాద్‌లో దాచవుంచి అక్కడి నుంచి ఎక్కువ ధరకు మహారాష్ట్రలో అమ్ముతున్న వైనం ఇది. ఇద్దరు వ్యక్తులు ఈ గోల్‌మాల్ వ్యవ హారానికి పాల్పడుతుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టుచేశారు. ఈ సందర్భంగా 23,500 కిలోల రేషన్ బియ్యం బస్తాలతో పాటు దీనిని తరలిస్తున్న ఇద్దరు నేరగాళ్ల తో పాటు లారీని కూడా జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శుక్రవారం మీడియాకు వెల్లడించారు. ఓల్డ్ మలక్‌పేట్‌కు చెందిన మహమ్మద్ ఇమ్రాన్ (30) ఓ రౌడీషీటర్. రేషన్ బియ్యం స్మగ్లింగ్‌లో ఆరితేరిన ఇతనిపై ఇప్పటికే అనేక కేసులున్నాయి. స్థానికంగా పాన్ షాప్‌ను నిర్వహించే ఇ తను ఇదే సమయంలో రేషన్ బియ్యం స్మగ్లర్‌గా ఆరితేరాడు. మలక్‌పేట్‌తో పాటు చుట్టుపక్కన గల ప్రాంతాలలో మురికివాడల ప్రజల నుంచి కిలో ఏడు రూపాయల చొప్పున రేషన్ బియ్యం కొని దానిని జహీరాబాద్‌లోని ఓ గోదాములో దాచి వుంచే వాడు. ఆ తరువాత ఇదే బియ్యాన్ని 30 రూపాయలకు కిలో చొప్పున అమ్ముతుంటా డు. ఈ బియ్యాన్ని మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందిన సమద్ బేగ్ అమీర్ బేగ్ (22) అనే మరో స్మగ్లర్ కొనేవాడు. ఇతను ఈ బియ్యాన్ని మహారాష్ట్రలో మరింత ఎక్కు వ ధరకు అమ్ము తుంటాడు. కాగా ఇమ్రాన్ కొన్ని రోజులుగా ఆయా ప్రాంతాల మురికి వాడల నుంచి 23వేల 500 కిలోల రేషన్ బియ్యాన్ని ఖరీదు చేశాడు. ఈ బియా ్యన్ని ఒక లారీలో లోడ్ చేసి జహీరాబాద్‌కు తరలిస్తుండగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్ నేతృత్వంలోని పోలీసు బృందం, పౌర సరఫరాల విభాగం అధికారులు గురువారం రాత్రి మలక్‌పేట్ వద్ద దాడిచేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఇద్దరు స్మగ్లర్లతో పాటు లారీలో లో డ్ చేసివున్న 23,500 కిలోల రేషన్ బియ్యం పట్టు బడింది. దీంతోపాటు నిందితులకు చెందిన రెండు సెల్‌ఫోన్లు కూడా స్వాధీనం చేసు కున్నారు. పట్టుబడ్డ రేషన్ బియ్యం విలువ పది లక్షల రూపాయలుగా తేలిందది. పట్టుబడ్డ రేషన్ బియ్యాన్ని నిందితులతో పాటు పౌర సరఫరాల విభాగం అధికారులకు అప్పగించారు.

## బంగాళాఖాతంలో వాయుగుండం!

### దసరాకు పెరగనున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** మరో మూడు రోజుల్లో బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడనుంది. ఇది ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం దిశగా ఈ నెల 22వ తేదీ నాటికి బలపడి తీవ్ర వాయుగుండంగా మారనుంది. అయితే దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌కు వర్ష సూచన ఉండగా, తెలంగాణలో మాత్రం ఇందుకు భిన్నంగా ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ నేపథ్యంలోనే తీవ్ర వాయుగుండం కారణంగా దసరాకు ఉష్ణోగ్రతలు పెరిగ ఛాన్స్ ఉందని వెల్లడించింది. కాగా తెలంగాణలో ఇప్పటికే వర్షాలు లేకపోగా వర్షా భావ పరిస్థితులు ఏర్పడి దాదాపు నెల రోజులు కావస్తోంది. అక్టోబరు నెలలో ఇప్పటి వరకూ సున్నా డిగ్రీల వర్షపాతం నమోదు కావడం ఇదే తొలిసారి. దీనికి తగినట్లుగా మధ్యాహ్నం ఎండలు, రాత్రి పూట చలితో రాష్ట్రంలో భిన్న వాతావరణం నెలకొననుందని అంచనా. నవంబరు వరకూ ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉండగా, అదే నెల 15వ తేదీ తర్వాత చలి పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. మరోపక్క రాష్ట్రంలోని ఉష్ణోగ్రతలు 4 నుండి 5 డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయి. గడచిన 24 గంటల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నమోదైన ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే ఆదిలాబాద్‌లో గరిష్ఠంగా 34.8 డిగ్రీలు, కనిష్ఠంగా 21 డిగ్రీలు, భద్రాచలంలో 35 డిగ్రీల నుండి 25 డిగ్రీలు, హాకీంపేట్‌లో 31.7 డిగ్రీల నుండి 20.4 డిగ్రీలు, దుండిగల్‌లో 32.5 డిగ్రీల నుండి 21.4 డిగ్రీలు, హన్మకొండలో 33.5 డిగ్రీల నుండి 22 డిగ్రీలు, హైదరాబాద్‌లో 33.1 డిగ్రీల నుండి 22.5 డిగ్రీలు, ఖమ్మంలో 35 డిగ్రీల నుండి 25 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 32.5 డిగ్రీల నుండి 22.6 డిగ్రీలు, మెదక్‌లో 33.6 డిగ్రీల నుండి 19.3 డిగ్రీలు, నల్లగొండలో 34 డిగ్రీల నుండి 22.8 డిగ్రీలు, నిజామాబాద్‌లో 33.9 డిగ్రీల నుండి 22.2 డిగ్రీలు, రామగుండంలో గరిష్ఠంగా 34 డిగ్రీల ఉష్ణోగ్రతలు, కనిష్ఠంగా 22.4 డిగ్రీలు నమోదయ్యాయి.

వార్త


రాజకీయాలను, నీతిని విడివిడిగా పరిగణించేవారు ఆ రెండింటిలో దేనినీ, ఎన్నటికీ అర్థం చేసుకోలేరు.

-రూసో

# ఆరాటమే కానీ పోరాటమేది?


మాదకద్రవ్యాల వ్యసనం వినాశానికి దారి తీస్తున్నదని దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని దశాబ్దాల కాలం నుండి పాలకులు పదేపదే చెబుతున్నా అంతకు రెట్టింపు స్థాయిలో విస్తరించిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఇటీవల కాలంలో ఈ వ్యసనం ఇరవైఏళ్ల లోపు పిల్లలపై తీవ్రప్రభావం చూపుతున్నది. మాదకద్రవ్యాల మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియని పరిస్థితుల్లో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతూ అవి కప్పిపుచ్చుకునేందుకు హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. ఇక్కడా, అక్కడా అనికాదు. ఇటు తెలంగాణలో, అటు ఆంధ్రప్రదేశ్‌లో కాకుండా దేశవ్యాప్తంగా ఆమాటకొస్తే ప్రపంచస్థాయిలో మాదకద్రవ్యాల ముఠాలు ప్రమాదకరంగా విస్తరిస్తున్నాయి. విదేశాల నుండి భారత్‌లోకి భారీఎత్తున మాదకద్రవ్యాలు దిగుమతి అవుతున్నాయని వాటిని నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పాలకులు పదేపదే చెబుతున్నారు. ముంబయిలో మొన్న ఆ మధ్య వెయ్యి కోట్ల రూపాయల విలువైన మాదకద్రవ్యాలను అధికారులు పట్టుకున్నారు. కొందరు వ్యక్తులను అరెస్టుచేశారు. హైదరాబాద్‌లో ఏకంగా వందకోట్ల రూపాయలకుపైగా విలువచేసే మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయి. నగరశివారులోని ఒక పారిశ్రామికప్రాంతంలో ఒక ల్యాబ్‌లో మాదకద్రవ్యాలను తయారు చేస్తున్న ముఠాను డైరెక్టరేట్ ఆఫ్‌రెవెన్యూ ఇంటెలిజెన్స్(డిఆర్‌ఐ) పట్టుకున్నారు. ఒక ప్రయోగశాలను అద్దెకు తీసుకొని నిందితుడు మాదకద్రవ్యాలను తయారుచేసి సరఫరా చేస్తున్నట్లు బయటపడింది. వాస్తవంగా 2017లోనే ఈ మాదకద్రవ్యాల కేసులోనే పట్టుబడి జైలుకు వెళ్లిన నిందితుడు శిక్ష అనుభవించిన తర్వాత అదే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు. మనదేశంలో పట్టుబడుతున్న ముఠాలకు విదేశాల్లోని బల్క్‌మాఫియాలతో సంబంధాలు ఉన్నట్లు అనేకసార్లు అధికారుల దర్యాప్తులో వెలుగుచూసింది. దేశవ్యాప్తంగానేకాదు ప్రపంచవ్యాప్తంగా ఈ వ్యాపారం విస్తరిస్తూనే ఉంది. అంతకంతకు పెరిగి సమాజాన్ని పట్టిపీడిస్తున్న మత్తుపదార్థాల వాడకం, వినియోగం ఆందోళన కలిగిస్తున్నది. మెక్సికో కేంద్రంగా రకరకాల మార్గాల్లో అన్ని దేశాల్లోకి ప్రవేశిస్తున్నది. యేటా కొకైన్,బ్రౌన్‌షుగర్ లాంటి మాదకద్రవ్యాలు దాదాపు పది, పదిహేనువందల టన్నుల వరకు ప్రపంచవ్యాప్తంగా సరఫరా అవుతున్నట్లు అనధికార అంచనాలను బట్టి తెలుస్తున్నది. గత పదేళ్లుగా ఎన్నోసార్లు కోట్లాది రూపాయల విలువైన మాదకద్రవ్యాలు పోలీసులకు పట్టుబడ్డాయి. ఇందులో కొందరి పెద్దల పేర్లు ప్రధానంగా సినీ ప్రముఖుల పేర్లు కూడా వెలుగుచూశాయి. ఇక మాదకద్రవ్యాల వ్యాపారంలో నైజీరియన్‌లు కీలకపాత్ర వహిస్తున్నట్లు పట్టుబడుతున్న కేసులే స్పష్టం చేస్తున్నాయి. జైలు శిక్ష అనుభవించి తిరిగి వచ్చిన వారు తిరిగి అదే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. చట్టాల్లో ఉన్న లోపాలను ఉపయోగించుకొని కేసుల నుంచి బయటపడుతున్నారు. అంతేకాదు అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. మరెన్నో కేసులు దర్యాప్తుల పేరుతో ఏళ్లతరబడి ఫైళ్లల్లో నిద్రపోతున్నాయి. మానవజాతిని ప్రధానంగా యువత భవిష్యత్‌ను అంధకారంలోకి నెడుతున్న ఈ రక్కసి విషయంలో నిర్లక్ష్యం వహించడం ఏమాత్రం సమంజసంకాదు. మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిశా లాంటి రాష్ట్రాలనుంచి కూడా పెద్దఎత్తున మాదకద్రవ్యాలు నగరానికి చేరుకుంటున్నాయి. ఇనుప స్తంభాల్లో గంజాయి నింపి బయటకు కన్పించకుండా నట్లు ,బోల్టులతో బిగించి ఆపైన వెల్డింగ్ చేసి ఒడిశానుంచి పాతబస్తీకి కోటి రూపాయలకుపైగా విలువైన 430కిలోల గంజాయిని రాచకొండ పోలీసులు తాజాగా గురువారం నాడు పట్టుకున్నారు. మొత్తం మీద ఈ మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. ముఖ్యంగా ఎనిమిది, తొమ్మిది తరగతులు చదువుతున్న బాలబాలికలను ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి ఈ మత్తులోకి దించుతున్నారంటే ఎంతవరకు వచ్చిందో ఊహించుకోవచ్చు. ఈ మత్తుకు అలవాటుపడిన పిల్లలను మాన్పించేందుకు ఆ తల్లిదండ్రులు పడుతున్న వ్యయప్రయసలు అన్నీఇన్నీకావు. అలా మాన్పించే ప్రయత్నంలో వారు పిల్లలను డాక్టరు దగ్గరకు తీసుకుపోకుండా ఉండలేరు. ఆ విషయం కాస్త పోలీసుల కంటపడితే ఎలాంటి కేసులు ఎదుర్కోవల్సివస్తుందనే భయంతో ఎంతటి మానసిక వేదనకు గురవుతున్నారో మాటల్లో చెప్పలేం. ఇక గంజాయి సాగు గూర్చి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదేమో. ఉత్తరాంధ్ర జిల్లాల్లో అటవీ ప్రాంతంలో గంజాయిసాగు విస్తరించిపోతున్నది. ఎకరాల కొద్దీ గంజాయి సాగుచేసి ఒక వ్యూహం ప్రకారం రవాణా చేసి నగరాలకు చేరుస్తున్నారు. నిన్నగాక మొన్న తెలంగాణలో దాదాపు వెయ్యి కిలోలకుపైగా గంజాయి పట్టుబడింది. ఇలా ప్రతిరోజూ ఏదోఒకచోట తెలుగు రాష్ట్రాల్లో ఈ గంజాయి పట్టుబడుతూనే ఉంది. ముఖ్యంగా మొన్న కరోనా సమయంలో మాదకద్రవ్యాల వ్యాపారం ఊహకందకుండా పెరిగిపోయింది. మాదకద్రవ్యాల మత్తు కారణంగా నేరాలు పెరిగిపోతున్నాయి. ప్రమాదాలు చోటుచేసుకోవడానికి కూడా ఇదొక కారణం. మానవజీవనంతో ఆటలాడుకుంటున్న ఈ మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలోచూపాల్సిన తరుణమిది. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా ఈ జాడ్యం యువతపై తీవ్ర ప్రభావం చూపి నేరప్రవృత్తి పెరిగి అరాచకం ప్రబలే ప్రమాదం ఉందనే విషయం కేంద్ర, రాష్ట్రాల పాలకులు ఎంత తొందరగా గ్రహిస్తే సమాజానికి అంత మేలు. అంతేకాదు వీటిని నిరోధించే విషయంలో బాధ్యతంతా పాలకులపై వదిలివేయకుండా స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, ప్రజాస్వామ్యవాదులు కలిసికట్టుగా కృషి చేయాల్సిన తరుణమిది.

ఒక కంటితో నిద్రపోతూ మరో కంటితో శత్రువులను కనిపెట్టి ఉండే ఎలుగుబంటిలా రాజు శత్రువులపట్ల ఎప్పుడూ జాగ్రత్తగా ఉండాలి.



శ్రీకృష్ణదేవరాయలు

ఏ విషయాన్నయినా అంకెలతో సమర్థించవచ్చు అంటాడు చతురతగల రాజనీతిజ్ఞుడు.



థామస్ కార్లైల్

## ప్రజావాక్కు



### పెరుగుతున్న ఫిర్యాదులు

తెలంగాణ రాష్ట్రంలో అక్టోబరు 9వ తేదీ నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. అప్పటి నుంచి పోలీసు అధికారులందరూ తనిఖీల్లో నిమగ్నమయ్యారు. అక్రమంగా నగదు, బంగారం మొదలైన వాటి తరలింపును అడ్డుకునేందుకు రాత్రిపగలు అనే తేడా లేకుండా ప్రతిరోజూ మూడు లేదా నాలుగు షిఫ్టుల్లో డ్యూటీలో ఉండి తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో పలు ప్రాంతాల్లో చెక్‌పోస్టులను ఏర్పాటుచేసి విస్తృతంగా తనిఖీలుచేపడుతున్నారు. కానిస్టేబుల్ అధికారి స్థాయి నుంచి మొదలు ఎస్సై, సీఐ, డిసిపి మొదలైన అధికారులందరూ చెకింగ్ పనుల్లో ఉండడం వల్ల పోలీసు స్టేషన్లలోఅధికారులెవ్వరూ అందుబాటులో ఉండడంలేదు. అందువల్ల ఫిర్యాదుల కోసం స్టేషన్‌కి వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కేవలం టైప్ రైటర్‌లు తప్ప మిగితా సిబ్బంది ఎవరూ ఉండకపోవడంతో పోలీసు స్టేషన్లన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. అందువల్ల బాధితుల ఫిర్యాదులను స్వీకరించి వాటిని నమోదుచేసివిచారణ జరిపే అధికారులే కరవయ్యారు. కావునతగినసిబ్బంది స్టేషన్‌లో ఉండేవిధంగాచర్యలు చేపట్టాలి.

-శ్రావన్ కూరపాటి, హైదరాబాద్

### పాతపెన్షన్ విధానానికే ఓటు

మెరుగైన పెన్షన్ విధానం కోసం సిపిఎస్ వద్దని ఒపిఎస్ అమలు చేయాలని దేశంలోనూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ ఉద్యోగులు,ఉపాధ్యాయులు పోరాటాన్నికొనసాగిస్తున్నారు. ఉద్యోగ విరమణ అనంతరం గౌరవప్రదమైన జీవితం కోసం పాతపెన్షన్ విధానంకావాలని ఉద్యోగులు,ఉపాధ్యాయులుడిమాండ్ చేస్తుండగాఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం మాత్రం పాతపెన్షన్ విధానం అమలు చేయడం వీలుకాదని చెబుతోంది. ఎన్నికల ముందు సిపిఎస్ రద్దుచేస్తామని ఇచ్చిన హామీని పక్కనపెట్టారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఒపిఎస్ అమలు చేస్తామన్న పార్టీకే రానున్న ఎన్నికల్లో ఓటు వేయాలని ఉద్యోగ,ఉపాధ్యాయసంఘాలు పిలుపునిస్తున్నాయి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### ఆరోగ్య స్కీమ్ అమలు చేయండి

ఎపి ఆదర్శ పాఠశాలల సిబ్బందికి ఆరోగ్యస్కీమ్ వర్తింప చేయాలి. అత్యవసర పరిస్థితుల్లో హెల్త్‌కార్డులు అవసరం ఏర్పడుతుంది. హెల్త్‌కార్డులజారీపైప్రీమియం చెల్లింపు ప్రక్రియ ప్రారంభించాలి. ప్రభుత్వ ఉద్యోగులందరికీ వర్తింప చేసే ఇతర స్కీముల్లాగే ఆదర్శ పాఠశాలల సిబ్బందికి కూడా అన్ని స్కీములు వర్తింప చేయాలి.

-పి.రాజు, శ్రీకాకుళం జిల్లా

### ఆహార భద్రత తనిఖీ చేపట్టాలి

నిత్యవసర సరుకులు, వస్తు సామాగ్రిని జనం, ప్రతి ఒక్కరూ వారి అవసరాలకు తగ్గట్టు కొనగోలు చేస్తారు. అది సాధారణ రోజుల్లో కంటే పండుగలు, పర్వదినాల్లో ఎక్కువగా కొంటారు. వాటికోసం చిన్నకిరాణా దుకాణాలు,పెద్ద సూపర్ మార్కెట్లలోకి వెళ్తారు. అయితే దసరా సమీపిస్తున్న వేళ వీటి వినియోగం పెరుగుతుంది. అది దృష్టిలో ఉంచుకొని వాటి వినియోగ తేదీ చూసుకోవాలి. ఎందుకంటే కొన్ని కిరాణాలు, సూపర్ మార్కెట్లలో కాలం చెల్లిన వస్తువు,సామాగ్రి అమ్మే అవకాశం ఉంటుంది. అదేవిధంగారాష్ట్రం జిహెచ్‌ఎంసిలో ఆహార భద్రత అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టాలి. వినియోగదారుల నాణ్యతగల వస్తు సామాగ్రి అందేలా చూడాలి.

-తలారి గణేష్, యదాద్రి జిల్లా

### అయోమయంలో గ్రూప్-1 అభ్యర్థులు

ఒకవైపు టీయస్‌పియస్సి నిర్వాకంమరోవైపు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గ్రూప్-1 అభ్యర్థులు అయోమయంలో పడ్డారు. గత యేడాది అక్టోబర్ 16న, జూన్ నెల 11న నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షలు వరుసగా రద్దు కావడంతో భవిష్యత్తు ప్రణాళిక తెలియక గ్రూప్ 1 అభ్యర్థులు గందరగోళానికి గురవుతున్నారు. రెండవసారి నిర్వహించిన పరీక్షని సైతం హైకోర్టు రద్దుచేసి నెలరోజులైనప్పటికీ బోర్డుఇప్పటివరకు ఎలాంటి అప్పీలుకి వెళ్లలేకపోయింది. నిబంధనల ప్రకారం హైకోర్టు తీర్పు నచ్చకపోతే బోర్డు సుప్రీంకోర్టులో అప్పీల్ చేయాలి లేదా కోర్టు తీర్పు శిరసా వహించాల్సి ఉంటుంది. బోర్డు నిర్వాకానికి తోడుగా ప్రభుత్వ నిర్లక్ష్యం కూడా అభ్యర్థుల పాలిట శాపంగా మారింది. తాజాగా రాష్ట్రంలో ప్రవళిక ఆత్మహత్య ఘటన నిరుద్యోగ వర్గాల్లో ఆవేదనతోపాటు ఆందోళన సృష్టించింది. పైగా ప్రవళిక మృతిని ప్రభుత్వం పక్కదారి పట్టించే ప్రయత్నం చేయడం శోచనీయం. ఇప్పటికైనా బోర్డు ప్రక్షాళన లేదా రద్దుపై ప్రభుత్వం ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

### ఎన్నికల్లో కొత్త నిబంధనలు తేవాలి

రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల్లో మద్యం, డబ్బు, పంపిణీ జరగకుండా ఎలక్షన్ కమిషన్ కఠిన చర్యలు తీసుకోవాలి. ఎలక్షన్‌కోడ్ అమలులో ఉన్నన్నిరోజులు మద్యం, అమ్మకాలు జరగకుండా రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాలు బంద్ చేయాలి. గతంలో ఎన్నికల సమయంలో నకిలీమద్యం తాగి అనేకమంది పేదప్రజలు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే మద్యం, డబ్బు, పంపిణీ జరగకుండాకొత్త నిబంధనలు అమలులోకి తేవాలి.

-రంగు శశిగౌడ్, సిద్ధిపేట జిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# వినండి భక్తుల గోడు.. కనండి దేవుళ్ల బాధ

దామెర్ల సాయిబాబ

భారతీయ సంస్కృతికి మారుపేరుగా భక్తివిశ్వాసాలకు నిలయాలుగా ప్రజాదరణ పొంది ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొందిన దేవాలయాలు నేడు దీనావస్థకు చేరుకుంటున్నాయి. అన్నీవున్నా అల్లుడినోట్లో శని అన్నట్లు వేలాది కోట్ల రూపాయల ఆస్తిపాస్తులున్నా నిత్యపూజలకు కూడా నోచుకోలేక, కనీసం దీపం పెట్టే దిక్కులేక కళావిహీనంగా ఎన్నో దేవాలయాలు మిగిలిపోతున్నాయి. దీనావస్థకు చేరుకుంటున్నాయి. రాజకీయాల అవసరాల కోసం దేవుడిని, దేవాలయాలను, దైవభక్తిని దుర్వినియోగం చేసే దుష్టసంప్రదాయం ఆరంభమైనప్పటి నుంచి దేవాలయ వ్యవస్థ పతనం ప్రారంభమైందనే చెప్పొచ్చు. పవిత్రమైన హిందూదేవాలయ వ్యవస్థలో రాజకీయ జోక్యం పెరిగిపోతున్నకొద్దీ దేవుళ్లకు,భక్తులకు కష్టాలు పెరిగిపోతున్నాయి. ఎన్నోసార్లు ఈవిషయంలో హిందూ ధర్మాచార్యుల సభ ఆందోళన వ్యక్తం చేసింది. దేవాలయాలకు వచ్చే ఆదాయం దైవప్రచారానికి, ధార్మిక కార్యక్రమాలకు మాత్రమే ఉపయోగించాలని పలువురు పీఠాధిపతులు,మఠాధిపతులు ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశారు. దేవాలయ ఆస్తులను కాపాడేందుకు ఒక ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందని కూడా గతంలో పెద్దలు పిలుపునిచ్చారు. కానీ ఎవరు ఎంత అరిచి గీపెట్టినా, ఎన్ని హెచ్చరికలు చేసినా దేవాలయాల ఆస్తుల ఆక్రమణలు, దుర్వినియోగాన్ని నివారించలేకపోతున్నాయి. మరొక పక్క విఐపి సంస్కృతి పెరిగిపోతుండడంతో భక్తులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. 'ఒర్లి ఒర్లి వారుపోతారు వండుక తిని మనంపోదాం అన్నట్లుగా ఉంది పరిస్థితి. గతంలో ఎన్నో విదేశీ దాడులను ఎదుర్కొని, మరెన్నో ఆటుపోట్లను తట్టుకున్న దేవుళ్లు ఇప్పుడు స్వజనుల దోపిడీలను, దుర్మార్గాలను నివారించలేకపోతున్నారేమోననిపిస్తున్నది. రెండు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు ముప్పైఆరువేలకుపైగా దేవాలయాలు ఉంటే అందులో పది శాతం దేవుళ్లు కూడా నిత్యపూజలు అందుకోలేకపోతున్నారని చెప్పొచ్చు. ఆస్తులు స్వాహా చేయడంతోపాటు వందలాది సంవత్సరాల చరిత్ర కలిగిన అపూర్వ శిల్పకళాఖండాలు ఉన్నదేవాలయ ప్రాంగణాల్లోని విగ్రహాలను పెకిలించుకుపోతున్నారు. గుప్తనిధుల కోసం మరొక పక్క తవ్వకాలు జరిగిపోతున్నాయి. ఈ ముఠాలు అప్పుడప్పుడు పోలీసులకు పట్టుబడుతున్నా అంతంత మాత్రంగానే చర్యలు తీసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా దేవుళ్లను, దేవుళ్ల ఆస్తులను పరిరక్షించాల్సిన అధికారగణం అంతగా పట్టించుకోకపోవడం బాధాకరం. ఇప్పటికీ దేవాలయాల భూములెన్ని? ఎవరి ఆధీనంలో ఉన్నాయి? వాటిపై రావాల్సిన ఆదాయం ఎంత? ఎంత వస్తున్నది? తదితరవివరాలు దేవాదాయశాఖ వద్ద స్పష్టంగా లేవని చెప్పొచ్చు. తెలిసినా బయట పెట్టరు. తెప్పిస్తున్నాం,పరిశీలిస్తున్నాం, తయారు చేస్తున్నామంటూ నెలలు కాదు సంవత్సరాల కొద్దీ కాలం గడుపుతున్నారు. గతంలో ఈ భూముల రికార్డులు ఎంతో పకడ్బందీగా నిర్వహించేవారు. వాటిపై వస్తున్న ఆదాయమెంత? ఎంత ఖర్చుపెడుతున్నారు? తదితర వివరాలు రికార్డు చేయడమే కాక జమాబందీ రూపంలో తనిఖీలు చేసేవారు. ఇప్పుడు రికార్డులు రాస్తున్నారేమోకానీ అవి ఏమేరకు వాస్తవమనేది ప్రశ్నార్థకమే. వందలాది ఎకరాల భూములున్న దేవాలయాల్లోని దేవుళ్లకు నిత్యపూజలు జరగడం లేదంటే ఏమనుకోవాలి? అంతేకాదు పట్టణాలు, నగరాల్లో లక్షలాది విలువ కలిగిన ఆస్తులు ఉన్న దేవుళ్లకు వస్తున్న ఆదాయాన్ని పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగుచూస్తాయి. ఎకరాకు బస్తా, రెండు బస్తాలు కౌలు ఇచ్చే సంప్రదాయం,అలాగే నగరాల్లోని భవనాలకు వందల్లోనే కిరాయిలు చెల్లిస్తున్న సంప్రదాయం నేటికీ కొనసాగుతున్నదంటే పరిస్థితి అర్థంచేసుకోవచ్చు. వాస్తవంగా గత దశాబ్దంగా భూముల విలువలు విపరీతంగా పెరిగిపోయాయి. వాటి ఆదాయం కూడా అంతకు రెట్టింపులో ఉంది. వాస్తవంగా భూముల రికార్డులకు సంబంధించి నిజాం కాలంలోనే ఒక నిర్దిష్టపద్ధతిలో నమోదు చేసేవారు. తెలంగాణాకు సంబంధించి హైదరాబాద్ రెగ్యులేషన్ కింద 1349 ఫస్లీ నుంచి తెలంగాణలోని మొత్తం దేవాలయాల భూముల రికార్డులు, వాటిపై వస్తున్న ఆదాయం తదితర వివరాలన్నీ నమోదు చేసేవారు. ఆదాయం, ఖర్చులకు సంబంధించి

**ఒక్క మాట**

కూడా ఆర్డీఓ స్థాయి అధికారితో జమాబందీ పేరుతో పరిశీలించేవారు. ఏమాత్రం దేవుని సొమ్ము భోంచేసినట్లు తేలినా శిక్షలు తీవ్రంగా ఉండేవి. అప్పుడు అటు ఆంధ్రప్రదేశ్‌లో మద్రాస్ యాక్ట్ అమలులో ఉండేది. ఆంధ్రప్రదేశ్ అవతరణ అనంతరం పాత చట్టాన్నే అమలుచేశారు. 1966లో పి.వి నరసింహారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 17/66చట్టం ద్వారా తెలంగాణ, ఆంధ్ర దేవాదాయ శాఖలను కలిపివేశారు. మొత్తం ఆ దేవాలయాల భూములకు సంబంధించి ఆనాటి ప్రభుత్వం వద్ద స్పష్టమైన రికార్డులు ఉండేవి. కానీ రానురాను భూములు అన్యాక్రాంతంకావడం, ఆక్రమణలు పెరిగిపోవడం, దీనికితోడు సంక్షేమం పేరుతో వివిధ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇష్టానుసారంగా దేవుళ్ల భూములను కేటాయించడంతో పరిస్థితి అదుపుతప్పింది. ఇకపోతే భక్తులు సమర్పించుకునే కోట్లాది రూపాయల కానుకలు కొన్నిచోట్ల పక్కదారి పడుతున్నాయి. దేవుళ్ల హుండీలకు కూడా కన్నం పెడుతున్నారు. ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్న తిరుమల తిరుపతి వెంకన్న కూడా ఈ అవినీతిపరుల నుంచి తప్పించుకోలేకపోతున్నారు. పేరుకే అది స్వతంత్ర సంస్థ. వాస్తవంగా అధికారంలో ఉన్న నాయకులు ఏది ఆదేశిస్తే అది జరగాల్సిందే. అధికారులతో, రాజకీయ నేతలతో ఇలాంటి ప్రమాదం ఉంటుందని దేవుళ్లను, దేవుళ్ల ఆస్తులను కాపాడేందుకు అలాగే భక్తులు సమర్పించుకునే ప్రతిపైసా సద్వినియోగం చేసేందుకు ఎంతో ముందుచూపుతో పెద్దలు ధర్మకర్తల వ్యవస్థను ఏనాడో ఏర్పాటు చేశారు. ఎలాంటి జీతభత్యాలు, లాభాపేక్ష లేకుండా దేవుని సేవలో తరించిపోవాలని ఆశయాలు ఉన్నవారిని, భూవిరాళం సమర్పించుకున్నవారిని ధర్మకర్తలుగా నియమించేవారు. వారెంతో నీతినియమాలతో, నియమ నిష్టలతో, భక్తి విశ్వాసాలతో,సత్ప్రవర్తనతో ప్రజలకు ఎంతో ఆదర్శంగా, అనుకరణీయంగా ఉండేవారు. కానీ పంచాయతీరాజ్ వ్యవస్థ వచ్చిన తర్వాత గ్రామ రాజకీయాలు చోటుచేసుకోవడంతో ఆ ప్రభావం దేవాదాయ వ్యవస్థపైకూడా పడింది. ధర్మకర్తల మండళ్లు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారిపోయాయి. వ్యక్తిగత గుణాలు, దైవచింతన వంటి ఉత్తమ గుణాలను పరిగణనలోకి తీసుకోకుండా తమ అనుయాయులను,పార్టీ కార్యకర్తలను, ఎన్నికల్లో నిలబడి ప్రజలచే తిరస్కరించబడినవారిని ధర్మకర్తల మండలిలో నింపడమే పనిగా నిర్ణయాలు తీసుకోవడం ప్రారంభించినప్పటి నుండిఆలయ వ్యవస్థ భ్రష్టుపట్టిందని చెప్పకతప్పదు. పేర్లురాసి ఇబ్బంది పెట్టడం ఎందుకుకానీ క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నవారిని, జైలుకు పోయివచ్చినవారిని ధర్మకర్తల మండలిలో నియమిస్తున్నారంటే అర్థంచేసుకోవచ్చు. ఉత్తరాంధ్రలో ప్రసిద్ధిగాంచిన సింహాచలఅప్పన్న దేవాలయానికి చెందిన వేలాది ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయి. భద్రాచలం రామయ్యకు కూడా ఈ బాధలు తప్పలేదు. వందలాది ఎకరాలున్నా, వాటిద్వారా వస్తున్న ఆదాయం మాత్రం అంతంత మాత్రమే. ఇక్కడా అక్కడా అనికాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూవేలాది ఎకరాల దేవుళ్ల భూములు అన్యాక్రాంతమయ్యాయి. తెలంగాణలో 87వేల230 ఎకరాల దేవాలయ ఆస్తులుంటే 13వేల ఎకరాలకు పైగా అన్యాక్రాంతమైనట్లు రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఈ భూములను స్వాధీనం చేసుకోవాలని ట్రిబ్యునళ్ల తీర్పు ఇచ్చినాఅమలుకు నోచుకోవడం లేదు. ఈ ఆక్రమణలకు అడ్డుకట్టవేసి దేవాలయాలకు ఆ భూములు అప్పగించి, విఐపిలపై చూపే శ్రద్ధలో పదోవంతు సాధారణ భక్తు లపై చూపితే అటుదేవుళ్లకు ఇటు భక్తులకు ఎంతో సేవ చేసినవార వుతారు. అంతేకాదు ధర్మకర్తలను నియమించేటప్పుడు వ్యక్తిగత ప్రవర్తన, సేవ ధర్మనిరతిని పరిగణనలోకి తీసుకోవాలి. దేవాలయాల ఆస్తులను పరిరక్షించే ఉద్యోగంలో భాగస్వాములవుదామనుకున్న విశ్వాసం ఉన్నవారిని ధర్మకర్తలుగా నియమిస్తే కొంతవరకైనా ఆస్తులకు రక్షణ ఏర్పడుతుంది. భక్తులకూ విశ్వాసం పెరుగుతుంది. ఇదే పరిస్థితి కొనసాగితే ఈ నిర్వాకం చూసి తాము భక్తితో సమర్పించుకుంటున్న కానుకలు సద్వినియోగం కావడంలేదని ప్రజలు విశ్వసిస్తే పరిస్థితి ఎటువైపు దారితీస్తుందో పాలకపెద్దలు ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించాలి. ●

# పెద్ద పార్టీలకు చోటులేని చిన్న రాష్ట్రం

డాక్టర్ తిరునవారి శేషు

సెవెన్ సిస్టర్స్ ఆఫ్ ఈస్టన్ ఇండియాలో భారతీయ జనతాపార్టీ అధికారంలోలేని ఏకైక రాష్ట్రం మిజోరం. కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న మిజో నేషనల్‌ఫ్రంట్ మాత్రం ఎన్డీయే భాగస్వామ్య పక్షంగానే కొనసాగుతుంది. 11లక్షల జనాభాతో ఎనిమిది లక్షల ఓటర్లు ఉన్న మిజోరం శాసన సభకు నవంబర్ 7న ఎన్నికలు జరగబోతున్నాయి. 94.4 శాతం షెడ్యూల్డ్ తెగలు ఉన్న ఈరాష్ట్రంలో 90 శాతానికి మించి అక్షరాస్యత ఉంటుంది. క్రిస్టియన్ ఓట్లే పార్టీల గెలుపు ఓటమిలో కీలకంగా ఉంటాయి. అలాగే మయన్మార్ శరణార్థుల సమస్య మాదకద్రవ్యాల సరఫరా మణిపూర్ అల్లర్లు ఎన్నికలలో ప్రధాన అంశాలుగా నిలవబోతున్నాయి. 40శాసనసభ స్థానాలు ఉన్న మిజోరం రాష్ట్ర శాసనసభకు జరిగే ఎన్నికలలో అధికార మిజో నేషనల్ ఫ్రంట్ ప్రతిపక్ష జోరామ్ పీపుల్స్ మూమెంట్‌కాంగ్రెస్, బిజెపిలు పోటీపడుతున్నాయి. కానీ ప్రధాన పోటీమాత్రం స్థానిక పార్టీలైన మిజోనేషనల్ ఫ్రంట్ జెడిపిఎమ్ మధ్యనే ఉండబోతుంది. జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్ పార్టీలు చిన్న రాష్ట్రమైన మిజోరంలో నామమాత్రంగానే మిగిలే అవకాశాలు కనిపిస్తున్నాయి. పాలక ఎంఎన్‌ఎఫ్, ఎన్డీయే భాగస్వామ్య పక్షమైనప్పటికీ నాలుగు పార్టీలు విడివిడిగా అన్ని స్థానాలకు పోటీ చేస్తుండడం విశేషం. రాష్ట్రం ఏర్పాటైన తర్వాత 1989 నుండి ప్రతి రెండు పర్యాయాలకు ఒకసారి మిజోరంలో ప్రభుత్వం మారిపోతుంది. మిజోరంతోపాటు తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ లాంటి మరొక నాలుగు రాష్ట్రా లకు ఎన్నికలు జరగబోతున్న జాతీయ పార్టీలైన కాంగ్రెస్‌కి బిజెపికి మిజోరంపై పెద్దగా ఆశలు లేవు. జోరామ్ తంగా నాయకత్వంలోని మిజో నేషనల్ ఫ్రంట్ 1998లో మొదటిసారి మిజోరంలో అధికారంలోకివచ్చినతర్వాత బలమైన పార్టీగా ఎదగటమేకాదు. ఇప్పటికే మూడు పర్యాయాలు అధికారాన్ని చేజిక్కించుకొని నాలుగోసారి కూడా అధికారంలోకి రావడానికి ప్రయత్నాలు చేస్తుంది. 2018 శాసనసభ ఎన్నికలలో 38 శాతం ఓట్లతో 26శాసనసభ స్థానాలలో గెలిచి అధికారంలోకి వచ్చిన మిజో నేషనల్ ఫ్రంట్ మరొకసారి అధికారాన్ని చేజిక్కించుకునే సూచనలే కనిపిస్తున్నాయి. మిజోరం శాసనసభ ఎన్నికలలో జాతీయ పార్టీలైన కాంగ్రెస్,బిజెపిల ప్రభావం నామమాత్రంగానే కనపడుతుంది. కాంగ్రెస్ నాయకుడైన లాల్ తన్హావాల మిజోరంకి 22సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వ్యవహరించినా 2018శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ 5 శాసనసభస్థానాలలో గెలిచిఘోరమైన ఓటమిపాలైన దరిమిలారాబోయే శాసనసభ ఎన్నికలలో కూడా పుంజుకునే అవకాశం కనిపించడం లేదు. ఇటీవల రాష్ట్రంలో పర్యటించిన రాహుల్‌గాంధీ పర్యటనకి మంచి స్పందన వచ్చినా అది ఎంతవరకు కాంగ్రెస్ గెలుపుకి సహకరిస్తుందనేది సందేహామే. ఇక మిజోరంలో బిజెపి ఒకే శాసనసభ స్థానాన్ని కలిగి ఉంది. మణిపూర్ అల్లర్ల నేపథ్యంలో బిజెపి ఈసారి కూడా మిజోరంలో పెద్దగాప్రభావం చూపించలేకపోవచ్చు. కానీ స్థానిక పార్టీలైన ఎంఎన్‌ఎఫ్, జెడిపిఎం ఎవరు గెలిచినా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలుగానే కొనసాగే అవకాశం ఉండటం కొంతమేరకు బిజెపికి రాజకీయంగా కలిసి వచ్చే అంశమే. మిజోరం శాసనసభ ఎన్నికలలో స్థానిక పార్టీలైన పాలక ఎంఎన్‌ఎఫ్ ప్రతిపక్ష జెడిపిఎమ్‌ల మధ్యనే ప్రధాన పోటీ జరగబోతుంది. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపిలు శాసన సభ ఎన్నికలలో నామమాత్రంగా మిగలబోతున్నాయి. ●

# ఆనాడే అమర పోలీసులకు నివాళులు



రావులపాటి సీతారాంరావు

పంతొమ్మిది వందల యాభై తొమ్మిది సంవత్సరం అక్టోబరు 21 నాడు అక్సాయ్‌చిన్ దగ్గర (లడక్ ప్రాంతం) చైనీయుల కాల్పులకు బలైన పదిమంది సిఆర్‌పియఫ్ కానిస్టేబుళ్ల స్మృతి చిహ్నంగా అమర పోలీసుల సంస్మరణ దినోత్సవాన్ని పాటిస్తున్నాం. ప్రతి రాష్ట్రంలో, కేంద్ర పాలిత ప్రాంతాలలో అక్టోబరు 21 పోలీసుల త్యాగాలకు నివాళులర్పించే దినంగా అప్పటి నుంచి గుర్తింపబడుతున్నది. కేవలం ఆనవాయితీ కార్యక్రమంగా కాకుండా నిజమైన నివాళులు ప్రజలందరూ అర్పించాలని పోలీసులు కోరుకోవడంలో తప్పులేదు. అయితే ప్రజలు పోలీసుల సేవలను అరకొరగా లెక్కిస్తూ వారి త్యాగాలను సరైన రీతిలో గుర్తించకపోవడం దురదృష్టకరం. పోలీసులు విధినిర్వహణలో తాము ఒక కార్యక్రమంగా ఈ సంస్మరణ దినాన్ని పాటిస్తున్నారు గాని ప్రజలను భాగస్వాములుగా చేయలేకపోతున్నారు. దానికి కారణాలున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా పోలీసులు మనలోంచి వచ్చిన వారేగా మరి మన పోలీసులుగా మనసా వాచా ఎందుకు సొంతం చేసుకోలేకపోతున్నాం? ఈ విషయాన్ని ఆలోచించినప్పుడల్లా అటు రాజకీయనాయకులూ, ఇటు ప్రజలూ నిత్యం కారణంగానో, అకారణంగానో విమర్శించడం స్వతంత్ర భారతదేశంలోని పోలీసుల నైతికతను దెబ్బతీసింది. వల్లభాయ్ పటేల్ లాంటి గొప్ప హోంమినిస్టర్ కొన్నేళ్లు ఉన్నట్లయితే మన పోలీసులకు దేశంలో సముచిత స్థానంతోపాటు దిశాదశా ఏర్పడి ఉండేది. రక్షణ-వ్యక్తికీ, సమాజానికి అవసరం. అందుకే పోలీసులను రక్షకభటులుగా పిలుస్తున్నారు. నేరపరిశోధన, నిరోధన పోలీసులవిధి. శాంతి భద్రతల పరిరక్షణ వృత్తిలో మరో ముఖ్యవిధి. బందోబస్తు, వి.ఐ.పి డ్యూటీలతోపాటు అనేక రకాల పనులు పోలీసులకు ఒప్ప చెప్పడంవల్ల అసలు విధులను వారు నెరవేర్చలేని పరిస్థితి క్రమంగాఏర్పడింది. సెక్యూరిటీ పేరుతో పోలీసులు గన్‌మాన్‌ల రూపంలో రాజకీయ నాయకులతోపాటు ఇతర ముఖ్య నాయకులకు అంతరంగిక సేవకులుగా మారిపోయారు. గౌరవప్రదమైన బాధ్యత నుంచి దాదాపు ప్రైవేట్ సేవకులుగా ప్రజలు పన్నుల రూపంలో ఇచ్చిన డబ్బుల్లోంచి ప్రభుత్వపరంగా జీతాలు పొందుతూ స్వరూప స్వభావాలనే మార్చేసుకున్నారు. ఈ తరహా డ్యూటీల్లోంచి పాలకులు, పోలీసులకు విముక్తి కల్పించినప్పుడే పోలీసుల యూనిఫాంకు రంగూ దర్పం అబ్బుతుంది. సమాజ రక్షణకే పోలీసులను వాడుకోవాలి. వ్యక్తిగత రక్షణలకు స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్, నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ లాంటి ప్రత్యేక దళాలను ప్రభుత్వాలు ఏర్పరుచుకోక తప్పదు. ఆర్మీ బార్డర్ అవతల దేశ భద్రతకు వినియోగించబడుతుంది. పోలీసులు దేశంలో ప్రజల ఆస్తులను, ప్రాణాలను, రక్షించడానికి నియమించబడిన వ్యవస్థ. ఆర్మీకి శత్రువులు ఎవరో తెలుసు! పోలీసులకు ప్రజలే అప్పుడప్పుడు తాత్కాలికంగా శత్రుస్థానాన్ని ఆక్రమిస్తారు. అందుకనే పోలీసు వృత్తి సున్నితం కఠినం కూడా!. ఈ మధ్యకాలంలో ఆర్మీలో కంటే పోలీసుల్లోనే ప్రాణనష్టం ఎక్కువగా ఉండటానికి కారణం మతకల్లోలాలు,తీవ్రవాదం, ప్రాంతీయ వాదం, ఉగ్రవాదం లాంటి సమస్యలు ఏర్పడుతుండడం వల్లనే! డ్యూటీలో ప్రాణాలు కోల్పోతున్న పోలీసుల త్యాగనిరతని గుర్తించడానికే ఈ సంస్మరణ దినోత్సవం చేసుకోవడం జరుగుతున్నది. అయితే పోలీసులు చట్టానికి బద్ధులుగాఉండి వృత్తిని నిర్వర్తించాలి. అంతేగాదు రాజ్యాంగానికి జవాబుదారీగా ఉండాలి. అనేక కారణాల వల్ల పోలీసులు ఆవిధంగా ప్రస్తుతం ఉండలేకపోవడం కలవరపర్చే సమస్యగా భావించకతప్పదు. అనేక సంస్కరణలు, ప్రభుత్వాలు పోలీసులలో తెచ్చేందుకు కమిటీలు వేశాయి. కానీ




నేడు అమర పోలీసు సంస్మరణ దినోత్సవం

వారిచ్చిన మార్గదర్శకాలు చాలా తక్కువగా కార్యరూపం దాల్చాయి. పోలీసులకు కావల్సింది నైతికస్థైర్యం, చట్టానికి బాధ్యులుగా వ్యవహరిస్తున్నప్పుడు ప్రోత్సహించే పాలకులు, గౌరవ ప్రదమైన జీతభత్యాలు, మార్పుకు అనుగుణంగా శిక్షణ,మానవత్వం కోల్పోని పనితీరు, వ్యవహారశైలి, వారి కుటుంబాల కనీస సౌకర్యాల పట్ల శ్రద్ధ, ఆరోగ్య రక్షణ లాంటివి చాలు. కానీ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పోలీసు వ్యవస్థకు ఇవి అరకొరస్థాయిలోనే లభ్యపడ్డాయి. జవహర్‌లాల్ నెహ్రూ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు వారి పార్టీకి సంబంధించిన పెద్దనాయకుడి కొడుకు ఒక చిన్న ట్రాఫిక్ సమస్యలో ఇరుక్కున్నప్పుడు ప్రధాన మంత్రి జోక్యాన్ని ఈ విషయంలో అభ్యర్థించినప్పుడు 'అది హోంమినిస్టర్ పరిధిలోనిది- ఆయనకు నేను చెప్పను- నువ్వు కూడా అడగొద్దు అని సలహా ఇచ్చి పోలీసులు చట్టానికి బాధ్యులు,చట్టపరిధిలో పనిచేయకపోతే మూల్యం చెల్లించక తప్పదు అని చెప్పారట! అలాంటి పాలకులు ఈ రోజుల్లో ఉంటారనుకోవడం యుగధర్మం కాదని కలలు కనటమే. కొన్ని సంవత్సరాల క్రితం ఒక మంత్రిగారిని కలిసిన తర్వాత పోలీసు అధికారి ఇంటికి అదే మంత్రి రావడం ఆ అధికారికి ఆశ్చర్యం కలిగించింది. వచ్చిన పని తెలుసుకున్న తర్వాత ఆశ్చర్యం లోంచి తేరుకోలేని పరిస్థితి. ఇంతకూ ఆ మనిస్టరుగారు చెప్పిందేమిటంటే 'మీరు పోలీసు అధికారిగా నన్ను చూడటానికి వసతి గృహానికి వచ్చారు- అది నా హోదాకు సంబంధించినది. నేనిప్పుడు నా వ్యక్తిగత పనికోసం పిటిషన్ ఇవ్వడానికి మీ నివాసానికి వచ్చాను. న్యాయమనిపిస్తే చేయమని అర్థిస్తున్నాను అని! ఆ రోజులు వేరు. ఈరోజులు వేరు అని అనుకోవడం తప్పు! ఆ మనుషులు వేరు ఈ మనుషులు వేరు అనిఅనుకోవాలి. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా సంస్కరణలను గురించి విశ్లేషించుకోక తప్పదు. పోలీసు వృత్తి 'హైరార్కీ' మీద ఆధారపడి ఉంది. పోలీసుశాఖ అధినేతను మాత్రమే అన్నిటికీ బాధ్యుడిగా ప్రభుత్వాలు చేయాలి. అంతేగాని కింద ర్యాంకుల వారిని దగ్గరకు తీసి ఆటబొమ్మలుగా చేసి స్వలాభం కోసం పోలీసువృత్తిని భ్రష్టుపట్టించకూడదు! పాతరోజుల్లో ఒక ముఖ్యమంత్రి ఒకసారి అర్జెంటు పనిఉందని అప్పటి డి.జి.పిని పిలిచి ఆ సంగతి మర్చిపోయి వేరే పనిలో నిమగ్నమై ఉన్నతరుణంలో చాలాసేపు వెయిట్ చేసిన ఆ అధికారి ముఖ్యమంత్రి గారికి చెప్పండి వారు అర్జెంట్ అని పిలిచారు. బహుశా ఆపని అర్జెంట్ దశను దాటినట్లుంది. నా అవసరం లేనట్లుంది. కానీ మరింత అర్జెంటు పని నా కోసం వెయిట్ చేస్తున్నది. ఆ పని చూసుకొని వస్తాను'అని జారుకున్నారట! ఆ రోజుల్లో మర్యాదనూ, తెగువనూ అధికారులు సమపాళ్లలో మేళవించే చతురతను ప్రదర్శించేవారు. పోలీసుల పని పాలకులు చేయకూడదు. అప్పుడే పోలీసులను నిలదీసే హక్కు పాలకులకు ఉంటుంది. ప్రజలకు పోలీసు వృత్తిపరంగా అప్పుడే దగ్గరయి 'ప్రజాపోలీసు'గా మారుతాడు. పోలీసు యూనిఫాం దర్పాన్ని ఇవ్వాలి కానీ అహాన్ని ఇవ్వకూడదు. ప్రజలను శిక్షించడం కాదు చట్టానికి అప్పచెప్పటం వరకే తమ బాధ్యత అనుకున్న నాడు పోలీసులు వృత్తిపరంగా గౌరవించబడుతారు. కొందరు పోలీసులు సమర్థించలేని, చట్టాన్ని ఉల్లంఘించే పనులుచేసి ప్రజల ఆగ్రహానికి గురవుతారు. ఆధారాలు లేకుండానే అరెస్టులు చేయడం,అరెస్టు అత్యవసరమైనప్పుడు అలసత్వం ప్రదర్శించడం, ప్రజలు సహించరు. నేరం, చట్టం, అరెస్టు ముడిపడి ఉన్నబంధం. ఆ ముడిని సున్నితంగా విప్పిచట్టప్రకారం నేరం చేసినవాడిని అరెస్టు చేసినప్పుడే పోలీసులను ఎవరూ విమర్శించలేరు. లాఠీ-పోలీసులకు ఇచ్చింది. ప్రజలు చట్టాన్ని గౌరవించే రీతిలో లాఠీనిచూసి వ్యవహరించడానికే!లాఠీని స్వప్రయోజనాలకు వాడుకుంటే ప్రజలే లాఠీలుగా మారుతారు. పోలీసువృత్తి సున్నితమైనదీ-అందర్నీ సంతృప్తి పర్చలేనిదీ! కఠినమైనదీ! తమ్ముడు తనవాడైనా ధర్మం తప్పకూడదన్న సామెత ఊరికే రాలేదు. అనుభవం రంగరించి వాడుకలోపెట్టిన సామెత!ఎన్నికబుర్లు చెప్పినా పోలీసులంతా తతిమ్మా ఉద్యోగుల మాదిరి ఒక్కరోజు సమ్మెపేరుతోపనికి దూరమైతే జనజీవనం అస్తవ్యస్తం కాకతప్పదు. అందుకే పోలీసులు క్రమశిక్షణ తప్పకూడదు. ప్రజలు పోలీసులను గౌరవప్రదంగా చూడక తప్పదు. పోలీసుల త్యాగాలను ప్రజలు హృదయపూర్తిగాసంస్మరించుకొనే స్థితిని పోలీసులే తమనుతాము సంస్కరించుకొని తేక తప్పదు. అప్పుడే పోలీసుల త్యాగం వృథా పోదు. అమరులకు నిజమే నివాళి అక్టోబరు 21నాడే కాదు ప్రతిరోజూ లభిస్తుంది. ●



## నిఠారీ హత్య కేసు.. మొనీందర్ పంధేర్ నిర్దోషిగా విడుదల

న్యూఢిల్లీ, అక్టోబరు 20: సంచలనం సృష్టించిన నిఠారీ హత్య కేసులో నిందితుడైన మొనీందర్ సింగ్ పంధేర్ శుక్రవారం గ్రేటర్ నోయిడాలోని లుక్సర్ జైలు నుంచి విడుదలయ్యారు. ఈ కేసులో ఆయనను అలహాబాద్ హైకోర్టు గత వారంలో నిర్దోషిగా తీర్పు చెప్పింది. 65 ఏళ్ల వ్యాపారి మొనీందర్ పంధేర్ జైలు నుంచి విడుదలైన వెంటనే ఎవరితోనూ మాట్లాడకుండా నేరుగా తన కారులో కూర్చుని వెళ్లిపోయారు. సంచలనం సృష్టించిన 2006 సంవత్సరంనాటి కేసులో అలహాబాద్ హైకోర్టు గత సోమవారం మొనీందర్ పంధేర్‌ను నిర్దోషిగా ప్రకటించింది. ప్రాసిక్యూషన్ ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయిందని కోర్టు స్పష్టం చేసింది. పంధేర్‌ను విడుదల చేయాల్సిందిగా కోర్టు ఆదేశాలు అందాయని, విడుదలకు అవసరమైన లాంఛనాలు పూర్తిచేసి ఆయనను విడుదల చేస్తున్నామని లుక్సర్ జైలు సూపరింటెండెంట్ అరుణ్ ప్రతాప్‌సింగ్ తెలిపారు.

## 'ఒకేదేశం ఒకే ఎన్నిక' పై 25న కమిటీ సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 20: ఒక దేశం ఒకే ఎన్నికల్లు నిర్వహణపై విధివిధానాలను ఏర్పాటు చేసిన కమిటీ తదుపరి సమావేశం ఈ నెల 25న జరుగనుంది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన జరిగే అధికారిక సమావేశం ఈ ఏడాది ప్రారంభంలో ఢిల్లీలోని ఆయన నివాసంలో జరిగింది. హోం మంత్రి అమితాషా న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ కూడా పాల్గొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2014 నుంచి ఏక కాలంలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలను సమర్థిస్తు వస్తున్నారు. ఏక కాలంలో అటు పార్లమెంటు, అటు రాష్ట్ర అసెంబ్లీలకుఎన్నికలు జరగడం వల్ల ఆర్థిక భారం తగ్గుతుందని, పథకాల అమలు సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలవుతుందని చెబుతున్నారు. ఒకదేశం ఒకే ఎన్నికల విధానంపై అధ్యయనానికి కమిటీ ఏర్పాటు చేసినట్టు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి గత సెప్టెంబర్1న ప్రకటించారు. కమిటీ అధ్యక్షుడిగా రామ్‌నాథ్ కోవింద్ నియమితులయ్యారు. హోం మంత్రి అమిత్‌షా, కాంగ్రెస్ ఎంపీ అధీర్ రంజన్ చౌదరి రాజ్యసభ మాజీ ఎంపీ గులాం నబీ ఆజాద్, మాజీ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ ఎన్‌కె సింగ్, లోక్ సభ మాజీ సెక్రటరీ జనరల్ సుభాష్ సి.కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారి ఈ కమిటీ సభ్యులుగా ఉన్నారు.

## ఒత్తిడి చేసి, సంతకం చేయించారు: ట్విట్టర్‌లో మహువా ఆరోపణ



న్యూఢిల్లీ, అక్టోబరు 20: తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రా రాజకీయంగా తీవ్రస్థాయి విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఆమెపై వస్తున్న ఆరోపణలు దుమారం రేపుతున్నాయి. దీనిపై మహువా ట్విట్టర్ వేదికగా సంచలన ప్రకటనచేశారు. ప్రధానమంత్రి కార్యాలయం హీరానందానిపై ఒత్తిడి తెచ్చి, తెల్లకాగితంపై సంతకం చేయించిందని అందులో పేర్కొన్నారు. ఆ కాగితంలోని సమాచారమే తర్వాత మీడియాకు లీక్ అయిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్టను దెబ్బతీసేందుకు గౌతం అదానీని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా లక్ష్యంగా చేసుకున్నారని హీరానందాని గ్రూప్ సిఇఒ దర్శన్ హీరానందాని పేర్కొన్నారు. అదానీ సంస్థపై లోక్‌సభలో ప్రశ్నలు సంధించడానికి మొయిత్రాకు హీరానందాని నగదు చెల్లించారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అదానీ లక్ష్యంగా పార్లమెంట్లో ప్రశ్నలడగటానికి మొయిత్రా పార్లమెంట్ లాగిన్‌ను ఉపయోగించుకున్నట్లు ఓ అఫిడవిట్‌లో హీరానందాని అంగీకరించినట్లు తెలిసింది. దాంతో అఫిడవిట్ విశ్వసనీయతను మహువా ప్రశ్నించారు. అలాగే పలు ప్రశ్నలు సంధించారు. హీరానందానికి సిబిఐ, ఎథిక్స్ కమిటీ, ఇతర ఏ దర్యాప్తు సంస్థ ఇంతవరకు సమన్లు పంపలేదు. అలాంటప్పుడు ఆతడు ఆ అఫిడవిట్ ఎవరికి ఇచ్చినట్లు. ఆ అఫిడవిట్ ఎందుకు అధికారిక లెటర్‌హెడ్ రూపంలో లేదు, దానిని హీరానందాని సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయలేదు. కానీ కొన్ని ప్రత్యేకించిన మీడియా సంస్థలకు మాత్రమే ఆ సమాచారం లీక్ అయింది. అదానీని ప్రశ్నించే ధైర్యం చేసే ప్రతి నేతను అణచివేసే చర్యల్లో ఇది భాగం అని తనపై వస్తున్న ఆరోపణలను తీవ్రంగా వ్యతిరేకించారు. ఇదిలా ఉండగా, హీరానందాని లేఖ ఇంకా తమకు అందలేదని పార్లమెంట్ ఎథిక్స్ కమిటీ ఛైర్మన్ వినోద్ సోంకార్ చెప్పినట్లు కూడా కథనాలు వెలువడ్డాయి.

## భారత్‌లోని ఆ నగరాల్లో జాగ్రత్త.. మరోసారి కెనడా కవ్వింపు



న్యూఢిల్లీ, అక్టోబరు ,20: భారత్‌లోని తమ దేశ పౌరులు అప్రమత్తంగా ఉండాలని కెనడా అడ్వైజరీ జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు, దౌత్య సిబ్బందిని తగ్గించిన నేపథ్యంలో ముంబయి,చండీగఢ్, బెంగళూరులో కాన్సులర్ సేవలను నిలిపివేసినట్లు ప్రకటించింది. భారత్, కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తలు మరింత ముదిరేలా కన్పిస్తున్నాయి. భారత్‌లో తమ దౌత్య సిబ్బందిని తగ్గించుకున్నట్లు అధికారికంగా ప్రకటించిన కెనడా.. ఆ కసౌటులే భారత్‌లో తమ పౌరులు అప్రమత్తంగా ఉండాలంటూ అడ్వైజరీ జారీ చేసి చండీగఢ్‌లో అన్నిరకాల ఇన్-పర్సన్ సేవలను నిలిపివేసినట్లు ప్రకటించింది. ఇటీవల చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో .. భారత్‌లో మీడియా,సామాజిక మాధ్యమాల్లో కెనడాపై వ్యతిరేక వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే కెనడా- వ్యతిరేక ఆందోళనలు, ప్రదర్శనలు జరిగే అవకాశాలున్నాయి. కెనడియన్లపై బెదిరింపులు, వేధింపులు జరగొచ్చు. అందువల్ల ఢిల్లీ , ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో కొత్త వ్యక్తులతో మీరు (కెనడియన్లు) జాగ్రత్తగా ఉండండి. వారికి ఎలాంటి వ్యక్తిగత వివరాలు చెప్పొద్దు. బెంగళూరు, చండీగఢ్, ముంబయిల్లోనూ అత్యంతం జాగ్రత్తగా ఉండండి. ఇక సాధారణంగా పెద్ద నగరాల్లో విదేశీయులు, పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని కొందరు చోరీలకు పాల్పడుతుంటారు. అందుకే, రద్దీ ప్రదేశాలకు వెళ్లినప్పుడు అప్రమత్తంగా ఉండండి అని కెనడా తమ అడ్వైజరీలో పేర్కొంది. ఆ నగరాల్లో సిబ్బందిని ఉపసంహరించుకున్న దృష్ట్యా.. బెంగళూరు, ముంబయి, చండీగఢ్ నగరాల్లో అన్ని రకాల ఇన్-పర్సన్ సేవలను నిలిపివేస్తున్నట్లు కెనడా తన అడ్వైజరీలో వెల్లడించింది. దీంతో ఈ నగరాల్లోలన వ్యక్తిగత కాన్సులర్ సేవలు తాత్కాలికంగా నిలిచిపోయాయని తెలిపింది. ఈ ప్రాంతాల్లో కెనడియన్లు ఏదైనా అవసరమైతే ఢిల్లీలోని కెనడా హై కమిషన్‌ను సంప్రదించాలని సూచించింది.

## మాన్యువల్ స్కావెంజర్స్ మరణిస్తే రూ.30లక్షల పరిహారం ఇవ్వాలి: సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ, అక్టోబర్ 20: మురుగు కాలువలను శుభ్రం చేసే క్రమంలో అనేక మంది మాన్యువల్ స్కావెంజర్స్ ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.దేశంలో మురుగును శుభ్రం చేసే కార్మికులు (మాన్యువల్ స్కావెంజర్స్) మృతి చెందితే వారి కుటుంబాలకు ప్రభుత్వం భారీ పరిహారం అందజేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. దేశంలో మురుగు కాల్వలను శుభ్రం చేస్తూ అనేకమంది చనిపోతున్నారని, పలువురు వైకల్యానికి గురయ్యారంటూ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ పిల్‌ను జస్టిస్ రవీంద్రభట్, జస్టిస్ అర్వింద్ కుమార్ బెంచ్ విచారించింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాన్యువల్ స్కావెంజింగ్‌ను సమూలంగా నిర్మూలించేలా చర్యలు తీసుకోవాల్సి ఉందని ఈ సందర్భంగా ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. దేశంలో మురుగు కాలువలు శుభ్రం చేస్తూ మృత్యువాత పడిన వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం రూ.30లక్షల పరిహారం చెల్లించాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. మాన్యువల్‌గా పనిచేస్తూ శాశ్వతంగా వైకల్యానికి గురైనవారికిరూ.20లక్షల చొప్పున ఇతరరకాల వైకల్యానికి 10లక్షల చొప్పున ఇవ్వాలని తెలిపింది.


## యుద్ధంలో హీరోలు ఉండరు.. కేవలం బాధితులే
## సౌదీ అరేబియా ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ టర్కీ అల్ ఫైసల్



రియాద్, అక్టోబరు 20: యుద్ధాల్లో హీరోలు ఉండరని కేవలం బాధితులు మాత్రమే మిగులుతారని సౌదీ అరేబియా ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ టర్కీ అల్‌ఫైసల్ అన్నారు. ప్రజాపోరాటాలు, శాసనోల్లంఘన ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన తెలిపారు. శాసనోల్లంఘన ఉద్యమం భారతదేశంలో బ్రిటిష్, తూర్పు యూరప్‌లో సోవియట్ రాజ్యాధికారాలను కూలదోశాయని ఆయన గుర్తు చేశారు. దురాక్రమణ ప్రాంతాల్లో ప్రజలకు సహాయ నిరాకరణ చేసే హక్కు ఉంటుందని తెలిపారు. పాలస్తీనాలో ఇజ్రాయెల్ దురాక్రమణను ఖండిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇజ్రాయెల్ సైన్యం దురహంకారం గాజాలో విధ్వంసం సృష్టిస్తోందని అన్నారు. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై భిన్నాభిప్రాయాలు వెలువడుతున్న నేపథ్యంలో ఫైసల్ అభిప్రాయం విలువైనదిగా పేర్కొంటూ ఆయన మాట్లాడిన వీడియోను కాంగ్రెస్ నాయకుడు మనీష్ తివారీ ఎక్స్ (ట్విట్టర్)లో షేర్ చేశారు. ఇస్లామిక్ ప్రతినిధిగా పేర్కొంటూ పిల్లలు, మహిళలపై క్రూరంగా దాడులకు పాల్పడుతున్న హమాస్ చర్యలను ఖండిస్తున్నట్లు ఫైసల్ అన్నారు. అమాయక పిల్లలు, మహిళలు, వృద్ధులను హతమార్చడం ఇస్లామిక్ సాంప్రదాయానికి విరుద్ధమని పేర్కొన్నా ఆయన.. పవిత్ర స్థలాలను అపవిత్రం చేయడాన్ని కూడా ఇస్లాం అంగీకరించబోదని స్పష్టం చేశారు. ఇజ్రాయెల్ ప్రభుత్వంపై నైతికతను ప్రదర్శించడం పట్ల ఆయన హమాస్‌ను విమర్శించారు. ఇజ్రాయెల్‌గానీ హమాస్ కూడా పాలస్తీనా అధికార వర్గాలను తక్కువగా అంచనా వేయడంపై ఆయన మండిపడ్డారు. పాలస్తీనా ప్రజలు దుస్థితికి శాంతియుత పరిష్కారం కోసం సౌదీ అరేబియా చేస్తున్న ప్రయత్నాన్ని విధ్వంసం చేసి హమాస్ తీరును ఫైసల్ తప్పుపట్టారు. పాలస్తీనా ప్రజలపై విచారహితంగా బాంబుల వర్షం కురిపిస్తున్న ఇజ్రాయెల్ తీరుపై ఫైసల్ మండిపడ్డారు. పాలస్తీనా వెస్ట్‌బ్యాంకులో పిల్లలు, మహిళల పట్ల ఇజ్రాయెల్ సైన్యం చేస్తున్న మారణకాండపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఈ దారుణాలకు అమెరికా సైతం వంత పాడటాన్ని తప్పుపట్టారు. దాదాపు 75 యేళ్లుగా ఈ దారుణాన్ని పాలస్తీనా ప్రజలు భరిస్తున్నట్లు చెప్పారు. 1948 నాటి పాలస్తీనా దురంతం పేరుతో వెలుగులోకి వచ్చిన 2014నాటి ఓ పత్రికా కథనంలో ఇజ్రాయెల్ సేనల పాత్రను ఆయన ఎండగట్టారు. ఈ యేడాది కూడా మే నుంచి జులై మధ్య 67 మంది పిల్లలతో సహా దాదాపు 450 మంది పాలస్తీనియన్లను పొట్టన బెట్టుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రక్తపాతాన్ని తక్షణమే నిలిపివేయాలని కోరారు. పాలస్తీనా భూభాగాలను ఇజ్రాయెల్ ఆక్రమించడాన్ని ఖండిస్తున్నానని ఫైసల్ తెలిపారు. అల్-అక్సా మసీదులోని ప్రార్థనా స్థలాలను ఇజ్రాయెల్ ఆక్రమించడాన్ని తీవ్రంగా విమర్శించారు. పాలస్తీనా స్త్రీలు, పిల్లలు పురుషులను నిర్బంధించడాని మండిపడ్డారు. పాలస్తీనియన్ల చేతిలో చనిపోతున్న ఇజ్రాయెలీల పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ.. పాలస్తీనియన్ల హత్యలపై కనీసం విచారం వ్యక్తం చేయని పాశ్చాత్య మీడియా తీరును ఆయన తీవ్రంగా ఖండించారు.

### హమాస్ అధికార ప్రతినిధి అరెస్ట్!

హమాస్ మిలిటెంట్ సంస్థకు చెందిన అధికార ప్రతినిధి హమాస్ యూసఫ్‌ను ఇజ్రాయెల్ దళాలు అరెస్టు చేశాయి. గురువారం వెస్ట్‌బ్యాంక్‌లో నిర్వహించిన దాడుల్లో అతడిని అదుపులోకి తీసుకొన్నాయి. హమాస్ కోసం పలు కార్యకలాపాలకుపాల్పడుతున్నాడన్న ఆరోపణలపై అదుపులోకి తీసుకొన్నట్లు ఇజ్రాయెల్ అంతర్గత భద్రతా సంస్థ షిన్‌బెట్ ప్రకటించింది. పాలస్తీనాలో ప్రభావవంతమైన నేతల్లో యూసఫ్ ఒకరు. ప్రస్తుతం హమాస్ అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్నాడు. వెస్ట్‌బ్యాంక్‌లో హమాస్‌కు చెందిన కీలకమైన 60మంది సభ్యులను ఇజ్రాయెల్ బంధించింది. గతంలో యూసఫ్ దాదాపు 24ఏళ్ల జైల్లోనే గడిపాడు. అంతర్జాతీయ మీడియాలో కూడా హమాస్ ప్రతినిధిగా ఇతడు తరచూ కనిపిస్తుంటాడు. ఇజ్రాయెల్ వాయుసేన దాడులు



అధికె హమాస్ 200 మంది బందీలను విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తుందని ఇటీవల కెనడాకు చెంది దిగ్లోబ్ అండ్ మెయిల్‌కు ఇటీవే వెల్లడించారు. మరోవైపు గాజాను దిగ్బంధించడం అక్కడే తీవ్రమైన ఇంధన, నీటి,విద్యుత్ కొరత ఏర్పడింది. అక్కడ వాటా వైద్యశాలలు మూతపడుతున్నాయి. ఈ విషయాన్ని ఐరాసాకు చెందినది కోఆర్డినేషన్ ఆఫ్ హ్యూమానిటేరియన్ అఫైర్స్ వెల్లడించింది. గాజా కార్యకలాపాలు నిర్వహించే కేర్ సంస్థకు చెందిన 60 కార్యాలయాలు, ఆసుపత్రులు మూతపడ్డాయని పేర్కొంది. మరోవైపు కేర్ సంస్థ గాజా డైరెక్టర్ హిబా టిబి ఓ ఆంగ్ల వార్త సంస్థతో మాట్లాడుతూ తాము చమురు, ప్రజలకు పరిశుభ్రమైన నీరు అవసరం.ప్రస్తుతం ఇవి లభించడం గాజాకు కష్టమైపోయింది. దీంతోపాటు వైద్యశాలలు, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లకు ఇంధన అవసరం చాలా ఉంది. ఇక్కడ నీరు, ఇంధన, విద్యుత్ లభిస్తే.. పరిస్థితి కొంత మెరుగుపడుతుంది. పలువురి ప్రాణాలు కాపాడం సాధ్యమవుతుంది. అని అన్నారు. మరోవైపు గాజాకు మానవతా సాయం తరలించే అంశంపై చర్చించేందుకు ఐరాస డైరెక్టర్ జనరల్ ఆంటోనియా గెటెరస్ సినాయ్ చేరుకున్నారు. దాదాపు రెండు వారాల నుంచి గాజాకు నీరు, ఇంధనం, విద్యుత్, ఆహారం అందడం లేదని ఐరాస అధికార ప్రతినిధి ట్వీట్ చేశారు.

## కొంపముంచిన అభ్యంతరకరమైన వ్యాఖ్యలు.. విడిపోతున్న ఇటలీ ప్రధాని జంట



రోమ్, అక్టోబర్ 20: ఇటలీ ప్రధాని జార్జియా మెలోని తన భాగస్వామి విడిపోతున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోని తన భాగస్వామి ఆండ్రియా గియాంబ్రునోతో విడిపోతున్నారు. పదేళ్ల తమ బంధం ముగిసిపోయిందని సామాజిక మాధ్యమాల వేదికగా ఆమె ప్రకటన చేశారు. గియాంబ్రునో చేసిన వ్యాఖ్యలే ఈ బంధం బీటలు వారడానికి కారణమైందని తెలుస్తోంది.ఆండ్రియా గియాంబ్రునోతో పదేండ్ల నా అనుబంధం ఇప్పటితో ముగిసిపోయింది. కొంతకాలంగా మేం ప్రయాణించే దారులు మారాయి. ఆ విషయాన్ని గుర్తించే సమయం ఆసన్నమైంది అంటూ ఆమె తన పోస్టులో పేర్కొన్నారు. వీరిద్దరికి ఒక కుమార్తె ఉంది. దేశంలో వెలుగుచూసిన సామూహిక అత్యాచార ఘటనల గురించి కొద్దినెలల క్రితం ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్రదుమారం రేపాయి.వాటిపై గియాంబ్రునో ఓ మీడియా ఛానల్‌తో మాట్లాడుతూ.. 'మీరు సరదా గడిపేందుకు వెళ్లినప్పుడు తాగుతారు అయితే అప్పుడు అతిగా మద్యం సేవించకుండా ఉంటే.. మీరు ఇబ్బందుల్లో పడరు. అత్యాచారాన్ని నివారించాలంటే.. మీరు స్పృహ కోల్పోకుండా ఉండాలి అంటూ వ్యాఖ్యలు చేశారు. అవి కాస్త తీవ్ర విమర్శలకు దారితీయడంతో...మద్యం సేవించేందుకు, డ్రగ్స్‌కోసం యువత బయటకు వెళ్లడాన్ని చెప్పడమే నా ఉద్దేశం. అలాంటి ఘటనల నుంచి తప్పించుకునేందుకు జాగ్రత్తగా ఉండాలని సూచించాను.అని సమర్థించుకునే ప్రయత్నం చేశారు. ఇటీవల కాలంలో మహిళా ఉద్యోగులను ఉద్దేశించి ఆయన అనుచితకరమైన భాష వాడిన రికార్డింగులు వెలుగులోకి వచ్చాయి. అయితే తన భాగస్వామి ప్రవర్తనతో తాను ఎలాంటి సమాధానం ఇవ్వనని ఇదివరకు జార్జియా స్పష్టం చేశారు.

# వడ్డీరేట్ల పెంపు తప్పదు: ఫెడ్ ఛైర్మన్

వాషింగ్టన్, అక్టోబరు 20:ప్రస్తుత నెలకొన్న అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో పటిష్ఠంగా ఉంది ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుకు వడ్డీరేట్లు పెంచాల్సిందేనని యుఎస్ ఫెడ్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ అన్నారు. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు ఈ నిర్ణయం ఉపయోగపడుతుందని తెలిపారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం కావాల్సి ఉందని పావెల్ సంకేతాలిచ్చారు. ఇందుకు రానున్న రోజుల్లో వడ్డీరేట్లు పెంచక తప్పదని ప్రకటించారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టినా ఇంకా ఆందోళనకర స్థాయిలోనే కొనసాగుతున్నదని పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం రెండు శాతానికి పడిపోయేత వరకు వడ్డీరేట్లు పెంచే అవకాశం ఉందన్నారు. ఫెడరల్ రిజర్వ్ గతంలో లాగా వడ్డీ రేట్లను పెంచకపోవచ్చనే అభిప్రాయాలు ఉండేవి. కానీ పావెల్ తెలిపిన వివరాలతో గ్లోబల్ మార్కెట్లు, ఇండియన్ మార్కెట్లు నష్టాల్లో ట్రేడయ్యాయి. ఫెడరల్ రిజర్వ్ బెంచ్ మార్క్ రుణ రేటు 22 సంవత్సరాల గరిష్ట



స్థాయికి చేరుకుంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి నెట్టకుండా ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడమే ఇప్పుడున్న లక్ష్యంగా తెలుస్తుంది. గత సంవత్సరం జూన్‌లో గరిష్టస్థాయికి చేరిన ప్రధాన ద్రవ్యోల్బణం, ప్రస్తుతం సగానికిపైగా తగ్గినప్పటికీ, వడ్డీరేటు పెంపు ప్రక్రియ దీర్ఘకాలికంగా కొనసాగవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అమెరికాలో బెక్ షేర్లలో వచ్చిన అమ్మకాల ప్రభావం అక్కడి మార్కెట్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. యుఎస్‌బాండ్ల రాబడులు మరింతపెరగడం కూడా ప్రతికూలంగా మారింది.

## మస్క్ సంపద రూ.1.30 లక్షల కోట్లు ఆవిరి

వాషింగ్టన్, అక్టోబరు 20: ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సంపద భారీగా క్షీణించింది. టెస్లా షేర్ల పతనమే అందుకు కారణం. జులై-సెప్టెంబరు రూ.1.30 లక్షల కోట్లు ఆవిరయ్యాయి. అయినప్పటికీ బ్లూంబెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం 210 బిలియన్ డాలర్లతో ప్రపంచంలో అత్యంత ధనవంతుడిగా కొనసాగుతున్నారు. ఈ యేడాది మస్క్ సంపద ఇప్పటి వరకు 70 బిలియన్ డాలర్లు పెరిగింది. టెస్లా షేర్లు ఏకంగా 9.3 శాతం క్షీణించి 220.11 డాలర్ల వద్ద స్థిరపడింది. మస్క్‌కు ఈ కంపెనీలో 13శాతం వాటాలున్నాయి. ఆయన సంపదలో అత్యధిక భాగం టెస్లా షేర్లదే. ఇతర కంపెనీల నుంచి వస్తున్న పోటీని తట్టుకొని నిలబడేందుకు టెస్లా గత కొన్ని నెలల్లో కార్ల ధరలను భారీగా తగ్గించింది. దీంతో జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో కంపెనీ నికర లాభం లో ఏకంగా 44 శాతం క్షీణత నమోదైంది. ఆదాయం కూడా విశ్లేషకుల అంచనాలను అందుకోలేకపోయింది. ఈ నేపథ్యంలో టెస్లా షేర్లలో పతనం నమోదైంది. టెస్లా ఆర్థిక ఒడిదుడుకుల ప్రభావాన్ని



త్రైమాసికంలో టెస్లా ఫలితాలు ఇన్వెస్టర్లను నిరాశపర్చాయి. దీంతో కంపెనీ షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తాయి. టెస్లా షేర్ల పతనంతో మస్క్ సంపదలో 16.1 బిలియన్ డాలర్ల ఆవిరి దాదాపు సమర్థంగా ఎదుర్కోగలదంటూ ఇప్పటి వరకు చెప్పిన మస్క్ ఫలితాల ప్రకటన సమయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. వడ్డీరేట్ల పెంపు వల్ల ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చాలా తీవ్రంగా ఉందని వ్యాఖ్యానించారు. దీని వల్ల గిరాకీ నెమ్మదించిందని తెలిపారు. ఎలాంటి సవాళ్లు ఎదురైనప్పటికీ, కస్టమర్లకు అందుబాటులోనే 1.8 మిలియన్ల కార్లను డెలివరీ చేసే తీరతామని టెస్లా తెలిపింది.

## నష్టాలను వీడని స్టాక్ సూచీలు

ముంబై, అక్టోబరు 20:దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం నష్టాలతో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు ఏ దశలోనూ కోలుకోల్ల మద్దతు లభించలేదు. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు సూచీలపై ప్రభావం చూపాయి. మరోవైపు అమెరికా లో బాండ్ల రాబడులు పెరగడం, అధిక ముడి చమురు ధరలు సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. మరోవైపు ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం ఇంకా కొనసాగుతుండడం కూడా మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపింది. చివరికి సెన్సెక్స్



కోటక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, టిసిఎస్, ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, నెస్లే ఇండియా, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐటిసి, టాటా స్టీల్, హిందుస్తాన్ యూనిలీవర్, ఎస్‌బిఐ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్‌అండ్‌టి, యాక్సిస్ బ్యాంకు, జెఎస్‌డబ్ల్యు స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, విప్రో వంటి షేర్లు నష్టాల్లో ముగిశాయి. టిటాగఢ్ రైల్ సిస్టమ్స్ లిమిటెడ్‌కు రూ.350 కోట్ల ఆర్డర్ లభించింది. కంపెనీషేరు విలువ 5.85 శాతం క్షీణించి రూ.841.75 వద్ద నిలిచింది. జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో సిఎస్‌బి బ్యాంకు నికర లాభం 10శాతం పెరిగి 133 కోట్ల రూపాయలకు చేరింది. కంపెనీ షేరు 1.46 శాతం క్షీణించి రూ.360 వద్ద నిలిచింది. ఈ యేడాది రెండో త్రైమాసికంలో సెంచరీ టెక్స్‌టైల్స్ ఆదాయం 10.5శాతం తగ్గి 1,103 కోట్ల రూపాయలకు చేరింది. కంపెనీ షేరు 6.80 శాతం పడిపోయి 1,079 రూపాయల వద్ద నిలిచింది.

## అధిక వడ్డీరేట్లు ఎంతకాలమో చెప్పలేం: శక్తికాంత దాస్

**వాణిజ్యం**

న్యూఢిల్లీ, అక్టోబరు 20:ద్రవ్యోల్బణం కట్టడికి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తీసుకున్న కఠిన మానిటరీ పాలసీ నిర్ణయాల మూలంగా వడ్డీరేట్లు గరిష్టస్థాయికి చేరాయి. అయితే ఇవి ఎంత కాలం ఉంటాయనే దానిపై ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంతదాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతానికైతే వడ్డీ రేట్లు ఇదే స్థాయిలో ఉంటాయని, ఇంకెంతకాలం అదే స్థాయిలో కొనసాగుతాయన్న దానికి కాలమే సమాధానం చెప్పాలని ఆర్‌బిఐ గవర్నర్ అన్నారు. ఢిల్లీలో జరిగిన ఓ సదస్సులో శుక్రవారం ఆయన మాట్లాడారు. ద్రవ్యోల్బణం కట్టడికి కేంద్ర బ్యాంకులన్నీ వడ్డీరేట్లు పెంచాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చిత పరిస్థితులు తోడవ్వడంతో మరింత దూకుడుగా ముందుకెళ్లాయి. ఈ క్రమంలో ఆర్‌బిఐ కూడా 2022 మే నుంచి దాదాపు 250 బేసిస్ పాయింట్ల మేర రెపో రేటును పెంచింది. ఈ యేడాది ఫిబ్రవరి నుంచి మాత్రం వడ్డీరేట్లలో ఎలాంటి మార్పు చేయనప్పటికీ, ఇప్పటికే రెపోరేటు 6.50శాతానికి చేరింది. అయితే ఈ రేట్లు ఎంతకాలం స్థిరంగా ఉంటాయో అప్పుడే చెప్పలేమని, కాలమే దానికి సమాధానం చెప్పాల్సి ఉంటుందని శక్తికాంత దాస్ ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ద్రవ్యోల్బణం, వృద్ధి



నెమ్మదించడం, ఆర్థిక అస్థిరత వంటి పలు సవాళ్లను ఎదుర్కొంటోందని ఈ సందర్భంగా శక్తికాంత దాస్ పేర్కొన్నారు. క్రూడాయిల్ ధర పెరుగుదల, బాండ్ల రాబడి పెరగడం వంటి తాజా సవాళ్లు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కలవరపెడుతున్నాయని చెప్పారు. ఎటువంటి విపత్కర పరిస్థితుల్లో అయినా బ్యాంకులు కనీస మూలధన అవసరాలను తీర్చగలవన్నారు. పూర్తి ఆర్థిక సంవత్సరానికిగాను జిడిపి వృద్ధి రేటు 6.5శాతంగా నమోదు కావొచ్చని అంచనా వేశారు. ఇక రూ.2 వేల నోట్లకు సంబంధించి మాట్లాడుతూ ఇంకా రూ.10వేల కోట్ల విలువైన నోట్లు వెనక్కి రావాల్సి ఉందని చెప్పారు. ప్రస్తుతం 19 ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలయాల్లో మాత్రమే ఈ నోట్లను స్వీకరిస్తున్న విషయం విదితమే.

## అదానీ సిమెంట్ లోన్ రీఫైనాన్స్

న్యూఢిల్లీ, అక్టోబరు 20: హిండెన్‌బర్గ్ నివేదిక తర్వాత సడలిన ఇన్వెస్టర్ల విశ్వాసాన్ని చూరగొనడం కోసం అదానీగ్రూప్ అనేకచర్యలు చేపడుతోంది. తాజాగా ఆ దిశగా మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. దాదాపు 3.5 బిలియన్ డాలర్ల విలువ చేసే రుణాన్ని రీఫైనాన్స్ చేయడానికి అంతర్జాతీయ బ్యాంకులు అంగీకరించినట్లు కంపెనీ శుక్రవారం ప్రకటించింది. రీఫైనాన్స్ అంటే రుణగ్రహీతకు మరిన్ని అనుకూలమైన షరతులతో పాత రుణ స్థానంలో కొత్త రుణాన్ని ఇవ్వడం. ఏసీసి, అంబుజా సిమెంట్స్‌ను కొనుగోలు చేయడం కోసం అదానీ గ్రూప్ వివిధ సంస్థల నుంచి రుణం తీసుకుంది. 3.5 బిలియన్ డాలర్ల ఆ రుణాన్ని రీఫైనాన్స్ చేయడానికి 10 అంతర్జాతీయ బ్యాంకులు ముందుకు వచ్చినట్లు అదానీ సిమెంట్ తెలిపింది. వీటి కాలపరిమితి మూడేళ్లని వెల్లడించింది. ఈ పరిణామంతో ఇన్వెస్టర్లలో విశ్వాసం బలపడుతుందని పాటు తమ గ్రూప్ కంపెనీలకు మూలధన మద్దతు ఉన్నట్లు నిరూపితమైందని పేర్కొంది. కంపెనీలషేర్ల ధరలను పెంచడం కోసం అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడిందంటూ ఈ యేడాది ఫిబ్రవరిలో అమెరికాకు చెందిన షార్ట్‌సెల్లర్ ఆరోపించిన విషయం విదితమే. దీంతో గ్రూప్‌లోని నమోదిత సంస్థల మార్కెట్ విలువ భారీగా కుంగింది. అప్పటి నుంచి ఇన్వెస్టర్ల విశ్వాసం చూరగొనడానికి కంపెనీ అనేక చర్యలు చేపట్టింది.

## ఇన్ఫోసిస్ 'గ్లోబల్ జనరేటివ్ ఏఐ ల్యాబ్'!

ముంబై, అక్టోబరు 20: ప్రస్తుతం వ్యాపారాలలో అనిశ్చితి కొనసాగుతున్నప్పటికీ టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ తన భవిష్యత్తు బాటలు వేసుకోవాలని సన్నాహాలు చేస్తోంది. మారుతున్న వ్యాపార వాతావరణంలో కొత్త అవకాశాలను అంది పుచ్చుకునేందుకు సిద్ధమవుతోంది. తాజాగా ఇన్ఫోసిస్ గూగుల్ క్లౌడ్‌తో తన అనుబంధాన్ని విస్తరిస్తోంది. పరిశ్రమకు అవసరమైన ఏఐ పరిష్కారాలు, ప్లాట్‌ఫామ్‌లను అభివృద్ధి చేయడానికి ఇన్ఫోసిస్ కొత్త గ్లోబల్ జనరేటివ్ ఏఐ ల్యాబ్‌ను సృష్టిస్తోంది. దీని కోసం 20వేల మంది ఉద్యోగులకు ఇన్ఫోసిస్ శిక్షణ ఇవ్వనుంది. దని ఉన్నారు. ఉత్పాదకతను వేగవంతం చేయడానికి మా ఆకేక ఆఫర్లలో దీనిని ఇంటిగ్రేట్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇన్ఫోసిస్ టోపాజ్, ఇన్ఫోసిస్ కోబాల్ట్ నిర్వహించింది. గూగుల్‌వర్క్ స్పేస్ ద్వారా వెర్టెక్స్ ఏఐ, డ్యూయెట్ ఏఐలపై వారికి శిక్షణ అందిస్తోంది. తాజా శిక్షణ కార్యక్రమం ద్వారా అన్ని రకాల జనరేటివ్ ఏఐ ప్రాజెక్టు డెవలప్‌మెంట్, ఇంప్లిమెంటేషన్, మేనేజ్ చేసే నైపుణ్యాలు కలిగిన టెక్కీలను ఇన్ఫోసిస్ దీని ద్వారా సిద్ధం చేసుకుంటోంది. గూగుల్ క్లౌడ్, ఇన్ఫోసిస్ మధ్య కూటమి కొనసాగుతుంది. వీటి ద్వారా యాంటీ మనీలాండరింగ్, మార్కెటింగ్, సప్లై చైన్ వంటి రంగాల్లో సేవలను మెరుగుపరిచేందుకు ఏఐ సూట్ తీసుకురావాలని చూస్తోంది. ఇన్ఫోసిస్ చాలా కాలంగా ఏఐ స్పేస్‌లో పెట్టుబడులు పెడుతోందని నిలా సలీల్ పరేఖ్ పేర్కొన్నారు. ట్రాన్స్‌ఫర్మేటివ్ బిజినెస్ సొల్యూషన్స్ అందించడంలో ఏఐ తోడ్పడుతుం బలం, నైపుణ్యాన్ని ఉపయోగించుకుని ఎంటర్‌ప్రైజెస్ కోసం వ్యాపార పరివర్తనను ప్రారంభించడంలో జెన్ ఏఐ ప్లాట్‌ఫామ్‌ల సూట్‌ను అభివృద్ధి చేయడానికి గూగుల్ క్లౌడ్ తో కలిసి పని చేస్తుందని ఇన్ఫోసిస్ తెలిపింది.

## రూ.వెయ్యి నోటుపై ఆర్‌బిఐ కీలక ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 20: రూ.వెయ్యి కరెన్సీ నోట్లు తిరిగి మళ్లీ తీసుకొస్తున్నారంటూ ప్రచారాలు జరుగుతున్నాయని చాలా రోజులు నుంచి వార్తలు వస్తున్నాయి. పెద్ద నోట్లను రద్దు చేసి వాటి స్థానంలో తీసుకొచ్చిన రూ.2వేల నోటును కూడా వెలామణిలోంచి ఉపసంహరించుకున్న క్రమంలో రూ.వెయ్యి నోటు తీసుకొస్తారన్న వాదనలు మరింత పెరిగాయి. ఈ క్రమంలో తాజాగా ఈ విషయంపై క్లారిటీ ఇచ్చింది ఆర్‌బిఐ. ప్రస్తుతం రూ.వెయ్యి నోట్లను మళ్లీ ప్రవేశపెట్టే ఆలోచన ఏదీ తమకు చేయడం లేదని స్పష్టం చేసింది. రూ.వెయ్యి నోట్లను మళ్లీ రీఇంట్రడ్యూస్ చేస్తారనే వార్తలు పూర్తిగా ఊహాజనితమని ఆర్‌బి కొట్టి పారేసింది. రూ.2వేల నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించిన తర్వాత తెరపైకి రూ.1000 నోట్ల రీఎంట్రీ వార్తలు వచ్చాయి. ఈ అంశంపై అప్పుడే ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ 'ఆ వార్తలు పూర్తిగా ఊహాజనితం. ప్రస్తుతం అలాంటి ప్రతిపాదనలు ఏమీ లేవు' అని స్పష్టం చేశారు గవర్నర్ శక్తికాంత దాస్.

# ఇసి నిబంధనల మేరకు ఎన్నికలు సమర్ధంగా నిర్వహించాలి

● జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్ అన్నారు. శుక్రవారం బంజారాహిల్స్‌లోని బంజారాభవన్‌లో ఏర్పాటు చేసిన సెక్టోరియల్ అధికారుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ప్రతి పది నుంచి 12 పోలింగ్ స్టేషన్‌లకు ఒక సెక్టోరియల్ అధికారిని నియమించినట్లు తెలిపారు.
సెక్టోరియల్ అధికారులు తమ పరిధిలోని ప్రతి పోలింగ్ స్టేషన్‌లో మూడు సార్లు సందర్శించి ఆయా పోలింగ్ కేంద్రాలలో ఏఎంఎఫ్‌లో భాగంగా దివ్యాంగుల సౌకర్యార్థం ర్యాంప్‌లు, తాగునీరు, ఫ్యాన్‌లు, లైట్లు, ఇంటర్నెట్, సాకెట్స్, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు ఉండేవిధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల్లో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి ఒక రోజు కేటాయించి వారికి పోస్టల్ బ్యాలెట్‌ను అందించి, అదేరోజు పోస్టల్ బ్యాలెట్‌ను స్వీకరిస్తామన్నారు. ఈ ఎన్నికల్లో మహిళా పోలింగ్ సిబ్బందికి పోలింగ్ రోజు ఉదయం 5గంటలకు తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్‌లో రిపోర్టు చేసే విధంగా కేంద్ర ఎన్నికల సంఘం వెసులు బాటు కల్పించిందన్నారు. పోలింగ్ రోజు మాక్ పోల్ రిపోర్టు, ఓటరు టర్న్ అవుట్ రిపోర్టు ఇతర రిపోర్టులను ప్రిసైడింగ్ అధికారి సెక్టోరియల్ ఆఫీసర్‌కు అందించడం ద్వారా డిఈఒకు చేరుతుందన్నారు.
రాజకీయ పార్టీ ఏజెంట్ల ఫోన్‌నెంబరులు కలిగి ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల లోపు రాజకీయ పార్టీల ఆఫీసులు ఉండకూడదన్నారు. పోలింగ్ రోజు ఎటువంటి ప్రచారం చేయకుండా ఎంసిసి ద్వారా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రచారం 6గంటల నుంచి సాయంత్రం 10గంటలలోపు ఉండేవిధంగా చూడాలన్నారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు వాహనాలు, పర్మిషన్, డీ ఫేస్‌మెంట్, ప్రీ బీఫ్ తదితర సమాచారాన్ని పరిశీలించాలన్నారు. ఓటరు జాబితాలో తమ పేరును మరోసారి రీ చెక్ చేసుకోని పేరు లేని ఎడల, ఈనెల 31వ తేది వరకు తమ ఓటును నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో మహిళలకు, సీనియర్ సిటిజన్‌కు, దివ్యాంగులకు ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్‌ల సమక్షంలో వెబ్ కాస్టింగ్ నిర్వహణ చేయడం జరుగుతుం దన్నారు. ఈవిఎం, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్‌లో ఏదైనా సమస్య వస్తే సంబంధిత సామాగ్రిని మార్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

**రూ.4,04,000 నగదు సీజ్**

ఎన్నికల ప్రవర్త నియామవళిలో భాగంగా శుక్రవారం ఫ్లైయింగ్ స్క్వాడ్ ద్వారా రూ.4,04,000 నగదును సీజ్ చేసినట్లు హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్ తెలిపారు. ఫ్లైయింగ్‌స్క్వాడ్ ద్వారా ఇప్పటి వరకు 1,04,12,250 నగదు సీజ్ చేశారు. పోలీసు అథారిటీ ద్వారా 16,64,143 సీజ్ చేయగా ఇప్పటి వరకు 35,45,12,858 నగదు సీజ్ చేసినట్లు తెలిపారు.

**ఇవిఎం, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్‌ల**

**మొదటి ర్యాండమైజేషన్ పూర్తి**

హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల నిర్వహణను సమగ్రంగా నిర్వహిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ అన్నారు. శుక్రవారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూంలో ఎన్నికల్లో వినియోగించే ఈవిఎంలు, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్‌ల మొదటి ర్యాండమైజేషన్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధులు, డిప్యూటీ డిఈఓ అనుదీప్ దురిశెట్టి సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారులు పూర్తిచేశారు. ప్రస్తుతం 8304 బ్యాలెట్ యూనిట్లు, 6590 కంట్రోల్ యూనిట్‌లు, 6409 ఓటర్ వెరిఫైబుల్ పేపర్ ఆడిట్‌లు చాదర్‌ఘాట్ ఇండోర్ స్టేడియంలో ఉన్నాయి.

## హైకోర్టులో ఘనంగా బతుకమ్మ సంబురాలు

ఆటపాటలతో సందడి చేసిన న్యాయవాదులు

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** బతుకమ్మ పండుగ వేడుకలు హైకోర్టులో శుక్రవారం ఘనంగా జరిగాయి. హైకోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పలురకాల పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళా లాయర్లు ఆటాపాటలతో బతుకమ్మ ఆడారు. వేడుకల్లో పెద్ద సంఖ్యలో అడ్వకేట్లు పాల్గొనడం విశేషం. బతుకమ్మ పండుగ వేడుకలు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలవుతాయి. తొమ్మిది రోజులు జరిగే ఈ వేడుకలు సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి. ఈ నెల 14న ప్రారంభమైన సంబురాలు 23 వరకు జరుగుతాయి. ఈ వేడుకలలో హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు సి.కల్యాణ్‌రావు, సంయుక్త కార్యదర్శులు పులి గోవిందం, బైరెడ్డి శ్రీనివాస్, కోశాధికారి వి.పూర్ణశ్రీ, సాంస్కృతిక కార్యదర్శి శారద కటకంతోపాటు సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఆర్టీసి ఉద్యోగులకు దసరా బోనస్‌గా రూ.50 వేలు ఇవ్వాలి

**టిజెఎంయు ప్రధాన కార్యదర్శి హన్మంతు డిమాండ్**

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** శక్తికి మించి నిరంతరం శ్రమిస్తూ కరోనా తరువాత రెండేళ్లలో ఏకంగా రూ.1600 కోట్ల నష్టాలను పూడ్చి సంస్థను లాభాల బాటలోకి తేవడానికి కృషి చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులకు దసరా బోనస్‌గా రూ.50 వేలు వెంటనే ప్రకటించాలని టీజేఎంయూ డిమాండ్ చేసింది. ఈమేరకు టీజేఎంయూ ప్రధాన కార్యదర్శి, జేఎసి కన్వీనర్ హన్మంతు ముదిరాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో ఆదివారం బతుకమ్మ పండుగ జరుగుతున్నందున ఒకరోజు ముందు అంటే శనివారం ఈ బోనస్‌ను ఆర్టీసీ ఉద్యోగుల అకౌంట్‌లో జమ చేయాలన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు ప్రతి యేటా చెల్లిస్తున్న రంజాన్, దసరా, క్రిస్మస్ అడ్వాన్స్‌లను తెలంగాణ ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాల నుంచి నిలుపుదల చేసిందని పేర్కొన్నారు. మునుగోడు ఉప ఎన్నిక ఉందన్న కారణంతో దసరా పండుగ తరువాత అడ్వాన్స్ చెల్లించిందని ఆరోపించారు. ఇది ఆర్టీసీ ఉద్యోగులను మోసం చేయడమే అవుతుందన్నారు. గతంలో ఆర్టీసీ ఉద్యోగులకు ఒక్కొక్కరికి రూ.లక్ష బోనస్‌గా ఇస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కనీసం దసరా ముందున్నప్పటికీ అడ్వాన్స్ ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. ఆర్టీసీ ఉద్యోగులను అత్యవసర సేవల కింద ప్రకటించి వెంటనే రూ.50వేలు బోనస్‌గా ప్రభుత్వం, యాజమాన్యం ప్రకటించి ఉద్యోగుల కుటుంబాలలో పండుగ వాతావరణం కల్పించాలని హన్మంతుముదిరాజ్ డిమాండ్ చేశారు.

## ర్యాగింగ్‌కు పాల్పడిన మెడికో సస్పెన్షన్

**హైదరాబాద్ (సికిందరాబాద్), అక్టోబరు 20 ప్రభాతవార్త:** సికిందరాబాద్ గాంధీ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్‌కు పాల్పడినట్లు మెడికల్ స్టూడెంట్‌ను యాంటీ ర్యాగింగ్ కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, గాంధీ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్‌రెడ్డి అధ్యక్షతన గురువారం యాంటీ ర్యాగింగ్ కమిటీ సమావేశమై తీర్మానం చేసింది. ఓ సీనియర్ తమను ర్యాగింగ్ చేస్తున్నాడని కొందరు విద్యార్థులు కాలేజీలోని అనాటమీ డిపార్ట్‌మెంట్ కంప్లైంట్ బాక్స్‌లో ఫిర్యాదు లేఖను వేశారు. లేఖపై విచారణ జరిపిన యాంటి ర్యాగింగ్ కమిటీ 2020 ఎంబీబీఎస్ బ్యాచ్‌కు చెందిన సీనియర్ స్టూడెంట్‌ను కాలేజీతోపాటు హాస్టల్ నుంచి సంవత్సరంపాటు సస్పెండ్ చేశారు. ఇదిలా ఉండగా కొన్నిరోజుల కిందట ర్యాగింగ్‌కు పాల్పడ్డందుకు యేడాదిపాటు సస్పెన్షన్‌కు గురైన 10 మంది స్టూడెంట్స్ తల్లిదండ్రులు గురువారం యాంటీ ర్యాగింగ్ కమిటీని కలిసి తమ వాళ్లను మరోసారి ర్యాగింగ్‌కు పాల్పడకుండా చూస్తామని, సస్పెన్షన్‌ను ఎత్తివేయా లని కోరారు. అప్పట్లోనే 10మంది సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని కోరుతూ ఆందోళన కూడా జరిపారు. కాని సస్పెన్షన్‌ను ఎత్తివేయలేదు. తాజాగా సస్పెన్షన్‌కు గురైనవారి తల్లితండ్రులు యాంటీర్యాగింగ్ కమిటీని ప్రాధేయ పడిన కమిటీ సస్పెన్షన్ ఎత్తివేయడానికి అంగీకరించలేదు. చర్యలుంటా యని తెలిసి కూడా తప్పు చేసినందుకు ఎవరైనా శిక్షను అనుభవించాల్సి దేనని డిఎంఇ రమేష్‌రెడ్డి పేర్కొన్నారు. సమావేశంలో వైస్‌ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్, గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ రాజారావు, ఇతర డిపార్ట్‌మెంట్‌ల హెచ్‌ఒడి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




ఐక్యతను చాటుతున్న వేదిక ప్రతినిధులు

## జనాభా దామాషా ప్రకారం బ్రాహ్మణులకు అన్ని పార్టీలు 5 సీట్లు కేటాయించాలి

రాష్ట్ర బ్రాహ్మణ రాజకీయ వేదిక డిమాండ్

**హైదరాబాద్(సైఫాబాద్), అక్టోబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 8 శాతం బ్రాహ్మణ జనాభాకు దామాషా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు అసెంబ్లీ ఎన్నికల్లో తగినన్ని సీట్లు కేటాయించాలని రాష్ట్ర బ్రాహ్మణ రాజకీయ వేదిక డిమాండ్ చేసింది. ఒక్కొక్క రాజకీయ పార్టీ 5 అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని, అలాగే అధికారంలోకి వచ్చాక నామినేటేడ్ పదవుల్లో కూడా తగిన ప్రాధాన్యత కల్పించాలని వేదిక కోరింది.
శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వేదిక రాష్ట్ర అధ్యక్షుడు జమ లాపురం శ్రీనివాసరావు, కన్వీనర్ కె.లత, కో-కన్వీనర్లు నాపరాజు రాజేశ్వరి, చంద్రమౌళి, గూడ రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ లోకకళ్యాణం కోసం కృషి చేస్తున్న బ్రాహ్మణ సమాజం స్వాతంత్ర్యం అనంతరం వచ్చిన సంస్కరణలలో ఉనికి కోల్పోయిందని, అంతమాత్రాన బ్రాహ్మణ సమాజాన్ని నిర్లక్ష్యం చేయ డం సమంజసం కాదన్నారు. తెలంగాణలోని పలు నియోజకవర్గాల్లో గెలుపు ఓటమిలను శాసించే స్థాయిలో బ్రాహ్మణులు ఉన్నారని, హైదరాబాద్ నగరం లో 15 లక్షల మంది జనాభా ఉన్నారని, ఎన్నో త్యాగాలు చేశారని వారు గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానవర్గం మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం టిక్కెట్‌ను పార్టీ సీనియర్ నాయకుడు జమలాపురం శ్రీనివాసరావుకు కేటాయించాని వారు విజ్ఞప్తి చేశారు. ఆయన దేవాలయాలకు సంబంధించిన భూములను పరిరక్షించడంలో కీలక పాత్రను పోషిస్తారని వారు స్పష్టం చేశారు.

## అందుబాటులో టిఎస్‌సెట్ హాల్‌టికెట్లు

28వ తేదీ నుంచి 30 వరకు పరీక్షలు

సిబిటి విధానంలో పరీక్షల నిర్వహణ

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్ల ఉద్యోగాలకు అర్హత సాధించడం కోసం నిర్వహించే తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(టీఎస్ సెట్)కు సంబంధించిన అడ్మిట్ కార్డులు(హాల్ టికెట్స్) అభ్యర్థులకు అందుబాటులో ఉంచారు. నేటి(శనివారం) నుంచే అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించారు. టీఎస్ సెట్ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) విధానంలో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. పరీక్షలను ఈ నెల 28 నుంచి 30 వరకు నిర్వహించనున్నారు. రెండు పేపర్లుగా పరీక్షలను నిర్వహించనున్నారు. పరీక్ష వ్యవధి 3 గంటలు ఉంటుంది. పరీక్ష కోసం తెలంగాణలోని హైదరాబాద్, రంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, కర్నూల్, వైజాగ్‌లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రభావాన్ని అరికట్టాలి

ఆసిఫాబాద్ ఎస్పీని ఎన్నికల విధుల నుంచి తప్పించాలి: బిఎస్‌పి

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నవంబర్‌లో జరిగే ఎన్నికల్లో మద్యం, డబ్బు పంపిణీలను అరికట్టాలని బహుజన సమాజ్ పార్టీ(బీఎస్‌పీ) డిమాండ్ చేసింది. మద్యం, డబ్బు పంపిణీలపై ఎన్నికల కమిషన్ పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాగిళ్ల దయానందరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పార్టీ ఎన్నికల నిర్వహణ ఇన్‌ఛార్జ్ విజయ్ ఆర్య డిమాండ్ చేశారు. బీఎస్‌పీ రాష్ట్ర కార్యాలయంలో వారు శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు అనుకూలంగా వ్యవహరిస్తున్న ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీని తక్షణమే ఎన్నికల విధుల నుంచి బదలీ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని వారు కోరారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఆచరణ కానీ అబద్ధపు హామీలతో మోసపూరిత మేనిఫెస్టోలను ప్రజలెవరూ నమ్మవద్దన్నారు. పోలీసు యంత్రాంగం బీఆర్‌ఎస్ నేతలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని వారు మండిపడ్డారు.

## డిఎస్సీ పరీక్షల దరఖాస్తు గడువు 28కి పెంపు

● పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ శ్రీదేవసేన

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లోని ఉపాధ్యాయుల భర్తీ కోసం నవంబరులో నిర్వహించనున్న డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ(డీఎస్‌సీ)కి దరఖాస్తు గడువును పెంచుతూ పాఠశాల విద్యా శాఖ నిర్ణయం తీసుకుంది. దరఖాస్తు గడువు నేటి(శనివారం)తో ముగియనుండగా.. దరఖాస్తు గడువును మరో వారం రోజులు పెంచుతున్నట్టు పాఠశాల విద్య డైరెక్టర్ శ్రీదేవసేన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు 1,56,449 మంది ఫీజు కట్టగా.. వారిలో 1,50,202 మంది దరఖాస్తు చేసినట్టు తెలిపారు. ఈ నెల 27 వరకు ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించగా.. 28 వరకు దరఖాస్తులను అప్‌లోడ్ చేయడానికి అవకాశమిచ్చారు. అయితే నవంబర్ 30న తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఉన్నందున ఈ నవంబర్ 20 నుంచి 30 వరకు నిర్వహించాలని నిర్ణయించిన పరీక్షలను వాయిదా వేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో 5,089 ఉపాధ్యాయుల పోస్టులకు డిఎస్‌సీ నిర్వహించాలని నోటిఫికేషన్‌ను జారీ చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి నవంబరు 3న ఎన్నికల నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. అప్పటి నుంచి ఎన్నికల విధుల్లో ఉండే అధికారులు డిసెంబర్ 3న జరిగే కౌంటింగ్ వరకు అదే విధుల్లో కొనసాగుతారు. ఈ నేపథ్యంలో నవంబర్ 20 నుంచి 30 వరకు నిర్వహించాల్సిన డిఎస్‌సీ పరీక్షలను నిర్వహించడం కష్టంగా ఉండనున్న నేపథ్యంలో పరీక్షలను వాయిదా వేయాలని నిర్ణయించారు.

## మాలలను అణగదొక్కేందుకే 'వర్గీకరణ' హామీలు

● మాల ప్రజాసంఘాల జెఎసి చైర్మన్ చెన్నయ్య

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాత వార్త:** రాష్ట్రంలోని అన్ని రాజకీ య పార్టీలు మాలలపై వివక్షను ప్రదర్శిస్తు న్నాయని మాలలను అనగదొక్కాలన్న కుట్రలతో ఎస్సీ వర్గీకరణ చేస్తామని అంటున్నాయని మాల ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ జి.చెన్నయ్య అన్నారు. ఈ మేరకు శుక్రవారం మింట్ కాంపౌండ్‌లోని అంబేద్కర్ స్ఫూర్తి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులగణన చేయకుండా, దళితుల్లో ఎన్ని కుటుంబాలు అభివృద్ధి చెందాయో లెక్కలు తీయకుండా అగ్రకుల రాజకీయ పార్టీలు దళితులను నాలుగు బాగాలుగా ఛీల్చుతామని అంటున్నారని మండిపడ్డారు. వర్గీకరణ ద్వారా 60కులాలు సమాన అభివృద్ధి ఎలా చెందుతాయో ఆయా పార్టీలు ముందుగా దళిత సమాజానికి వివరించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ జనాభాలో 50శాతం ఉన్న మాలలు మాదికలకంటే వెనబడి ఉన్నారన్నారు. విద్యా, ఉద్యోగాలు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్కీంల లబ్ది దళిత బంధు, మూడు ఎకరాల భూమి, అన్నింటిలోనూ మాదిగలే ఎక్కువగా లబ్ధిపొందారన్నారు. రాష్ట్రం లో దళి తుల స్థితిగతుల అధ్యయనానికి వెంటనే ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకుండా ఎంపి,ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్లు, జెడ్పిటిసి, ఎంపిపిలతోపాటు మిగతా స్థానిక సంస్థల అన్నింటిలోనూ మాలలకు అన్యాయం జరిగిందని సముచిత ప్రాధాన్యత ఇవ్వని పార్టీలకు తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్, మన్నే శ్రీధర్‌రావు, జంగ శ్రీనివాస్, బలవంతరావు, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు పుష్పరాజ్, బైండ్ల శ్రీనివాస్, బంగి ఆనంద్‌రావు, వకిలి కృష్ణమూర్తి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతన్న చెన్నయ్య తదితరులు

## వైన్‌షాపులకు ఎన్నికల కోడ్ దెబ్బ

**డిపాజిట్ డబ్బును జప్తు చేస్తున్న పోలీసులు**

**ఇలాగైతే షాపులు మూసేస్తాం: యజమానులు**

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోడ్ పలు రంగాలపై ప్రభావం చూపిస్తున్నది. కోడ్ అమలులోకి వచ్చిన మరుక్షణం నుంచి రంగంలోకి దిగిన పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలను ముమ్మరం చేశారు. భారీ సంఖ్యలో వాహనాలలో తరలిస్తున్న నగదు, మద్యం, బంగారం, ఆభరణాలను సీజ్ చేస్తున్నారు. వీటికి సంబంధించి యజమానులు సరైన ఆధారాలు, అందుకు సంబంధించిన పత్రాలు చూపిస్తేనే తిరిగి వారికి ఇచ్చేస్తున్నారు. తాజాగా, ఎన్నికల కోడ్ ప్రభావం రాష్ట్రంలోని వైన్స్ షాపులపై తీవ్రంగా పడింది. ఎన్నికల నిబంధనల ప్రకారం డబ్బు, మద్యం విషయంలో నియంత్రణలు ఉన్నాయి. రూ.50 వేల కంటే ఎక్కువగా ఎక్కడికీ తరలించడానికి వీల్లేదు.
అయితే, మద్యం షాపుల నిర్వాహకులు ఎన్నికల కోడ్ నిబంధనలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వైన్స్ షాపులు, బార్‌లలో రోజూవారి కలెక్షన్‌ను బ్యాంకులో డిపాజిట్ చేయడానికి వెళుతున్న సమయంలో తనిఖీలలో భాగంగా పట్టుబడ్డ డబ్బును అధికారులు సీజ్ చేస్తున్నారు. ఇలా పట్టుబడిన సమయంలో వైన్స్ షాప్ లేదా బార్ షాప్‌కు సంబంధించిన ఉద్యోగి నగదుకు సంబంధించిన వివరాలు, సరైన లైసెన్స్ పత్రాలు అధికారులకు చూపించినప్పటికీ పోలీసులు విడిచిపెట్టడం లేదని సంబంధిత షాపుల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయంపై రాష్ట్ర ఎన్నికల అధికారికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశామనీ, అయినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేదని వాపోతున్నారు. వైన్స్ షాపుల దగ్గర పోలీసులు దౌర్జన్యం చేస్తున్నారనీ పరిస్థితి ఇలాగే కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా వైన్స్ షాపులను మూసివేస్తామని హెచ్చరిస్తున్నారు. ప్రతీ ఏటా రూ.వేల కోట్ల ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాకు తాము జమ చేస్తుంటే మమ్మల్నే దొంగలుగా చూస్తారా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఉద్యోగి వివరాలు, షాపు లైసెన్స్ పత్రాలు ఉన్నప్పటికీ డబ్బులు సీజ్ చేస్తామంటే వైన్స్ షాపులు పూర్తిగా మూసివేసి ఇంట్లో కూర్చుంటామని హెచ్చరించారు.

## రజాకార్ సినిమాను నిలుపుదల చేయాలి

కేంద్ర ఎన్నికల సంఘానికి, సెన్సార్ బోర్డుకు సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఫిర్యాదు

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రజాకార్ సినిమాను నిలుపుదల చేయాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ డిమాండ్ చేశారు. రజాకార్ సినిమాను నిలుపుదల చేయాలని కోరుతూ కేంద్ర ఎన్నికల సంఘంతోపాటు, సెన్సార్ బోర్డుకు ఫిర్యాదు చేసినట్టు నారాయణ తెలిపారు. ఫిర్యాదు అనంతరం నారాయణ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. రజాకార్ సినిమా పేరుతో బీజేపీ నేతలు చరిత్రను వక్రదారి పట్టిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో బీజేపీ నేతలు మత విద్వేషాలను రెచ్చగొట్టి ఓట్లు పొందే ప్రయత్నం చేస్తున్నారని నారాయణ మండిపడ్డారు. బీజేపీ నేత గూడూరు నారాయణ రెడ్డి రజాకార్ సినిమాకు ఫైనాన్స్ చేశారని.. రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణలో సాయుధ పోరాటం జరిగిందని తెలిపారు. కానీ బీజేపీ మాత్రం సాయుధ పోరాటాన్ని విముక్తి పోరాటంగా చూస్తోందని.. బీజేపీ నేతలు ఇలాంటి ప్రయత్నాల వల్ల చరిత్ర హీనులుగా మిగిలిపోతారని విమర్శించారు. రజాకార్ సినిమాని విడుదల కాకుండా నిలిపివేయాలని, రజకార్ సినిమా విడుదలైతే మత విద్వేషాలు రెచ్చగొట్టినట్టు అవుతుందని నారాయణ మండిపడ్డారు.

## డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ పరీక్ష ఫైనల్ కీ విడుదల

**నేటి నుంచి కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో**

**ప్రకటించిన టిఎస్‌పిఎస్‌సి**

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని డ్రగ్స్ కంట్రోలన అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌లోని డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ పోస్టులకు నిర్వహించిన పరీక్షకు సంబంధించిన ఫైనల్ కీ విడుదలయింది. ఇందుకు సంబంధించిన ఫైనల్ కీని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) తమ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరచినట్టు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఇందుకు సంబంధించిన పరీక్షను మే 19న నిర్వహించారు. ఈ పరీక్షకు సంబంధించిన ప్రాథమిక కీని మే 27న విడుదల చేశారు. అనంతరం ప్రాథమిక కీపై అభ్యంతరాలను జూన్ 1, నుంచి 3 వరకు స్వీకరించినట్టు కమిషన్ తెలిపింది. వచ్చిన అభ్యంతరాలను నిపుణుల కమిటీ పరిశీలించి ఫైనల్ కీని విడుదల చేసినట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఫైనల్ కీని నేటి(శనివారం) నుంచి కమిషన్ వెబ్‌సైట్ అభ్యర్థులు చూసుకోవచ్చని కమిషన్ ప్రకటనలో తెలిపింది. ఫైనల్ కీపై ఎటువంటి అభ్యంతరాలను స్వీకరించబడవని కమిషన్ స్పష్టం చేసింది.




సమావేశంలో మాట్లాడుతున్న అంజిరెడ్డి, దుర్గాప్రసాద్ తదితరులు

## తెలుగు రాష్ట్రాల్లో సింగిల్‌పర్మిట్ విధానం అమలు చేయాలి

రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంజిరెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వెళ్తే అదనపు ట్యాక్స్‌ను వసూలు చేస్తున్నారని ఇరు ప్రభుత్వాలు చర్చించుకుని సింగిల్ పర్మిట్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సి.అంజిరెడ్డి కోరారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రీన్‌టాక్స్ పెంచడం వల్ల వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఆటాక్స్‌ను రద్దు చేయాలన్నారు. జిఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత బోర్డర్‌లో ఉన్న ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులు తీసివేసినట్లు మినిస్ట్రీ ఆఫ్ రోడ్‌వేస్ గైడ్‌లైన్స్ ప్రకారం తెలంగాణలో ఉన్న బోర్డర్ చెక్‌పోస్టులను ఎత్తివేయాలన్నారు. అలాగే నగరశివారులో లారీల పార్కింగ్‌కొరకు భూమిని కేటాయించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు కూడాలారీ ఓనర్స్ ఎదుర్కుంటున్న సమస్యలను వారి మెనిఫెస్టోల్లో పెట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.దుర్గాప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ అబ్దుల్‌బారి, లీగల్‌సెల్ అడ్వయిజర్ ఎం.మదన్ మోహన్, కె.నాగేశ్వర్‌రావు, జగన్నాథరెడ్డి, సమ్మిరెడ్డి, సలావుద్దీన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## అమరులను యాది చేసుకుందాం

● హక్కుల సాధనకు పోరాడుదాం: గౌడ, కల్లుగీత సంఘాల పిలుపు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 20, ప్రభాతవార్త:** బొమ్మగాని ధర్మభిక్షం, ఎస్ఆర్ దాట్ల నాయకత్వంలో గీత కార్మికుల సమస్యలపై ఉద్యమాలను నిర్వహించారో అదే పంథాలో ప్రస్తుతం కూడా కల్లుగీత కార్మిక సంఘం ముందుకు సాగుతోందని వక్తలు పునరుద్ఘాటించారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సంఘం ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించి అనేక హక్కులు సాధించడం జరిగిందని పేర్కొన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ అధ్యక్షతన సంఘం 66 ఏళ్ళ ఉత్సవాలు, సాంస్కృతిక సంబురాలు జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన నీరా, తాటి, ఈత ఉత్పత్తులు, స్వచ్ఛమైన కల్లు, సేఫ్టీమోకు, సర్దార్ సర్వాయిపాపన్న జీవిత చిత్రాల ఎగ్జిబిషన్ ఆకర్షణీయంగా నిలిచాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి పెద్దసంఖ్యలో గీత కార్మికులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న గౌడ కల్లుగీత సంఘాల సమన్వయకమిటటీ రాష్ట్ర చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్ మాట్లాడుతూ నాడు సంఘం నాయకులు వేలం పాటల విధానానికి వ్యతిరేకంగా పోరాడి సొసైటీలను ఏర్పాటు చేశారని, మహిపూజ్ చట్టాన్ని రద్దు చేయించి చెట్టుపై హక్కు గీత కార్మికులకే కల్పించారని అన్నారు. అటువంటి మహనీయుల త్యాగం మరువలేనిదన్నారు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ పార్టీలకతీతంగా గీత కార్మికులను సమీకరించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. సోదర సంఘాలతో కలిసి ముందుకు పోతున్నామన్నారు. ఈ సమావేశంలో గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అయిలి వెంకన్నగౌడ్, గౌడ ఐక్యసాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్, కెజికెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.వెంకటనర్సయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.కృష్ణస్వామిగౌడ్, బోయపల్లి సుధాకర్‌గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు గౌనీ వెంకన్న, బల్నే వెంకటమల్లయ్య, ఎస్.రమేశ్‌గౌడ్, గాలి అంజయ్య పామను గుల్ల అచాలు, మడ్డి అంజిబాబు, రాగిరి కృష్ణయ్య, అబ్బగాని బిక్షం, అంతటి అశోక్, కొండ వెంకన్న, రాచకొండ వెంకట్‌గౌడ్, కుర్ర ఉప్పలయ్య, కంకటి రాజన్న, యమగని ఎంకన్న, తండా రాముడు, దొంకెల రామన్న, బబ్బూరి ఉప్పలయ్య, గౌని సాంబయ్య, మెరుగు వీరస్వామి, తాళ్లపల్లి నరసయ్య, నడిమింటి ఆశన్నగౌడ్, గడ్డమీద జంగన్న గౌడ్, అంబాల శ్రీనివాస్‌గౌడ్, భీమగాని చంద్రయ్య, మాటూరి బాలరాజ గౌడ్, గుణగంటి మోహన్, బుర్ర శ్రీనివాస్, బండి కుమార్, కప్పల లింగం, సట్ల ప్రభాకర్, అన్నపూర్ణ, ఎం.స్వర్ణ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఉత్సవాల్లో పాల్గొన్న బాలగౌని బాల రాజ్‌గౌడ్, ఎం.వి.రమణ, అయిలి వెంకన్నగౌడ్ తదితరులు




# బిఆర్ఎస్‌లో చేరిన రావుల చంద్రశేఖర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 20:** టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సమక్షంలో బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. శుక్రవారంనాడు తెలంగాణ భవన్‌లో ఆయన చేరిక కార్యక్రమం జరిగింది. గతంలో రావుల చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి కెసిఆర్‌తో ఎన్నో సందర్భాలలో కలిసి వేదికలు పంచుకున్నారని కెటిఆర్ గుర్తు చేశారు. మళ్లీ అవన్ని పునరావృతం కావాలని... భవిష్యత్‌లో గొప్పగా కలిసి పనిచేయాలని కోరారు. చంద్రశేఖర్‌రెడ్డి తన అనుచరులను పార్టీలోకి వచ్చినందుకు స్వాగతం పలికారు. తమ రాకతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వంద ఏనుగుల బలం వచ్చిందని ప్రశంసించారు. కెసిఆర్ రెండు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో అభివృద్ధి జరిగిందని మంత్రి కెటిఆర్ అన్నారు. రైతుబంధు కింద రూ.73వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు రెండుసార్లు రుణమాఫీ చేశామని చెప్పారు. ఎన్నికలు జరిగేలోపు మిగిలిన అందరికీ రుణమాఫీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 13లక్షల మంది ఆడబిడ్డల పెళ్లికి కళ్యాణ లక్ష్మి ఇచ్చామని గుర్తు చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక ప్రభుత్వ వైద్యశాల లేకపోతే.. ఐదు వైద్య కళాశాలలు ఏర్పాటు చేశామని తెలిపారు. గురుకులాల్లో 6.50 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. మళ్లీ బిఆర్ఎస్ గెలిస్తే... రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం ఇస్తామని వెల్లడించారు. 55 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ ఏం చేసిందో చెప్పాలని మంత్రి కెటిఆర్ ప్రశ్నించారు. పాలమూరు జిల్లా పచ్చబడుతుంటే ప్రతిపక్షాలకు కళ్లు ఎర్రబడుతున్నాయని మండిపడ్డారు. ఒకప్పుడు వలసలకు కేరాఫ్‌గా ఉన్న పాలమూరు ఇప్పుడు ఇరిగేషన్‌కు కేరాఫ్‌గా మారిందని తెలిపారు. సముద్ర తీరం లేకుండా మత్స్య సంపద పెరుగుతున్న రాష్ట్రాల్లో తెలంగాణదే నంబర్ స్థానమని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గృహలక్ష్మి పథకంపై హైకోర్టు స్టే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 20:** షెడ్యూల్ ప్రాంతాల్లో గృహలక్ష్మి పథకంపై తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. గిరిజనేతరులకు ఇళ్ల నిర్మాణానికి సాయం చేస్తున్నారని ఆదివాసీ సేన ప్రధాన కార్యదర్శి సాయిబాబు ఉన్నత న్యాయస్థానంలో పిటీషన్ దాఖలు చేశారు. ఐదో షెడ్యూల్డ్ నిబంధనలు అమలు చేసేలా ఆదేశించాలని కోరారు. పిటీషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు ధర్మాసనం... షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గృహలక్ష్మి పథకం అమలుపై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కౌంటర్లు వేయాలని ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ నవంబర్ 6కి వాయిదా పడింది.

## గగన్‌యాన్

# తొలి టెస్టింగ్ ప్రయోగం నేడే

## మానవసహిత అంతరిక్ష యాత్రలకు శ్రీకారం



శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదికపై నింగికి గురిపెట్టిన గగన్‌యాన్ టెస్టింగ్ రాకెట్

**శ్రీహారికోట (తడ), అక్టోబరు 20 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ తొలి మానవ సహిత అంతరిక్ష యాత్రకు శనివారం ఉదయం శ్రీకారం చుట్టనుంది. అంత రిక్షంలో వ్యోమ గాములను ప్రవేశపెట్టే టప్పుడు ప్రమాద పరిస్థి తులు ఎదుర్కోవడానికి అవసరమైన జాగ్రత్తలు తీసుకునేందుకు క్రూ ఎస్కేప్ సిస్టం ప్రయోగం చేపడుతున్నారు. శ్రీహరికోట నుంచి గగన్‌యాన్ టెస్ట్ వెహికల్ టివి-డి1 పేరుతో ఒక రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఈ రాకెట్ క్రూ మాడ్యూల్ అనే పరికరాన్ని అంతరిక్షంలోకి మోసుకెళ్లనుంది. ఈ క్రూ మాడ్యూల్‌లో ఎటువంటి ఉపగ్రహాలు ఉండవు. భవిష్యత్‌లో వ్యోమగాములు కూర్చు నేందుకు ఉండే ఏర్పాట్లు అమర్చి ఉన్నారు. దీన్ని రాకెట్ అంతరిక్షంలోని 16.9 కిలోమీటర్ల దూరంలో విడిచిపెట్టాల్సి ఉంది. అక్కడి నుంచి ఈ క్రూ మాడ్యూల్‌కు అమర్చిన శక్తివంతమైన కవర్లు, అడాప్టర్లు వంటివి పనిచేసి పారాచూట్ల సహాయంతో క్షేమంగా దిగే సౌకర్యాలు అమర్చారు. శ్రీహరికోటకు కనీసం 10 కిలోమీటర్ల దూరంలో ఈ క్రూ మాడ్యూల్ పారాచూట్ల సహాయంతో భద్రంగా దిగితే దాన్ని నావిగేషన్ సిస్టం ద్వారా గుర్తించి ఒడలపై వెళ్లి తిరిగి భూమార్గాన్ని పట్టిస్తారు. వ్యోమగాములు తప్పించుకునేందుకు ఈ ఎస్కేప్ సిస్టం వంటి పరిశోధనలు మరో రెండు జరగాల్సి ఉంది.

# పాకిస్థాన్‌పై ఆస్ట్రేలియా ఘనవిజయం

**బెంగళూరు, అక్టోబరు 20 :** గెలిచే మ్యాచ్ ఓడటం..ఓడే మ్యాచ్ గెలవడం పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు వెన్నతోపెట్టిన విద్య..ఎప్పుడెలా ఆడతారో తెలియని పాకిస్థాన్ ఎప్పటిలాగే కీలక మ్యాచ్‌లో గెలిచే అవకాశాలు కల్పించుకుని మరీ ఒత్తిడికి తట్టుకోలేక చిత్తైంది. ఆస్ట్రేలియా నిర్దేశించిన 368

## 62 పరుగుల తేడాతో గెలుపు

పరుగుల లక్ష్య ఛేదనలో అదిరిపోయే ఆరంభం దక్కినా మిడిలార్డర్ వైఫల్యంతో పాకిస్థాన్ మరో ఓటమి మూటగట్టుకుంది. భారీ లక్ష్య చేధనలో 45.3 ఓవర్లలో 305 పరుగులకు ఆలౌటైంది. ఫలితంగా ఆసీస్ 62పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. బెంగళూరు వేదికగా శుక్రవారం జరిగిన ఆస్ట్రేలియా -పాకిస్థాన్ మ్యాచ్‌లో హైస్కోరింగ్ థ్రిల్లర్‌లో కంగారూలు ..బ్యాట్‌తో పాటు బంతితోనూ రాణించి ఈమెగా టోర్నిలో రెండో విజయాన్ని అందుకున్నారు. భారీ లక్ష్యచేధనలో పాకిస్థాన్‌కు ఓపెనర్లు అబ్దుల్లా షఫీక్, ఇమాముల్ హక్ శుభారంభం అందించారు. చెరో హాఫ్ సెంచరీతో సత్తాచాటారు. 21ఓవర్లలో 134 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన తర్వాత కాసేపటికే మరో ఓపెనర్ ఇమాముల్ హక్ (70)ను సైతం స్టయినిస్ అవుట్ చేశాడు.

ఆతర్వాత వచ్చిన బాబర్ అజమ్ 18పరుగులకే పెవిలియన్ చేరడంతో 175 పరుగులకు పాకిస్తాన్ 3వికెట్లు కోల్పోయింది. మిడిల్ ఆర్డర్‌లో మహ్మద్ రిజ్వాన్ 46, సయ్యద్ షకీల్ 30పరుగులతో పోరాడినప్పటికీ ..కీలక సమయంలో అవుటయ్యారు. ఆతర్వాత వచ్చిన బ్యాటర్లు వచ్చినోళ్ల వచ్చినట్లుగా వెనుదిరిగారు. అంతకుముందు టాస్ గెలిచిన పాకిస్థాన్ బౌలింగ్ ఎంచుకోగా ..బ్యాటింగ్ చేపట్టిన ఆస్ట్రేలియాకు ఓపెనర్లు అదిరే ఆరంభాన్ని ఇచ్చారు. వార్నర్, మిచెల్ మార్ష్ సెంచరీలతో విరుచుకు పడటంతో తొలి వికెట్‌కు 259 పరుగులు భాగస్వామ్యం నమోదైంది. 108 బంతులు ఎదుర్కొన్న మార్ష్..10ఫోర్లు ,9 సిక్సర్లతో 121 పరుగులు చేశాడు. 124 బాల్స్ ఆడిన డేవిడ్ వార్నర్ 14ఫోర్లు, 9సిక్సర్ల సాయంతో 163 పరుగులు చేసి వెనుదిరిగాడు.




వీరిద్దరి జోరుతో ఆస్ట్రేలియా ఒకదశలో 400చేసేలా కనిపించింది. అయితే ఆసీస్ మిడిలార్డర్ వైఫల్యానికి తోడు పాకిస్థాన్ బౌలర్ షాహీన్ అఫ్రిది కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ఆసీస్ 367 పరుగులకే పరిమితమైంది. పాకిస్థాన్ బౌలర్లలో షాహిన్ అఫ్రిదీ ఐదువికెట్లు పడగొట్టారు. అద్భుత సెంచరీతో ఆసీస్ భారీస్కోర్‌కు బాటలు వేసిన వార్నర్‌కు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు దక్కింది.

# కారును పోలిన గుర్తులు.. బిఆర్ఎస్ పిటిషన్లు కొట్టివేత

## ఎన్నికల గుర్తు పిటిషన్లు తిరస్కరించిన సుప్రీంకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 20:** ఎన్నికల గుర్తులపై బిఆర్ఎస్ వేసిన పిటిషన్లను సుప్రీంకోర్టు తిరస్కరించింది. కారును పోలిన గుర్తులు రద్దు చేయాలని వేసిన 2 పిటీషన్లను కొట్టివేసింది. హైకోర్టు కొట్టివేసిన పిటిషన్‌పై ఆలస్యంగా వచ్చారని సుప్రీంకోర్టు పేర్కొంది. అధికార పార్టీగా ఉండి 240 రోజులు ఆలస్యంగా ఎలా వస్తారని ప్రశ్నించింది. పిటిషన్‌ను విచారించడం సాధ్యం కాదని న్యాయస్థానం తేల్చి చెప్పింది. రోడ్డు రోలర్, చపాతీ రోలర్ గుర్తులు రద్దు చేయాలన్న బిఆర్ఎస్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఓటర్లు... గుర్తులకు తేడా తెలియనంత నిరక్షరాస్యులు కాదని పేర్కొంది. ఎన్నికల షెడ్యూల్ ఇచ్చాకే ఇలాంటివి గుర్తుకొస్తాయా అని అడిగింది. ఇలాంటి పిటీషన్లతో ఎన్నికలు వాయిదా కోరుకుంటున్నారా అని న్యాయస్థానం ప్రశ్నించింది. పిటీషన్లపై విచారణ చేపట్టేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. దీనిపై హైకోర్టుకు వెళ్లేందుకు అవకాశం ఇవ్వాలని బిఆర్ఎస్ తరపు న్యాయవాదులు ధర్మాసనాన్ని కోరగా... మెరిట్స్ ఆధారంగానే హైకోర్టు విచారణ ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

కారును పోలిన వాటిని ఎన్నికల గుర్తుల జాబితా నుంచి తొలగించాలంటూ ఇటీవలే ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను బిఆర్ఎస్ ఉపసంహరించుకుంది. కారును పోలిన ఆటో, చపాతీ రోలర్, రోడ్డు రోలర్ తదితర గుర్తులతో బిఆర్ఎస్ నష్టపోతోందని, వాటిని జాబితా నుంచి తొలగించాలని పార్టీ తరఫున ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ పురుషేంద్ర కౌరవ్ ఏకసభ్య ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. అయితే కొన్ని కారణాల రీత్యా తమ పిటీషన్‌ను ఉపసంహరించుకుంటున్నామని, అందుకు అనుమతించాలని బిఆర్ఎస్ తరఫున సీనియర్ న్యాయవాది మీనాక్షి అరోడా ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు. అందుకు న్యాయస్థానం అనుమతించింది. మరోవైపు ఇటీవలే కేంద్ర ఎన్నికల సంఘాన్ని బిఆర్ఎసన ఎంపీల బృందం కలిసింది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తును పోలిన గుర్తులు వేరే వారికి కేటాయించవద్దని, వారు సీఈసీకి విజ్ఞప్తి చేశారు. గతంలో ఇలాంటి గుర్తుల వల్ల తమ పార్టీకి రావాల్సి ఓట్లు కోల్పోయినట్లు ఎంపీలు పేర్కొన్నారు. ఈ విషయాన్ని గతంలోనూ ఎన్నికల సంఘం దృష్టికి తీసుకువచ్చినట్లు వివరించారు. ఇటీవల పలు గుర్తింపు పొందని పార్టీలకు కేటాయించిన గుర్తుల్లో కారు గుర్తును పోలిన విధంగా ఉన్న వాటి విషయంలో పునఃసమీక్ష చేయాలని బిఆర్ఎస్ ఎంపీలు కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు.

# బతుకమ్మ పూలకు కొరత.. ఆకాశాన్నంటుతున్న ధరలు

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో తెలంగాలంగాణలో పూలకు డిమాండ్ పెరిగి వాటికి కొరత ఏర్పడింది. హైదరాబాద్‌తో పాటు, రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఏకంగా 10 నుండి 20 అడుగులకు పైగా బతుకమ్మలను రూపొందిస్తున్నారు. వీటికి పెద్ద ఎత్తున పూలు అవసరం ఉంటుంది. అసలే పూలు దొరకని పరిస్థితుల్లో ఈ భారీ బతుకమ్మలతో సామాన్యులకు పూల కొనుగోలు ఆర్థిక భారంతో పాటు, పెద్ద సమస్యగా తయారైంది.

## విదేశాల నుండి సైతం తెప్పిస్తున్న పూలు

కొందరు అయితే విదేశాల నుండి రకరకాల పూలను తెప్పించి బతుకమ్మలను రూపొందిస్తున్నారు. బతుకమ్మ పేర్చడంలో ముఖ్యంగా తంగేడు, గునుగు పూలకు తీవ్రమైన కొరత ఏర్పడింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మార్కెట్లలో తంగేడు పూలు తగ్గిపోయాయి. గతంలో పట్టణాల్లో బతుకమ్మ పండుగకు ముందు ట్రాక్టర్ల కొద్దీ గునుగు, తంగేడు పూలు తెచ్చి అమ్మకానికి పెట్టేవారు. అయితే ఈసారి మోపులు కూడా రాలేదు. ఒకప్పుడు 30 రూపాయలు పెడితే బతుకమ్మకు సరిపడా వచ్చే పువ్వులు ఇప్పుడు 500 రూపాయలు ఖర్చు చేసినా ఒక చుట్టుకు రావడం లేదు. గ్రామాల్లో అయితే అసలు తంగేడు దొరకడం లేదు. ఇక గునుగు పూలు విషయానకి వస్తే గ్రామాల్లో సైతం దొరకని పరిస్థితి ఉంది. అలాగే కూరగాయలు, మిర్చి తోటల మధ్య విరివిగా పెరిగే సీతమ్మ జడ పూలు కూడా కనుమరుగై ఎక్కడో కాని కనిపించడం లేదు. పొలాలు, కూరగాయల తోటల్లో విచ్చలవిడిగా పురుగు మందులను వినియోగిస్తుండడంతో గునుగు, సీతమ్మ జడ పూలు వంటివి అంతరిస్తున్నట్లు పలువురు చెబుతున్నారు. దీంతో ఏ పువ్వు ముట్టుకున్నా మస్తు రేట్లు పలుకుతున్నాయి. గత ఏడాది 100 రూపాయలకు వచ్చేన గునుగు మోపును ఈసారి వరంగల్, కరీంనగర్, మెదక్ తదితర మార్కెట్లలో 600 రూపాయల వరకూ అమ్మారు. హైదరాబాద్‌లో అయితే 700 నుండి 800 రూపాయల వరకూ అమ్మారు. పిడుకెడు కూడా లేని గునుగు పూల కట్టను 80 నుండి 100 రూపాయల వరకూ విక్రయించి సొమ్ము చేసుకున్నారు. అలాగే బతుకమ్మకు ఒక్క వరుసకు అవసరమైన తంగేడు పూలు నల్లగొండ, కరీంనగర్ తదితర ప్రాంతాల్లో 300 నుండి 400 రూపాయల వరకూ, హైదరాబాద్‌లో 500 నుండి 600 వరకూ అమ్ముతున్నారు. రెండు వరుసలకు కావాల్సినంత సీతమ్మ జడ పువ్వు 500 రూపాయలు చెబుతున్నారు. బతుకమ్మ పండుగకు తీవ్రంగా పువ్వుల కొరత ఏర్పడటంతో చివరకు వ్యాపారులు కాగితం బతుకమ్మలను తయారు చేస్తూ జోరుగా విక్రయాలు చేస్తున్నారు. కాగితం బతుకమ్మలు 150 రూపాయల నుండి 300 రూపాయల వకూ విక్రస్తున్నారు. భారీ రేట్లతో పూలను కొన లేక పలువురు కాగితం, ప్లాస్టిక్ బతుకమ్మలను కొనుగోలు చేస్తున్నారు.

# జయప్రదకు జైలు శిక్ష విధించిన చెన్నై కోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 20:** సీనియర్ సినీ నటి, మాజీ ఎంపీ జయప్రదకు బిగ్ షాక్ తగిలింది. ఆమెకు చెన్నై కోర్టు ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ శుక్రవారం తీర్పును వెల్లడించింది. అలాగే, జరిమానా కూడా విధించింది. వివరాల ప్రకారం.. తమిళనాడులోని ఎగ్మోర్ కోర్టు జయప్రదకు ఆరు నెలలు జైలు శిక్ష విధించింది. అయితే, చెన్నైకి చెందిన రామ్‌కుమార్, రాజబాబుతో కలిసి జయప్రద అన్నారోడ్డులో ఓ సినిమా థియేటర్‌ను నడిపించారు.

కాగా, ఈ సినిమా థియేటర్‌లో పనిచేసే కార్మికులు నుంచి వసూలు చేసిన ఈఎస్ఐ మొత్తాన్ని చెల్లించలేదని కార్మిక భీమా కార్పొరేషన్ కోర్టులో పిటీషన్ వేసింది.

దీనిపై కోర్టు శుక్రవారం విచారణ చేపట్టింది. అయితే దీనిపై విచారణ జరిపిన కోర్టు... జయప్రదతో పాటుగా మరో ముగ్గురికి ఎగ్మోర్ కోర్టు ఆర్నెళ్లు జైలు శిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించింది. అలాగే, ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున జరిమానా విధించింది.

# ప్రగతిభవన్‌కు ఇసి నోటీసులు

## ఎన్నికల కోడ్ ఉల్లంఘన: కాంగ్రెస్ నేత నిరంజన్

**హైదరాబాద్, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి అధికారిక నివాసం ప్రగతి భవన్‌కు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసింది. పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారనే ఫిర్యాదు మేరకు నోటీసులు జారీ అయినట్లు తెలుస్తోంది. ప్రగతి భవన్ సిఎం అధికారిక భవనం అయినప్పటికీ, అందులో బిఆర్ఎస్ కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ పిర్యాదు చేసింది. ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు బిఫామ్‌లు పంచుతూ రాజకీయ కార్యకలాపాలకు వినియోగించుకుంటున్నారని ఇది ఎన్నిక ప్రవర్తనా నియమావళికి విరుద్ధమని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ ఆరోపించారు. గాంధీభవన్‌లో శుక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ ఎన్నికల కమీషన్‌కు అనేకసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన చెందారు. కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి రాష్ట్రంలో అధికారంలో వున్న బిఆర్ఎస్ రెండూ తమ అధికారాలను యథేచ్చగా వినియోగిస్తూ ఓటర్లను ప్రభావితం చేస్తున్నాయని విమర్శించారు. తెలంగాణలోని బిజెపి కీలకనేత ఇంద్రసేనారెడ్డికి గవర్నర్ పదవి ఇచ్చారు. ఆయన బిజెపిలో పనిచేయడంవల్లే ఈ పదవి లభించిందని ఇది తెలంగాణ ఓటర్లను ప్రభావితం చేసే చర్యేనని ఆయన అన్నారు.



టాస్క్‌ఫోర్స్‌కు పట్టుబడ్డ హవాలా నగదు

# టాస్క్‌ఫోర్స్‌కు పట్టుబడిన రూ.45.90 లక్షల హవాలా నగదు

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో హవాలా నగదు పట్టుబడుతూనే వుంది. ఇప్పటి వరకు పది కోట్ల రూపాయలకు పైగా హవాలా నగదు పట్టుబడగా తాజాగా శుక్రవారం నాడు 45.90 లక్షల రూపాయలు దొరికిపోయింది. ఈ సందరర్భంగా ద్విచక్ర వాహనంపై వెళుతున్న ముగ్గురు వ్యక్తులు కూడా పట్టు బడ్డారు. దీనికి సంబంధించిన వివరా లను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శుక్రవారం మీడియాకు వెల్లడిం చారు. రాజస్తాన్‌కు చెందిన మనోజ్ కుమారఖశర్మ (40) హైద రాబాద్‌కు చాలాకాలం క్రితం వలసవచ్చి గోషామహల్‌లోని ఓ స్టీల్ దుకాణం లో పనిచేస్తున్నాడు. కొంతకాలంగా ఇతను సైడ్ బిజి నెస్‌గా హవాలా నగదును తరలించడంలో పాలు పంచుకుం టున్నాడు. ఇతనికి మరికొందరు మిత్రులు కూడా వున్నారు. దేశ వ్యాప్తంగా అన్ని నగరాలకు ఇతను హవాలా నగదును తకలిస్తుంటాడు. ఇతని మిత్రు లు భోలక్‌పూర్‌కు చెందిన సయ్యద్ షా రహీముద్దీన్ ఖాద్రీ (35) (ఇతను స్క్రాప్ వ్యాపారి). మహమ్మద్ జాకీర్ హుస్సేన్ (44) (ఇతను చిరు వ్యాపారి) కూడా ఇదే గోల్ మాల్ వ్యాపారం చేస్తుంటారు. కాగా శుక్రవారం నాడు మనోజ్ కుమార్ తన ఇద్దరు మిత్రులతో కలిసి కొందరి వద్ద 45.90 లక్షల రూపాయల హవాలా నగదు వసూలు చేసి దానిని వేరే వ్యక్తులకు ఇచ్చే క్రమంలో అబిడ్స్‌లోని తాజ్‌మహల్ హోటల్‌కు వచ్చారు. ముగ్గురు ఒక ద్విచక్ర వాహనంపై రాగా దీనిపై ముందుగానే సమాచారం అ ందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్ నేతృ త్వంలోని పోలీసు బృందం దాడి చేసి పట్టుకుంది. ఈ సందర్భంగా మనోజ్ కుమార్ వద్ద 12 లక్షల 10 వేల రూపాయలు, రహీముద్దీన్ వద్ద 26 లక్షల 40 వేల రూపాయలు, జాకీర్ హుస్సేన్ వద్ద ఏడు లక్షల 40 వేల రూపా యలు పట్టుబడ్డాయి. పట్టుబడ్డ నగదును ఐటి శాఖ అధికారులకు అప్పగించి నిందితులను తదుపరి విచారణ నిమిత్తం అబిడ్స్ పోలీసులకు అప్పగించారు.

# బ్యాంకు ఖాతాలపై డేగ కన్ను

## ఎటిఎంల్లో నగదు రవాణాకు చెక్

## రూ.లక్ష పై బడిన లావాదేవీలపై నివేదిక

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బ్యాంకుల లావాదేవీలపై డేగ కన్ను పడింది. అసెంబ్లీ ఎన్నికల కారణంగా రాష్ట్రంలోని బ్యాంకులకు ఎన్నికల కోడ్ అమలవుతోంది. ఎన్నికల నిబంధనలను బ్యాంకులు విధిగా అమలు చేయాల్సి ఉంటుంది. బాన్యంకుల లావాదేవీలు, డిజిటల్ చెల్లింపులపై నిఘా పెడుతున్నారు. ప్రధానంగా హైదరాబాద్‌తో పాటు, రాష్ట్రంలోని జిల్లాల్లో బ్యాంకులు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ పాటించాల్సి ఉంది. ఏటీఎంల్లో నగదు రవాణా కోసం ఈఎస్ఎంఎస్ పోర్టల్లో లాగిన్ అవడంతో పాటు, వెంట సంబంధిత అనుమతి పత్రాలు తీసుకురావడం తప్పనిసరిగా అమలు చేయాలి. అలాగే అనుమానాస్పద ఖాతాల లావాదేవీలపై అలర్ట్‌గా ఉండటం తప్పనిసరి. ఇందులో భాగంగా ఈ నెల 9వ తేదీ నుండి లక్ష రూపాయలకు పైగా లావాదేవీలపై నివేదికలు ఇవ్వాల్సిందిగా జిల్లా ఎన్నికల అధికారి అయిన కలెక్టర్లు బ్యాంకులకు ఆదేశాలు జారీ చేశారు. వీటిలో 10 లక్షల రూపాయలకు పైగా జరిగిన లావాదేవీల వివరాలను ఆదాయపు పన్ను నోడల్ అధికారికి జిల్లా కలెక్టర్లు పంపనున్నారు.

అంతేకాకుండా ఒక ఖాతా నుండి అనేక ఖాతాలకు డబ్బులు బదిలీ చేసిన వివరాలను సైతం సేకరిస్తున్నారు. ఇక అభ్యర్థి నామినేషన్ వేశాక తదుపరి అటువంటి వారికి కొత్త ఖాతా ప్రారంభించాల్సి ఉంటుంది. ఇందుకు అనుగుణంగా బ్యాంకులు చెక్‌బుక్‌లను అందుబాటులో ఉంచుకోవాలి. బ్యాంకుల లావాదేవీలు, డిజటల్ చెల్లింపులపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేస్తున్నారు. డిజిటల్ లావాదేవీల పరిశీలన నిమిత్తం ఆయా బ్యాంకులకు సంబంధించిన సిబ్బందితో జిల్లా కలెక్టరేట్లలో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేస్తున్నారు. బ్యాంకు ఖాతాలోన్ల ఎక్కువ మొత్తంలో నగదు డిపాజిట్, ఇతర ఖాతాలకు ట్రాన్స్ ఫర్ చేయడం వంటి వాటి వివరాలు ఎప్పటికప్పుడు జిలానకలెక్టరుకు పంపించాల్సి ఉంటుంది.

# తెలంగాణలో కమ్యూనిస్టులను సందిగ్ధంలో పెట్టిన కాంగ్రెస్

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** 'ఇండియా'కూటమితో దేశవ్యాప్తంగా ఎన్‌డిఏ కూటమి ప్రత్యామ్నయంగా లౌకిక శక్తులతో బలమైన కూటమి నిర్మించాలనే ఆలోచనకు పురుటిలోనే సందికొట్టేలా కాంగ్రెస్ పెద్దన్న పాత్రలో వ్యవహరిస్తున్నది. తెలంగాణలో కమ్యూనిస్టులను కాంగ్రెస్ సందిగ్ధంలో పెట్టింది. తెలంగాణలో కమ్యూనిస్టులకు ఏ నియోజకవర్గాలు కేటాయిస్తారో అనే విషయం తేల్చకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. మధ్యప్రదేశ్‌లో ఇదే రీతిలో సమాజ్‌వాదిపార్టీ ప్రాతినిధ్యం వహిస్తున్న రెండు సిట్టింగ్ సీట్లలో కూడా కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించింది. దీనితో ఆగ్రహంతో వున్న అఃలేష్ యాదవ్ ీ౦ ఉత్తరప్రదేశ్‌లో ఇదే ధోరణి రేపు లోక్‌సభ ఎన్నికల సమయంలో అనుసరిస్తా" అంటూ హెచ్చరించారు. మధ్యప్రదేశ్‌లో ఒంటరి పోరుకు

## ఆగ్రహంతో మధ్యప్రదేశ్‌లో ఒంటరి పోరుకు ఆలోచిస్తున్న అఖిలేష్

ఆయన సిద్ధమైనారు. కాంగ్రెస్‌తో చేతులు కలిపే అంశాన్ని పున:పరిశీలన చేయాల్సి వుంటుందని ఆయన తేల్చివేశారు. కాంగ్రెస్ మిత్రలను మోసగిస్తుందని అఃలేష్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ పోటీ చేసే 18 స్థానాలలో ఎస్‌పి అభ్యర్థులను నిలిపింది. దీనివల్ల బిజెపికి లాభం కలుగుతుంది. తెలంగాణలో కమ్యూనిస్టులు ఒంటరి పోరాటం సంస్థాగత నిర్మాణం బలహీనంగా వుండటంతో సర్దుకుపోదాం అనే ధోరణితో వ్యవహరిస్తున్నారు. ఇది కమ్యూనిస్టులను మరింత చులకన చూడటానికి కాంగ్రెస్‌కు ఆయుధంగా మారింది. దీనితో తెలంగాణలో కాంగ్రెస్ ఇప్పటికి సిపిఐ సిపిఎం పొత్తు విషయం నాన్చుడు ధోరణి ప్రదర్శిస్తుండటంతో మిత్రులలో అసహనం వ్యక్తం అవుతోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను బిజెపిని ఓడించేందుకు కమ్యూనిస్టులు కాంగ్రెస్ చేతిని పట్టుకొనేందుకు సిద్ధమైనారు. సిపిఐ అందులో భాగంగా ఐదు నియోజకవర్గాల్లో పోటీ చేయాలని నిర్ణయించింది. బెల్లంపల్లి, హుస్నాబాద్, మునుగోడు, కొత్తగూడెం, వైరా ఐదు నియోజకవర్గాలు తమకు కేటాయించాలని కోరారు. కాంగ్రెస్ రెండు స్థానాలు ఇస్తామని ఒకటి మండలి సీటు ఇస్తామని హామి ఇచ్చినా ఇప్పటికి స్పష్టత కరువవడంతో అసంతృప్తితో రగిలిపోతున్నారు. సిపిఎం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భద్రాచలం, మధిర, పాలేరు మిర్యాలగూడ సీట్లను కోరుకోగా భద్రాచలం మధిరలో అభ్యర్థులను ప్రకటించారు పాలేరులో మాత్రం ఇంకా అభ్యర్థి ప్రకటనరాలేదు కానీ ఆ స్థానం కమ్యూనిస్టులకు ఇవ్వమనే స్పష్టమైన సంకేతం వెలువడుతున్నది. కాంగ్రెస్‌తో పొత్తు విషయంలో సర్ధుకుపోయే ధోరణిలో కమ్యూనిస్టులు ముందుకు వచ్చినా ఉభయ కమ్యూనిస్టులకు కేటాయించే అసెంబ్లీ స్థానాలపై ఇంకా కాంగ్రెస్ అనిశ్చితి సృష్టిస్తూ మిత్రులను హైరానాకు గురిచేస్తున్నది. కొత్తగూడెం, మునుగోడు స్థానాలను సిపిఐ కోరగా కాంగ్రెస్ కొత్తగూడెం చెన్నూరు స్థానాలను ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. కానీ తమకు మునుగోడే కావాలని ఇప్పటి వరకు పట్టుబడుతున్న సిపిఐ తాజాగా కాస్త మెత్తబడుతున్నట్లు సమాచారం. అవకాశం వుంటే మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గం ఇవ్వాలని లేని పక్షంలో చెన్నూరు నుంచి బరిలో దిగుతామని సంకేతాలు ఇస్తున్నట్లు సమాచారం. మిర్యాలగూడ, భద్రాచలంలేదా పాలేరు స్థానాలు సిపిఎం కోరగా ఇప్పటికే భద్రాచలం అభ్యర్థిని ప్రకటించింది. మిర్యాలగూడ స్థానంకు మాత్రం సరే అంటున్నది. మిర్యాలగూడ విషయంలో కూడా భరోసా ఇవ్వకుండానే కాంగ్రెస్ దాగుడుమూతలు ఆడుతోన్నది. కానీ పాలేరు విషయంలో ఎటు తేల్చడంలేదు. కాంగ్రెస్ పార్టీవర్గాలనుంచి వస్తున్న సమాచారం ప్రకారం పాలేరు విషయంలో సిఎంపికు మొండి చెయ్యి లభించే అవకాశం వుంది. ఖమ్మం జిల్లా నుంచి కనీసం ఒక్క సీటైనా ఇవ్వాలని సిపిఎం యాచిస్తున్నా వారికి ఫలితం దక్కుతుందా అని అంతా ఆసక్తిగా గమనిస్తున్నారు. సిపిఎంకు వైరా రిజర్వుడ్ నియోజకవర్గం టికెట్టు ఇస్తారని ప్రచారం జరిగినా అదికూడా దక్కదేమో అని భావిస్తున్నారు. సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క అక్కడ కాంగ్రెస్ అభ్యర్థిని బరిలో నిలుపాలని పట్టుదలతో వున్నట్టు ప్రచారం జరుగుతోంది. సిపిఐ చివరకు కొత్తగూడెం చెన్నూరు స్థానాలైనా ఇవ్వండని అంగీకరించినా ఆ సీట్లను కేటాయించేందు కూడా ఇంకా సూత్రపాయంగా నిర్ణయం తీసుకోలేదు దీనితో పొత్తుల విషయంలో కమ్యూనిస్టు కార్యకర్తలకు అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. ఆలస్యంగా టికెట్లు కేటాయిస్తే ప్రచారంకు తగిన సమయం కూడా చిక్కదేమో అని బాధను వ్యక్తం చేస్తున్నారు. బిఆర్ఎస్‌తో పాటు బిజెపి, ఎంఐఎం, కాంగ్రెస్ ప్రచారంలో దూసుకుపోతుంటే మేం ఇంకా ఎటూ పొత్తు తేల్చని కాంగ్రెస్ గుమ్మంలో తచ్చాడుతున్నామని ఇండియా కూటమిలో భాగమైన కమ్యూనిస్టులు ఆగ్రహంతో వున్నారు. కాంగ్రెస్ సంకీర్ణ కూటమి కట్టడంలో ఎప్పుడు భాగస్వామ్యపార్టీలను కలుపుకొని పోదు అందుకే అది విఫలప్రయత్నంగా మారుతుంది. ఎన్‌డిఏ కూటమి భాగస్వాములను కలుపుకుని పోతుంది. ఇంతెందుకు బీహార్ ముఖ్యమంత్రి నితేష్‌కుమార్ గురువారం మహాత్మాగాంధీ కేంద్రీయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో మాట్లాడుతూ బిజెపి నాయకులతో మిత్రుత్వం సజీవంగా వుంటుంది అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, బీహార్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ కేంద్ర మంత్రి రాధామోహన్ సింగ్ సమక్షంలో అన్నారు. మమత బెనర్జీని కాంగ్రెస్ నేత అధిరంజన్ చౌదరి తరుచూ విమర్శించడం ఆమెను కంటగింపుగా మారింది. తెలంగాణలో ఉభయ కమ్యూనిస్టులు, మధ్యప్రదేశ్‌లో సమాజ్‌వాదిపార్టీకి టికెట్లు కేటాయింపులో నిర్లక్ష్యయి ఇండియా" కూటమికి సెమిఫైనల్ ఎన్నికల్లోనే బీటలువారే దిశగా అడుగులు పడుతోన్నది.

# 'అనుకున్నవన్నీ జరగవు కొన్ని'
## 'అల్లరి' నరేష్‌చే పోస్టర్ లాంచ్

శ్రీరామ్ నిమ్మల, కలపాల మౌనిక జంటగా నటిస్తున్న చిత్రం 'అనుకున్నవన్నీ జరగవు కొన్ని' . శ్రీ'అనుకున్నవన్నీ జరగవు కొన్ని' శ్రీ భారత ఆర్ట్స్ సంస్థ నిర్మిసునతన్న ఈచిత్రానికి జి.సందీప్ దర్శకత్వం వహిస్తునాననరు.. తాజాగా ఈచిత్రం పోస్టర్‌ను అల్లరి నరేష్ విడుదల చేశారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. 'అనుకున్నవన్నీ జరగవు కొన్ని' టైటిల్ లాంచ్ చేయటం ఆనందంగా ఉందన్నారు.. పోస్టర్ ఆసక్తికరంగా ఉంద. దర్శకుడు నేను నటించిన సిల్లీ ఫెలోస్



చిత్రానికి అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశారని అనాననరు.. ఈచిత్రంతో దర్శకుడగా పరిచయం కావటం ఆనందంగా ఉందన్నారు. ఈసినిమా విజయవంతమై టీం అందరికీ మంచి పేరు రావాలని అన్నారు. దర్శకుడిగా సుదీప్ బిజీ కావాలన్నారు. హీరో శ్రీరామ్ నిమనమల మాట్లాడుతూ, క్రైమ్ కామెడీ థ్రిల్లర్ మూవీ అన్నారు.. నరేష్‌గారు క్రైమ్ కామెడీ జానర్ చిత్రాలెన్నో చేశారన్నారు.. ఈ టైటిల్ లాంచ్ చేయటానికి ఆయనే కరెక్ట్ అన్పించిందన్నారు.. సినిమా అవుట్ పుట్ బాగా వచ్చిందన్నారు. నవంబర్ 3న సినిమాను విడుదలచేస్తున్నామని తెలిపారు. దర్శకుడు సందీప్ మాట్లాడుతూ, దర్శకుడిగా తనకు తొలి చిత్రమన్నారు. క్రైమ్,కామెడీ నేపథ్యంలో తెరకెక్కించినట్టు తెలిపారు.. ఆర్టిస్టులు అద్భుతంగా నటించారన్నారు. అందరికీ ఈ చిత్రం నచ్చుతుందని అనాననరు. కామెడీని బాగా ఎంజాయ్ చేస్తారనాననరు. నవంబర్ 3న విడుదల కానున్న మా చిత్రాన్ని తప్పకుండా థియేటర్లలో చూడండి అని అనాననరు. కార్యక్రమంలో హీరోయిన్ మౌనిక తనకు అవకాశం రావటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

# నందమూరి కళ్యాణ్‌రామ్ భారీ బడ్జెట్ చిత్రం ప్రారంభం

ఎప్పటికపుడు డిఫరెంట్ మూవీస్, రోల్స్‌తోమెప్పిస్తూ యాక్టర్‌గా తన వెర్సటాలిటీని నిరూపించుకుంటూ ప్రేక్షకుల హృదయాల్లో తనదైన స్థానాన్ని సంపాదించుకున్నస్టార్ నందమూరి కళ్యాణ్ రామ్... ఆయన హీరోగా అశోక క్రియేషన్స్ , ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై ఓభారీ బడ్జెట్ చిత్రం శుక్రవారం లాంఛనంగా ప్రారంభమైంది.. నయీ మంజ్రేకర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. లేడీ అమితాబ్‌బచ్చన్ విజయశాంతి ఇందులో ఓకీలక పాత్రను పోషిస్తుండటం విశేషం... ఈసినిమా ప్రారంభోత్సవ వేడుకలో చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు సెలబ్రిటీలు పాల్గొన్నారు. ముహూర్తపు సన్నివేశానికి విజయశాంతి క్లాప్ ఇవ్వగా, మురళీ మోమన్ కెమెరా స్విచ్చాన్ చేశారు.. ముప్పా



వెంకయ్య చౌదరి స్క్రిప్టు అందించారు.. భారీ బడ్జెట్, హై టెక్నికల్ వాల్యూస్‌తో రూపొందుతున్న ఈచిత్రానికి ప్రదీప్ చిలుకూరి పవర్‌ఫుల్ స్క్రిప్టును సిద్ధం చేయటంతోపాటు దర్శకత్వం వహిస్తున్నారు. ముప్పా వెంకయ్య సమర్పణలోఅశోక్ వర్ధనన ముప్పా, సునీశ్ బలుసు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. కళ్యాణ్‌రామ్ కెరీర్‌లోఈసినిమా ఓమైల్ స్టోన్ మూవీగా నిలిచిపోయేలా, ఆయన పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుంది.. త్వరలోనే ఈసినిమాలో నటించబోయే ఇతర నటీనటులు, ఇతర వివరాలను త్వరలోనే తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# బేబి కాంబో రిపీట్... కొత్త సినిమా ప్రకటన


ఈ ఇయర్ టాలీవుడ్ కల్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది బేబి..సినిమా అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుని ఘన విజయం సాధించింది.. ఈ బ్లాక్‌బస్టర్ కాంబోమళ్లీ రిపీట్ అవుతోంది.. ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య హీరో హీరోయిన్లుగా 100 కోట్ల గ్రాసింగ్ ప్రొడక్షన్ హౌస్ మాస్ మూవీమేకర్స్ కలర్ ఫొటో తో నేషనల్ అవార్డు గెల్చుకున్న బ్యానర్ అమృతా ప్రొడక్షన్స్ సంయుక్తంగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నాయి.. బేబి సినిమాను యూత్‌ఫుల్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందించి, మెగాస్టార్ చిరంజీవి నుంచి సాధారణ ప్రేక్షకుల దాకా అందరి ప్రశంసలు అందుకున్న దర్శకుడు సాయి రాజేష్ ఈచిత్రానికి కథ,స్క్రీప్లే మాటలు అందిస్తునాననరు.. ఈసినిమాను



ఎస్‌కెఎన్‌తోకలిసి సాయి రాజేష్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.. నూతన దర్శకుడు రవి నంబూరి ఈ సినిమాకు దర్శకత్వం వహించనున్నారు. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈసినిమా త్వరలోనే సెట్స్‌మీదకు వెళ్లనుంది.. వచ్చే సమ్మర్‌లోథియేటర్స్‌ద్వారాగ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈసినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.

# అలనాడే పాన్‌ఇండియా నటుడు 'అక్కినేని'..

నటనలో శిఖరాగ్రాలను అందుకున్న అక్కినేని అలనాడే పాన్‌ఇండియా నటుడు అయ్యారని పూర్వ చైర్మన్‌ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పూర్వ ఉప కులపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆచార్య కొలకలూరి ఇనాన్ అన్నారు.శుక్రవారం ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో అమెరికాలోని డల్లాస్ నగరంలోని ఫ్రిస్కోలోఅక్కినేని నాగేశ్వరరావు శతజయంతి సందర్భంగా నటసామ్రాట్ అక్కినేని – ఆకృతి జాతీయ పురస్కారం, అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా స్థాపక అధ్యక్షుడు డాక్టర్ తోటకూర ప్రసాద్‌కు ప్రదానం చేశారు.. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆచార్య కొలకలూరి ఇనాక్ దుశ్శాలువాతో పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించి అక్కినేని –ఆకృతి పురస్కారాన్ని జాతీయ పురస్కారం తోటకూర ప్రసాద్‌కు అందించారు. ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ, అక్కినేని తన పాత్రల ఎంపికలో ఎంతో పరిణితి చూపేవారన్నారు.. స్వయం కృషితో ఉన్నత శిఖరాలు చేరుకున్నమహానటుడు అనాననరు.. అంతేకాదు చలన చిత్ర పరిశ్రమ తెలుగు రాష్ట్రాల్లో పరిఢవిల్లడానికి ఆయన చేసిన కృషి గణనీయమని అన్నారు.. అక్కినేని పేరిట ఏర్పాటు చేసిన జాతీయ పురస్కారాన్ని అంతర్జాతీయ స్థాయిలో విశేష సేవలు అందిస్తూ అమెరికాలోని తెలుగు సమాజానికి అండగా ఉంటూ అక్కినేని పేరిట అనేక కార్యక్రమాలు చేస్తున్న డాక్టర్ తోటకూరప్రసాద్‌కు అందించటం ఎంతో సముచిత నిర్ణయం అన్నారు.. పురస్కార గ్రహీత డాక్టర్ తోటకూర ప్రసాద్ మాట్లాడు తూ, తనకు లభించిన



పురసానకరం ఎంతో ప్రత్యేకమైందని అన్నారు.. అక్కినేనితో తన అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.. తన బలం ఏమిటో , తన బలహీనతలు ఏమిటో నిర్మొహ మాటంగా చెప్పేవారని అన్నారు. ఆయన పాత్రల ఔచిత్యాన్ని సోదాహరణంగా వివరించారు.. విశిష్ట అతిథిగా పాల్గొన్న అమెరికాలోని ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, అక్కినేని నాగేశ్వరరావు శత జయంతిని ఆకృతి అమెరికాలో ఎంతో విశేషం అన్నారు. అక్కినేని ఫౌండేషన్ బోర్డు సభ్యుడు రావు కలవల అక్కినేనితో తన అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.. సభకు ఆకృతి సుధాకర్ అధ్యక్షత వహించారు. వి.రాంభూపాల్‌రావు, ఇంద్రకరణ్, డాక్టర్ వర్మ, మోహన్, రవీందర్ తదితరులు సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈసందర్భంగా అమెరికాలో తెలుగు గాయకులు చంద్రహాస్, ప్రభాకర్ కోట, లక్ష్మి భారతి అక్కినేని చిత్ర గీతాల విభావరి జనరంజకంగా నిర్వహించారు.




# 'కీడా కోలా' నుంచి డిపిరి డిపిరి ..పాట

తన తొలి రెండు చిత్రాలతో బ్లాక్‌బస్టర్ విజయాలను అందించిన యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు తరుణ్ భాస్కర్ దాస్యం తన మూడో చిత్రంగా యూనిక్ క్రైమ్ కామెడీ మూవీ కీడాకోలా తో వస్తున్నారు.. హీరో రానా దగ్గుబాటి సమర్పిసునతన్న ఈచిత్రంట్రైలర్ ఇటీవలే విడుదలై సినిమాపై అంచనాలను పెంచేసింది.. ఇపుడు మేకర్స్ కీడా కోలా మ్యూజికల్



ప్రమోషన్స్‌ను ప్రారంభించారు.. వివేక్ సాగర్ సంగీతం సమకూరుస్తున్నారు. ఈచిత్రం నుంచి డిపిరి డిపిరి సాంగ్‌ను విడుదలచేశారు.. ఈ పాటను యూనిక్ స్టయిల్‌లోకంపోజ్ చేశారు వివేక్... వోకల్స్, లిరిక్స్, ఇన్‌స్ట్రుమెంట్స్ అనీనన న్యూ ఏజ్ సౌండింగ్‌తో చాలా క్యాచీగా ఉన్నాయి.. భరద్వాజ్ గాలి లిరిక్స్ అందించిన ఈపాటను హనుమాన్ సిహెచ్ పాడిన విధానం చాలా ఎనర్జిటిక్‌గా ఉంది.. పాటలో విన్పించిన అరబిక్ ర్యాప్ కూడ అలరించింది.. విజి సైన్మా బ్యానర్ ప్రొడక్షన్ నెంబర్1 గా రూపొందుతున్న ఈచిత్రాన్ని కె.వివేక్ సుదాంషు, సాయి కృష్ణ గద్వాల్, శ్రీనివాస్ కౌశిక్, శ్రీపాద్ నిర్మిస్తున్నారు.. కీడా కోలా నవంబర్ 3న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది..

# ఘనవిజయాన్నిఅందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు

నందమూరి బాలకృష్ణ భగవంత్‌కేసరి బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలోకాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా , శ్రీలీల కీలకపాత్రలో నటించారు.. షైన్‌స్క్రీన్స్ బ్యానర్‌పై దసరా కానుకగా అక్టోబర్ 19న ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం విడుదలై అన్ని వర్గాలను అలరించి, అభిమానులు, ప్రేక్షకులకు, విమర్శకులందరి ప్రశంసలు అందుకుంది.. అఖండ విజయంసాధించింది.. ఈచిత్రం రికార్డు బ్రేకింగ్ కలెక్షన్లతోసక్సెస్‌ఫుల్‌గా రన్

**-'భగవంత్ కేసరి' బ్లాక్‌బస్టర్ ప్రెస్‌మీట్‌లో టీం**

అవుతున్న నేపథ్యంలో యూనిట్ బ్లాక్‌బస్టర్ ప్రెస్‌మీట్ నిర్వహించింది..దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడుతూ, ఈచిత్రం ప్రమోషన్స్ మొదలు పెట్టినప్పటి నుంచి ఒకే మాట చెప్పామన్నారు.. ఈ సినిమా శానా యేండ్లు యాదుంటాది అని అన్నారు. ఈ రోజు నిజం చేశారన్నారు. చాలా సంతోషంగా ఉందన్నారు. ఒక దర్శకుడిగా భగవంత్ కేసరి సంపూర్ణమైన తృప్తినిఇచ్చిందన్నారు. అన్నివైపులనుంచి చాలా అద్భుతమైన స్పందన వస్తోందన్నారు. సినిమాలో చూపించిన హ్యూమన్ ఎమోషన్స్, తండ్రి బిడ్డ మధ్య అనుబంధానికి ప్రేక్షకులు చాలా బాగా కనెక్ట్ అయ్యారన్నారు..



ఆడపిల్లను సింహంలా పెంచాలనే ఒక మంచి కంటెంట్ జనాల్లోకి వెళ్లిందన్నారు. బాలకృష్ణగారు తన కంఫర్ట్ జోన్‌ను దాటి స్త్రీ సాధికారత గురించి ఉన్న ఈ కథనుచేశారన్నారు.. బాలకృష్ణగారికి నిజంగా హ్యాట్సాఫ్ అన్నారు. బాలకృష్ణగారి నటన గురించి అందరూ గొప్పగా మాట్లాడుతున్నారనాననరు. ఈసినిమాతో ఆయన హీరోగా మరింత ఎత్తుకు ఎదిగారని అన్నారు. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన బాలకృష్ణగారికి ధన్యవాదాలు అన్నారు.. శ్రీలీల విజ్జి పాపగా అద్భుతంగా నటిం చిందన్నారు.. ముఖ్యంగా యాక్షన్ ఎపిసోడ్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకొని ఎక్స్‌ట్రార్డినరీగా చేసింద న్నారు.. ఆ ఎపిసోడ్స్ గూస్ బంప్స్ తెప్పిస్తున్నాయన్నారు.. సినిమాను గొప్పగా ఆదరించి, ఇత పెద్ద విజయాన్ని ఇచ్చిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. బాలకృష్ణగారితోకలిసి మరో పెద్ద ఈవెంట్‌ను నిర్వహించబోతున్నామన్నారు. భగవంత్ కేసరి వేడుకలు జరుగుతూనే ఉంటాయన్నారు. నిర్మాత సాహు గారపాటి మాట్లాడుతూ, ఇంత అద్భుతమైన పాత్ర చేసే మాకు ఇంత గొప్ప సినిమా ఇచ్చిన బాలకృష్ణగారికి హృదయపూర్వక కృతజ్ఞతలు అని అన్నారు. కార్యక్రమలో అనంత శ్రీరామ్, రామజోగయ్యశాస్త్రి తదితరులు

# ముఖేష్ గుప్తా 'ది వరల్డ్ ఆఫ్ నవాబ్'

గెలుపోటములు సహజం,,, మనం వెళ్లే దారిలోపూలుంటాయి, ముళ్లుంటాయి..వాటిన్నంటి మన లక్ష్యం కోసం అస్త్రాలుగా మలచుకోవాలి. చిత్ర పరిశ్రమలో అది బాలీవుడ్‌లో రాణించటం అంటే మామూలు విషయం కాదు.. ఎంతో మంది ఔత్సాహిక నటులకు తమ ప్రయాణంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొంటున్నారు. కానీ సంకల్ప బలం ఉంటే కచ్చితంగా గెలిచే మార్గాలు ఉంటాయని నటుడు నిర్మాత రియల్ ఎస్టేట్ అనుభవజ్ఞుడులైన ముఖేష్ గుప్తా అన్నారు.ఎపుడు కష్టాలకు ఎదురెళ్లి సమస్యలను పరిష్కరించే జీవన విధానాన్ని ఇష్టపడే ముఖేష్ ఉప్తా హీరోగా తెలుగు



ప్రేక్షకలకు పరిచయం అవుతునాననరు. రాబోయే చిత్రం ది వరల్డ్ ఆఫ్ నవాబ్ సినిమాతో తనలోని అదద్భుతమైన నటనా సామర్థ్యాన్ని తెరపై ప్రదర్శించటానికి సిద్ధంగా ఉన్నారు.. నవాబ్ ఒక అసాధారణమైన మలుపులతో ప్రేక్షకుడిని ఆద్యంతం ఉక్కిరి బిక్కిరి చేసే సినిమా. ఈచిత్రంలో ట్విస్టులే ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి.. ఇది వరకే రిలీజైన నవాబ్ పోస్టర్‌లో ముఖేష్ గుప్తా బాడీ లాంగ్వేజ్ కాస్త రివీల్ అయ్యింది... ఆయన శరీరాకృతి, ఆకట్టుకునే వ్యక్తిత్వంతో అంతే కాకుండా హీరోగా కెమెరాతో కుదిరిన కెమిస్ట్రీకి మూలంగానే అతని పాత్ర అంత చక్కగా తెరకెక్కించటానికి వీలుపడిందని మేకర్స్‌తెలిపారు.. ముఖేష్ గుప్తా ఇండస్ట్రీకి వచ్చి రెండేళ్ల మాత్రమే అయిందని, నటనపై ఆయనకు ఉన్న మక్కువతో మంచి సినిమా అందిస్తున్నట్టు తెలిపారు.. ఇక రాహుల్ దేవ్, మురళీ శర్మ, వంటి సీనియర్ నటులతో ప్రధాన పాత్రలో ముఖేష్ గుప్తా అక్కీ బాయ్‌గా కన్పించనున్నారు. ఇప్పటికే ఈచిత్రం 95శాతం పూర్తయింది.. 2024లో పాన్‌ఇండియాగా హిందీ, తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదలకు సిద్ధమవు తోంది.. సినిమా విజయం పట్ల ముఖేష్ గట్టి నమ్మకంతో ఉన్నారు. మంచి వినోదాన్ని ఎపుడు ప్రేక్షకులు ఆదరిస్తారని, దీంతోపాటు ఆకట్టుకునే కథనే చిత్రం విజయం అవటంతో ముఖ్యపాత్ర పోషిస్తుందని ముఖేష్ గుప్తా అనాననరు.. ప్రస్తుతం ప్రేక్షకులు సినిమానుచూసే విధానం మారిందని, ఆసక్తికరమైన కథతోపాటు భావోద్వేగాలతోకూడిన కథను ఎక్కువగా ఇష్టపడుతున్నారని అన్నారు. ఇలాంటి అంశాలే నవాబ్ చిత్రానికి పిల్లర్స్‌అని అయన పేర్కొన్నారు. అనననయ నాగళ్ల, మురళీశర్మ, దేవి ప్రసాదన, శివపుత్రుడు రామరాజు, రాహుల్ దేవన, శ్రవాణ్ రాఘవేంద్ర, పాయల్ ముఖర్జీ,స్నేహా గుప్త తదితరులు నటిస్తున్నారు

# ఉత్తర తెలంగాణకు రాహుల్ పర్యటన ఉత్ప్రేరకం


శుక్రవారం కరీంనగర్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో భేటీ అయిన టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ. కోదండరామ్ తదితరులు

## ప్రజాస్వామ్య తెలంగాణ కోసం కలిసి పనిచేద్దాం

### కరీంనగర్‌లో రాహుల్‌గాంధీతో కోదండరాం భేటీ

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీకి త్వరలో జరుగనున్న ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్‌తో పొత్తులు, సీట్ల సర్దుబాటుపై చర్చ జరగలేదని టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం అన్నారు. కాంగ్రెస్ బస్సు యాత్ర సందర్భంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చిన ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో శుక్రవారం కోదండరాం కరీంనగర్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని రాహుల్ కోరారనీ, కలసి పనిచేసేందుకు ముందుకు రావాలని కోరినట్లు చెప్పారు. తెలంగాణలో నిరంకుశ పాలన పోవాలనే అభిప్రాయాన్ని రాహుల్ వ్యక్తం చేశారనీ, ఈ అంశంలో తన అభిప్రాయంతో ఆయన ఏకీభవించారని తెలిపారు. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితులు బీఆర్ఎస్ పాలనపైనా చర్చించామనీ, మరోసారి రాహుల్ టీం తమతో చర్చలు జరుపుతుందని పేర్కొన్నారు. ప్రజాస్వామిక తెలంగాణ కోసం కలిసి పని చేద్దామని రాహుల్‌ను కోరగా ఆయన అందుకు సమ్మతించారన్నారు. తెలంగాణలో నిరంకుశ పాలన సాగుతోందనీ, ప్రజా వ్యతిరేక పాలనను వచ్చే ఎన్నికల్లో గద్దె దింపాల్సిన అవసరం ఉందన్న ఏకాభిప్రాయం వ్యక్తమైందని చెప్పారు. కాగా, కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉన్న నాలుగు స్థానాలను తమకు కేటాయించాలని కోదండరాం రాహుల్‌ను కోరారని తెలిసింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ బలహీనంగా ఉన్న ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని ముథోల్, ఎల్లారెడ్డి, కోరుట్ల, జహీరాబాద్ స్థానాల నుంచి తమ పార్టీ అభ్యర్థులను ఎన్నికల బరిలో నిలుపుతామనీ, ఇందుకు సహకరించాలని కోదండరాం రాహుల్ విజ్ఞప్తి చేయగా అందుకాయన సానుకూలంగా స్పందించినట్లు టీజేఎస్ వర్గాలు పేర్కొన్నాయి.



జివిఎస్ పురస్కార గ్రహీతలతో రమణాచారి, శ్రీసౌమ్య, వెంకట్, చెన్నయ్య తదితరులు

## సాహితీసేవా విమర్శ వికాసంలో స్వేచ్ఛగా ఎగిరిన ఖగరాజు ఆచార్య జి.వి.ఎస్

### రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి

**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 20, ప్రభాతవార్త :** సాహితీసేవా విమర్శ వికాసంలో స్వేచ్ఛగా ఎగిరిన ఖగరాజు, గొప్ప సంప్రదాయ ఋషితుల్యుడు, సాహితీమూర్తి ఆచార్య జి.వి.సుబ్రహ్మణ్యం అని, ఆయన కుటుంబం సంస్కృతికి, సంప్రదాయాలకు నెలవని, ఆయన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షుడుగా తెచ్చిన ఖ్యాతి, చేసిన సేవలు ఎనలేనివని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి ఆ కుటుంబంలో శ్రీసౌమ్య వారణాసి మరువ రాలిగా అమ్మమ్మ తాతల పేర్లమీద 2019లో ధృవ ఫౌడేషన్‌ను ప్రారంభించి చేస్తున్న సాహిత్య, సామాజిక సేవాకార్యక్రమాలతోపాటు సెప్టెంబరు 10 తాత జివిఎస్ జయంతిని పురస్కరించుకొని సాహితీసేవలో కలికితురాయి వంటివారికి స్మారక పురస్కారాలు ప్రతీ సంవత్సరం అందజేయడం స్ఫూర్తిదాయకం అన్నారు. ధృవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొట్టి తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో సంస్థ వ్యవస్థాపకురాలు శ్రీసౌమ్య వారణాసి నేతృత్వం, లక్ష్మి నిర్వహణలో వెంకట్ చంగవల్లి సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి ఆత్మీయ అతిథులుగా డా. ముక్తేవి భారతి, డా. వాణీ భండారం, డా. జె.చెన్నయ్య, డా. జి.లక్ష్మీనారాయణ తదితరులతో కలిసి 2023 సంవత్సరానికిగాను జివిఎస్ సాహితీ పురస్కారం ఆచార్య బేతవోలు రామబ్రహ్మంకు; సుశీల సుబ్రహ్మణ్యం సారస్వత పురస్కారం ఆచార్య కాత్యాయనీ విద్మహేకు, పురస్కారంతోపాటు ఒక్కొక్కరికి 10వేల రూపాయల నగదు బహుమతిని అందించి అభినందనలు, అభివాదాలు తెలిపారు. చెన్నయ్య ప్రారంభోపన్యాసం, వెంకట్ అధ్యక్షోపన్యాసాల్లో జివికె సాహితీ సేవలు, పురస్కార స్వీకర్తల గురించి సవివరంగా విశదీకరించారు. సభకుముందు వారణాసి శ్రీసౌమ్య, బృందం సమర్పించిన గాత్రకచేరి ఆహుతులకు వీనులవిందు చేసింది.


ఉప్పల్ శాంతినగర్‌లో పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు

## ఉప్పల్ శాంతినగర్‌లో రూ.71లక్షల నగదు పట్టివేత

**హైదరాబాద్ (ఉప్పల్), అక్టోబరు 20, ప్రభాతవార్త:** సరైన పత్రాలు లేకుండా నగదు తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను రాచకొండ ఎస్ఓటి పోలీసులు పట్టుకుని వారి వద్ద నుంచి 71లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం రాత్రి ఉప్పల్ శాంతినగర్‌లో ఇద్దరు వ్యక్తులు కారులో వెళుతుండగా పోలీసులు శాంతినగర్ బస్టాప్ వద్ద కారు ఆపి తనిఖీ చేయగా, వారి వద్ద రూ.71లక్షల 35వేల నగదు పట్టుబడినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.71లక్షల 35వేల 241 నగదుతోపాటు, ఒక టాటా హుందాయ్ వెహికిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సరైన పత్రాలు లేకుండా నగదు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఉప్పల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### తనిఖీల్లో రూ. 15లక్షల 50 వేలు పట్టివేత

**ధారూర్ :** ఎన్నికల నేపథ్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీం వాహనాలు తనిఖీలు చేస్తుండగా రూ.15లక్షల 50 వేలు లభించింది. వివరాలు ఇలా ఉన్నాయి. మం డల పరిధిలోని పెట్రోల్‌బంక్ వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా ఎలాంటి పత్రాలు లేని రూ.15లక్షల 50వేలు స్వాధీనం చేసుకున్నారు. ఆ డబ్బుకు సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోవడంతో డబ్బును సీజ్ చేసినట్లు ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.

### కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ నింపిన విజయభేరియాత్ర
### మూడు రోజుల్లో పదకొండు నియోజకవర్గాల్లో ప్రచారం
### సింగరేణి కార్మికులతో సమాలోచనలు
### దోశ రుచి చూసి.. టి కొట్టు బామ్మ జీవనశైలి
### పరిశీలించిన గాంధీ.. నిరుద్యోగులతో బైక్ ర్యాలీ

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త :** ఉత్తర తెలంగాణకు రాహుల్ ఉత్ప్రేరకం అయిందు. విజయభేరి బస్సుయాత్ర రాహుల్‌గాంధీని తెలంగాణ సమాజంలో ప్రజలమనిషిగా నిలబెట్టింది. ములుగు జిల్లా పాలంపేట రామప్ప గుడి నుంచి గత మూడు రోజుల క్రితం విజయభేరి బస్సుయాత్రతో బయలు దేరిన రాహుల్ దారిపొడుగునా సామాన్యులతో కలిసి వారి సాదక బాదకాలను తెలుసుకున్నారు. దొరల తెలంగాణకు ప్రజల తెలంగాణకు మధ్య జరిగే యుద్ధం అంటూ తెలంగాణలో జరిగే శాసనసభ ఎన్నికలను అభివర్ణిస్తూ రాహుల్ చేసిన ప్రసంగాలు తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం వూహించిన దానికంటే అత్యధికంగా ప్రజల్లో చెరగని ముద్ర వేసింది. రామప్ప దేవాలయంలో బుధవారం సాయంత్రం రాహుల్, ప్రియాంక ఆరు గ్యారెం టీలకు పూజలు చేసి బయలుదేరిన సమయం నుంచి ఆర్మూర్ వరకు ఆయన వివిధ వర్గాల ప్రజలను కలిశారు.

దారిలో చిరు హోటల్‌లో దోశను ఆరగిం చారు. ఆర్మూర్ సమీపంలోని పడ్గల్‌లో బామ్మ నడిపే ఓ టికొట్టులో టి తాగారు. చాకిలెట్లు ఆమెకు పంచారు. ఇందిరమ్మ మనువడు వచ్చాడని తెలంగాణ సమాజం ఆప్యాయత పంచింది. స్కూటీలపై వెళుతున్న యువతి యువకులను ఆపి ముచ్చటించారు. సెక్యూరిటీ జంజాటాలు లేకుండా ఒక సామాన్య వ్యక్తిగా అందరితో కలివిడిగా తిరగాడారు. రాహుల్ వివిధ వర్గాల ప్రజలతో కలిసిపోవడంతో విశాల ప్రజారాశులు స్వచ్ఛందగా ఆయన బస్సు యాత్రలో భాగస్వామ్యులయ్యేలా చేసింది. ప్రజలు స్వచ్ఛందంగా ఆయన యాత్రలో పాల్గొనడంతో కాంగ్రెస్ శ్రేణులలో జోష్ నింపింది. ములుగు, భూపాలపల్లి, మంథని, పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల, చొప్పదండి, వేములవాడ, కోరుట్ల, బాల్కొండ, ఆర్మూర్ నియోజకవర్గాల్లో ఆయన యాత్ర కొనసాగింది. నిరుద్యోగులతో బైక్ ర్యాలీ సింగరేణి కార్మికులతో సమావేశాలు నిర్వహిస్తూ ఆయన కేంద్ర, రాష్ట్రప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. నల్లబంగారం గనులు సింగరేణికి కట్టబెట్టకుండా ప్రైవేటు పరంచేస్తున్న పాలకుల దాష్టీకాన్ని కార్మికులు రాహుల్‌కు వివరించారు. గనులు, బ్యాంకులు జాతీయం చేసిన ఇందిరమ్మ వారసత్వం నిలుపు కుంటానని రాహుల్ వాగ్దానం చేయడం ఉత్తర తెలంగాణలోని 15 జిల్లాలపై ప్రభావం పడుతుంది.

నీళ్లు, నిధులు, నియామకాలు పేరుతో వచ్చి అవినీతికి పాల్పడుతున్న ప్రభుత్వంను ఇంటిదారి పట్టించాలని ఆయన ప్రజలను కోరారు. రాహుల్ చేసిన ప్రసంగాలకు ప్రజలనుంచి చప్పట్లు ఈలలు రూపంలో స్పందన రావడంతో తెలంగాణ కాంగ్రెస్ నాయకులు కూడా ఉప్పొంగి పోయారు. ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్, రేవూరి ప్రకాశ్ రెడ్డి వంటి హేమాహేమి నాయకులు రాహుల్ బస్సుయాత్ర సందర్భంగా చేరినారు. కొత్త చేరికలు ప్రజల స్పందన వెరశి ఉత్తర తెలంగాణలోని భారత రాష్ట్రసమితి కోటలో పాగా వేసేందుకు రాహుల్ తొలివిడుత విజయభేరి యాత్ర కాంగ్రెస్ శ్రేణులకు నైతికస్థైర్యం నింపింది. రాహుల్ నిర్వహించిన బస్సుయాత్రలోని పదకొండు నియోజకవర్గాల్లో కేవలం రెండు మాత్రమే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాలు వున్నాయి. 403 కిలోమీటర్లు తొలివిడుత బస్సుయాత్ర కొనసాగింది. నిజామాబాద్ సభ అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినప్పటికి ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో రాహుల్ పర్యటన ప్రభావం పడుతుందనడంలో అతిశయోక్తిలేదు.


విజయభేరి బస్సుయాత్రలో భాగంగా ఓ మొబైల్ వాహనంలో నడిపే టిఫిన్ సెంటర్‌లో దోశ తయారుచేస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

# సిట్టింగ్ ఎమ్మెల్యేలకు బి-ఫారమ్ టెన్షన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 20:** బిఆర్ఎస్ అభ్యర్థులకు దశలవారీగా బీఫారాలు ఇస్తున్నారు. ఈనెల 15 నుంచి శుక్రవారం వరకు 108 మంది అభ్యర్థులకు కెసిఆర్ బీ ఫారాలు పంపిణీ చేశారు. మరో 11 మందికి నేడో, రేపో ఇవ్వనున్నారు. సెంటిమెంట్ కారణంగా బీఫారం తీసుకోని సనత్‌నగర్ అభ్యర్థి మంత్రి శ్రీనివాస్ యాదవ్... శుక్రవారం బీఫారం తీసుకున్నారు. అయితే అలంపూర్ బీఫారం ఎవరికి దక్కనుందనే అంశంపై పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అభ్యర్థులందరికీ బీఫారాలు ఇచ్చిన బిఆర్ఎస్ అధిష్ఠానం... అలంపూర్ అభ్యర్థికి ఇవ్వకపోవడం చర్చకు దారి తీసింది. ఆగస్టు 21న ఒకేసారి 115 మంది అభ్యర్థులను ప్రకటించిన కెసిఆర్... అలంపూర్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహం పేరు ప్రకటించగా... ఆయన్ను మార్చాలని నియోజకవర్గంలో అసమ్మతి గుప్పుమంది. పలువురు నాయకులు కెటిఆర్, హరీశ్‌రావును కలిసి అబ్రహంను మార్చకపోతే... పార్టీ అభ్యర్థిని గెలిపించబోమని అల్టిమేటం జారీ చేశారు. నియోజకవర్గంలోని పరిస్థితిని.... కెసిఆర్ దృష్టికి తీసుకెళ్తానని వారికి మంత్రి కెటిఆర్ హామీ ఇచ్చారు. ఈ తరుణంలో... అలంపూర్ బీఫారం పెండింగ్‌లో పెట్టడంపై చర్చోపచర్చలు సాగుతున్నాయి. ఒకటి, రెండు రోజులు ఆలస్యమైనా బీఫారం తనకేనని అబ్రహం... ధీమాతో ఉన్నారు. తనకు లేదా తన కుమారుడికి అవకాశం ఇవ్వాలని మాజీ ఎంపీ జగన్నాథం కోరుతున్నారు. అనుచరుడికే టికెట్ ఇవ్వాలని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి పట్టుబట్టుతున్నారు. గురువారంనాడు తెలంగాణ భవన్‌లో దివ్యాంగుల సభకు హాజరైన కెటిఆర్‌ను కలిసేందుకు అబ్రహం, మంద జగన్నాథం యత్నించారు. ప్రకటించిన అబ్రహంకే బీఫారం దక్కుతుందా... లేదా అధిష్ఠానం నిర్ణయం మార్చుకుంటుందా అనే విషయంపై ఒకటి, రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. పెండింగ్ స్థానాలపై ఉత్కంఠ కొనసాగుతోంది. జనగామలో పల్లా రాజేశ్వర్‌రెడ్డికి, మల్కాజిగిరికి మర్రి రాజశేఖర్‌రెడ్డికి నేరుగా బీఫారాలు ఇచ్చేశారు. నర్సాపూర్‌లో మహిళ కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డికి ఇవ్వాలని బిఆర్ఎస్ భావిస్తుండగా... తనకే ఇవ్వాలని సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పట్టుబట్టుతున్నారు. కెటిఆర్, హరీశ్‌రావు మాట్లాడినా... మదన్‌రెడ్డి ససేమిరా అంటున్నారు. స్వయంగా కెసిఆర్ చర్చించిన తర్వాత తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

**అభ్యర్థిత్వం ఖరారుపై సందిగ్ధత, మరో 11మందికి పెండింగ్, అబ్రహం ఆందోళన**

# మరోసారి పోలీసు అధికారుల బదలీ

- టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్‌రావు బదలీ
- కొత్త బాస్‌గా నితికాపంత్


నితికాపంత్ (ఫైల్)

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త :** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్ర సర్కారు శుక్రవారం నాడు మరి కొందరు పోలీసు అధికారులను బదలీ చేసింది. నగర టాస్క్‌ఫోర్స్ డిసిపిగా వున్న రాధాకిషన్ రావుతో పాటు మరికొందరు మరికొందరు అధికారులు బదలీ అయిన వారిలో వున్నారు. టాస్క్‌ఫోర్స్ కొత్త బాస్‌గా తొలిసారిగా ఒక మహిళా ఐపిఎస్‌ను సర్కారు నియమించింది. 2017 బ్యాచ్ ఐపిఎస్ అధికారి అయిన నితికాపంత్ టాస్క్‌ఫోర్స్ డిసిపిగా నియమితులయ్యారు. నగర టా స్క్‌ఫోర్స్‌కు పదేళ్ల తరువాత ఒక ఐపిఎస్ అధికారి బాస్‌గా నియమితులు కావడం గమనార్హం. ఇంతకు ముందు కొల్లి రఘురామ రెడ్డి అనే ఐపిఎస్ అధికారి అదనపు డి సిపి హోదాలో టాస్క్‌ఫోర్స్‌కు బాస్‌గా కొన్ని నెలల పాటు పనిచేశారు. రఘురామ రెడ్డి ప్రస్తుతం ఎపిలో డిఐజిగా వున్నారు. ఆయన తరువాత ఇన్నాళ్లకు మరోసారి ఐ పిఎస్ అధికారి అది కూడా మహిళను నియమించడం గమనార్హం. కాగా తన నియామకం జరిగిన వెంటనే నితికా పంత్ శుక్రవారం రాత్రి సికింద్రాబాద్‌లోని టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. దీంతో పాటు రాచకొండ జాయింట్ పరిపాలనా విభాగం జాయింట్ సిపిగా పోలీసు శిక్షణా విభాగం ఐజిగా వున్న డాక్టర్ తరుణ్ జోషిని సర్కారు నియమించింది. ఇంతకు ముందు ఇక్కడ వున్న అంబర్ కిషోర్ ఝా వరంగల్ పోలీసు కమిషనర్‌గా బదిలీ కావడం తెలిసిందే. దీంతో పాటు ఇటీవల ఉన్నపళంగా బదిలీ అయిన ఐపిఎస్ అధికారుల్లో పలువురికి కొత్తచోట్ల పోస్టింగులు ఇస్తూ సర్కారు ఆదేశాలు జారీ చేసింది. వరంగల్ కమిషనర్‌గా పనిచే సిన రంగనాథ్‌ను తెలంగాణ పోలీసు అకాడమిలో జాయింట్ డైరక్టర్‌గా నియమించగా సూర్యాపేట్ ఎస్‌పిగా పనిచేసిన రాజేంద్రప్రసాద్‌కు అక్కడే డిప్యూటీ డైరక్టర్‌గా నియ మించారు. కామారెడ్డి ఎస్‌పిగా పనిచేసిన శ్రీనివాస్ రెడ్డిని సిఐడిలో నియమించగా నాగర్‌కర్నూలు ఎస్‌పిగా పనిచేసిన వెంకటేశ్వర్లును గ్రే హౌండ్స్‌లో నియమించారు. కాగా నగర పోలీసు విభాగంలోని సౌత్ వెస్ట్ జోన్ డిసిపిగా రోహిత్ రాజ్, సౌత్, ఈస్ట్ జోన్ డిసిపిగా బాలస్వామిని, ట్రాఫిక్ డిసిపిగా ఆర్.వెంకటేశ్వర్లును, పెద్దపల్లి డిసి పిగా సునీతా మోహన్‌ను నియమించారు. కాగా నగర పోలీసు కమిషనర్‌గా పనిచేసిన సి.వి ఆనంద్‌కు సర్కారు ఇంకా ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు.

## స్కాంగ్రెస్ వారసుడు రాహుల్‌గాంధీ

### మంత్రి కెటిఆర్ ట్వీట్

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** అవినీతిపై స్కాంగ్రెస్ పార్టీ వారసుడు రాహుల్‌గాంధీ మాట్లాడుతూ విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మంత్రి కెటిఆర్ అన్నారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. టికెట్‌లు అమ్ముకున్నారని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై కాంగ్రెస్ నేతలే ఈడికి ఫిర్యాదు చేశారన్నారు. ఓటుకు నోటు కేసులో ఆయన ఇప్పటికే పట్టుబడ్డారని అన్నారు. పిసిసి పోస్టులను రూ.50కోట్లకు అప్పటి ఇంచార్జ్ అమ్మితే రేవంత్ కొన్నాడని ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సైతం ఆరోపించారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన కాంగ్రెస్ అవసరం లేదని గాంధీజీ అన్నారు. ఇలాంటివారు కాంగ్రెస్‌లో ఉంటారని ఆయన ఆనాడే ఊహించారేమో? ఇంత అవినీతి పార్టీలో ఉన్న రాహుల్ అక్రమాలపై మాట్లాడట హాస్యాస్పదం అంటూ కెటిఆర్ ఎద్దేవా చేశారు.

## వారంలో మూడింతలు పెరిగిన ఉల్లి

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** పండుగ రోజుల్లో సామాన్యులకు ఉల్లి షాక్ ఇచ్చింది. తెలంగాణలో ఇప్పటికే ఉప్పు, పప్పు తదితరనిత్యావసర ధరల పెరుగుదలతో సతమతమవుతున్న సమాన్యులకు ఇప్పుడు ఉల్లి ఉల్లి కూడా పెరగడంతో ఆందోళన చెందుతున్నారు. మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ నుండి హైదరాబాద్ మార్కెట్లకు ఉల్లిపాయలు వస్తుంటాయి. వారం రోజులుగా ఉల్లి ధరలు క్రమేపీ పెరుగుతున్నాయి. నాలుగైదు రోజుల్లోనే కిలోకు 10 రూపాయల మేర పెరిగింది. రైతు బజార్లలో కిలో 30 రూపాయల వరకూ పలుకుతుండగా, మాల్స్, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని దుకాణాల్లో 35 రూపాయల నుండి 40 రూపాయల వరకూ విక్రయిస్తున్నారు. ఈ ఏడాది మార్చితో పోలిస్తే కిలోకు సగటున 150 శాతం పైగా ధరలు పెరిగాయి. నిన్న మొన్నటితో పోలిస్తే మూడు రెట్లు ఉల్లి ధర పెరిగింది. పదిహేను రోజుల క్రితం కిలో ఉల్లి ధర 15 రూపాయల నుండి 20 రూపాయల వరకూ ఉండగా, ఇప్పుడు ఏకంగా 35 రూపాయల నుండి 40 రూపాయలకు పెరిగింది.

### ఎన్నికల నేపథ్యంలో కొనసాగుతున్న తనిఖీలు

## రూ.286.74 కోట్ల విలువైన సొత్తు స్వాధీనం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 20:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జరుగుతున్న తనిఖీల్లో పెద్ద మొత్తంలో నగదు, బంగారం, మద్యం, కానుకలు పట్టుబడుతున్నాయి. అక్టోబర్ 9 నుంచి శుక్రవారం వరకు జరిగిన తనిఖీల్లో పట్టుబడిన వాటి మొత్తం విలువ రూ.286.74 కోట్లు దాటింది. గడిచిన 24 గంటల్లో రూ.8కోట్లకు పైగా నగదు, 38 కిలోల బంగారం, 189 కిలోల వెండి, 186 క్యారెట్ల వజ్రాలు, ఐదు గ్రాముల ప్లాటినం, ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. గురువారం నుంచి స్వాధీనం చేసుకున్న ఆభరణాల విలువ రూ.28.73 కోట్లకు పైగా ఉంది. మొత్తంగా గడిచిన 24 గంటల్లో స్వాధీనం అయిన నగదు, అభరణాలు, ఇతరాల విలువ రూ.42.93 కోట్లు, అక్టోబర్ 9 నుంచి రూ.96 కోట్ల నగదు పట్టుబడగా, స్వాధీనం చేసుకున్న బంగారం, ఆభరణాల విలువ రూ.149.14 కోట్లు, దీంతో పాటు రూ.12 కోట్ల విలువైన మద్యం, రూ.9 కోట్లు విలువైన డ్రగ్స్, రూ.19 కోట్లకు పైగా విలువైన ఇతర కానుకలను పట్టుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

## తగ్గుతున్న పత్తి ధరలు

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పత్తి ధరలు రోజురోజుకూ తగ్గు తున్నాయి. సీజన్ ప్రారంభంలోనే ధరలు తగ్గుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం పత్తి క్వింటాలుకు గరిష్టంగా రూ. 7 వేల వరకూ పలుకుతోంది. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి ధరలు చూస్తే ఇక్కడకు 2,200 పత్తి బస్తాలు రాగా, క్వింటాల్‌కు గరిష్టంగా రూ. 7,020 , కనిష్టంగా రూ.4,600 ధర పలికింది. సీజను ప్రారంభంలోనే పత్తి ధరలు ఈ విధంగా ఉంటే పూర్తి స్థాయిలో మార్కెట్‌లోక వచ్చి నట్లయితే ధరలు ఎలా ఉంటాయనేదానిపై రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

# బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

- హైదరాబాద్ నుంచి మహారాష్ట్రకు స్మగ్లింగ్

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త :** హైదరాబాద్ నుంచి ఇతర ప్రాంతాలకు రేషన్ బియ్యం స్మగ్లింగ్ ఆగడం లేదు. నగరంలోని పలు ప్రాంతాల నుంచి తక్కువ ధ రకు సేకరించిన రేషన్ బియ్యాన్ని జహీరాబాద్‌లో దాచవుంచి అక్కడి నుంచి ఎక్కువ ధరకు మహారాష్ట్రలో అమ్ముతున్న వైనం ఇది. ఇద్దరు వ్యక్తులు ఈ గోల్‌మాల్ వ్యవ హారానికి పాల్పడుతుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టుచేశారు. ఈ సందర్భంగా 23,500 కిలోల రేషన్ బియ్యం బస్తాలతో పాటు దీనిని తరలిస్తున్న ఇద్దరు నేరగాళ్ల తో పాటు లారీని కూడా జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శుక్రవారం మీడియాకు వెల్లడించారు. ఓల్డ్ మలక్‌పేట్‌కు చెందిన మహమ్మద్ ఇమ్రాన్ (30) ఓ రౌడీషీటర్. రేషన్ బియ్యం స్మగ్లింగ్‌లో ఆరితేరిన ఇతనిపై ఇప్పటికే అనేక కేసులున్నాయి. స్థానికంగా పాన్ షాప్‌ను నిర్వహించే ఇ తను ఇదే సమయంలో రేషన్ బియ్యం స్మగ్లర్‌గా ఆరితేరాడు. మలక్‌పేట్‌తో పాటు చుట్టుపక్కన గల ప్రాంతాలలో మురికివాడల ప్రజల నుంచి కిలో ఏడు రూపాయల చొప్పున రేషన్ బియ్యం కొని దానిని జహీరాబాద్‌లోని ఓ గోదాములో దాచి వుంచే వాడు. ఆ తరువాత ఇదే బియ్యాన్ని 30 రూపాయలకు కిలో చొప్పున అమ్ముతుంటా డు. ఈ బియ్యాన్ని మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందిన సమద్ బేగ్ అమీర్ బేగ్ (22) అనే మరో స్మగ్లర్ కొనేవాడు. ఇతను ఈ బియ్యాన్ని మహారాష్ట్రలో మరింత ఎక్కు వ ధరకు అమ్ము తుంటాడు. కాగా ఇమ్రాన్ కొన్ని రోజులుగా ఆయా ప్రాంతాల మురికి వాడల నుంచి 23వేల 500 కిలోల రేషన్ బియ్యాన్ని ఖరీదు చేశాడు. ఈ బియా ్యన్ని ఒక లారీలో లోడ్ చేసి జహీరాబాద్‌కు తరలిస్తుండగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్ నేతృత్వంలోని పోలీసు బృందం, పౌర సరఫరాల విభాగం అధికారులు గురువారం రాత్రి మలక్‌పేట్ వద్ద దాడిచేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఇద్దరు స్మగ్లర్లతో పాటు లారీలో లో డ్ చేసివున్న 23,500 కిలోల రేషన్ బియ్యం పట్టుబడింది. దీంతోపాటు నిందితులకు చెందిన రెండు సెల్‌ఫోన్లు కూడా స్వాధీనం చేసు కున్నారు. పట్టుబడ్డ రేషన్ బియ్యం విలువ పది లక్షల రూపాయలుగా తేలింది. పట్టుబడ్డ రేషన్ బియ్యాన్ని నిందితులతో పాటు పౌర సరఫరాల విభాగం అధికారులకు అప్పగించారు.



టాస్క్‌ఫోర్స్ పోలీసులకు పట్టుబడిన రేషన్ బియ్యం, ఇద్దరు స్మగ్లర్లు

## బంగాళాఖాతంలో వాయుగుండం!

### దసరాకు పెరగనున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** మరో మూడు రోజుల్లో బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడనుంది. ఇది ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం దిశగా ఈ నెల 22వ తేదీ నాటికి బలపడి తీవ్ర వాయుగుండంగా మారనుంది. అయితే దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌కు వర్ష సూచన ఉండగా, తెలంగాణలో మాత్రం ఇందుకు భిన్నంగా ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ నేపథ్యంలోనే తీవ్ర వాయుగుండం కారణంగా దసరాకు ఉష్ణోగ్రతలు పెరిగ ఛాన్స్ ఉందని వెల్లడించింది. కాగా తెలంగాణలో ఇప్పటికే వర్షాలు లేకపోగా వర్షా భావ పరిస్థితులు ఏర్పడి దాదాపు నెల రోజులు కావస్తోంది. అక్టోబరు నెలలో ఇప్పటి వరకూ సున్నా డిగ్రీల వర్షపాతం నమోదు కావడం ఇదే తొలిసారి. దీనికి తగినట్లుగా మధ్యాహ్నం ఎండలు, రాత్రి పూట చలితో రాష్ట్రంలో భిన్న వాతావరణం నెలకొననుందని అంచనా. నవంబరు వరకూ ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉండగా, అదే నెల 15వ తేదీ తర్వాత చలి పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. మరోపక్క రాష్ట్రంలోని ఉష్ణోగ్రతలు 4 నుండి 5 డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయి. గడచిన 24 గంటల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నమోదైన ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే ఆదిలాబాద్‌లో గరిష్టంగా 34.8 డిగ్రీలు, కనిష్టంగా 21 డిగ్రీలు, భద్రాచలంలో 35 డిగ్రీల నుండి 25 డిగ్రీలు, హాకీంపేట్‌లో 31.7 డిగ్రీల నుండి 20.4 డిగ్రీలు, దుండిగల్‌లో 32.5 డిగ్రీల నుండి 21.4 డిగ్రీలు, హన్మకొండలో 33.5 డిగ్రీల నుండి 22 డిగ్రీలు, హైదరాబాద్‌లో 33.1 డిగ్రీల నుండి 22.5 డిగ్రీలు, ఖమ్మంలో 35 డిగ్రీల నుండి 25 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 32.5 డిగ్రీల నుండి 22.6 డిగ్రీలు, మెదక్‌లో 33.6 డిగ్రీల నుండి 19.3 డిగ్రీలు, నల్లగొండలో 34 డిగ్రీల నుండి 22.8 డిగ్రీలు, నిజామాబాద్‌లో 33.9 డిగ్రీల నుండి 22.2 డిగ్రీలు, రామగుండంలో గరిష్టంగా 34 డిగ్రీల ఉష్ణోగ్రతలు, కనిష్టంగా 22.4 డిగ్రీలు నమోదయ్యాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.